ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 338, పేజీలు : 12 వెల : 8.00

జమిలి ఎన్నికలపై సూచనలివ్వండి
కోవింద్ కమిటీ ఆహ్వానం


5లో

రాహుల్‌గాంధీ యాత్ర లోగో, స్లోగన్ ఆవిష్కరణ




# డివిడెండ్ల నుంచే కేంద్ర ఖజానాకు భారీ రాబడి

**న్యూఢిల్లీ, జనవరి 6:** కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష, పరోక్ష పన్నులు, సెస్‌లతో పాటు ఇతర మార్గాల్లో నిధులు సమకూరుతుంటాయి. అయితే ప్రభుత్వ సంస్థల్లో కేంద్రానిదే మేజర్ వాటా. ఆ కంపెనీలు ఆర్థిక సంవత్సరంలో లాభాల్లో ఉంటే అవి ఇన్వెస్టర్లకు డివిడెండ్ల రూపంలో నగదు బదిలీ చేస్తాయి. దాంతో కేంద్రానిదే అధిక వాటా ఉంటుంది కాబట్టి భారీగా నిధులు సమకూరుతాయి. ఈయేడాది ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్రానికి భారీ డివిడెండ్లను చెల్లిస్తాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బడ్జెట్‌లో నిర్దేశించిన అంచనాల్నిమించి చెల్లింపు ఉంటుందని పేర్కొన్నాయి. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పిఎస్‌యూల నుంచి రూ.55,000 కోట్ల నుంచి రూ.60,000 కోట్ల వరకు డివిడెండ్లు వస్తాయని ఆ వర్గాలు వివరించాయి. కేంద్ర ప్రభుత్వ రంగసంస్థలద్వారా రూ.43,000కోట్ల డివిడెండ్‌మొత్తాన్ని బడ్జెట్లోలక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యానికిమించి ఈ యేడాది అదనంగా రూ.12,000, 17,000 కోట్లు వస్తాయని అంచనా. పిఎస్‌యూల డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వానికి దీర్ఘకాలికంగా కొంత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అయితే ఆ లోటును డివిడెండ్లు పూడుస్తాయని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొన్ని ప్రభుత్వ సంస్థలు లాభాల బాటపడుతూ కేంద్రానికి భారీగా నిధులు సమీకరిస్తున్నాయి. అయితే ఇంకొన్ని కంపెనీల్లో ప్రభుత్వం వాటా విక్రయించడం ద్వారా రానున్న రోజుల్లో కేంద్రానికివచ్చే మొత్తంలో కోతపడనుందని నిపుణులుచెబుతున్నారు. డిజిన్వెస్ట్‌మెంట్‌పేరుతో వాటాలు అమ్మి రూ.51,000 కోట్లు సమీకరించాలని బడ్జెట్లో నిర్దేశించుకోగా, ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల వల్ల రూ.30,000 కోట్లు కూడా రావడం కష్టమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.




ఆదిత్య ఎల్1 ప్రయాణంలోని కీలక ఘట్టం

# లాగ్రాంజ్ పాయింట్‌కు 'ఆదిత్య ఎల్1'

## శ్రీహరికోట నుంచి 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం

## 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి ఎల్1 పాయింట్‌కు..

## ఇది ఇస్రో శాస్త్రవేత్తల పనితీరుకు గీటురాయి : ప్రధాని మోడీ

**శ్రీహరికోట (తడ), జనవరి 6 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 సూర్య పరిశోధనల కోసం ఇక ముందు తన ప్రతిభ చూపించనుంది. శనివారం సాయంత్రం లాగ్రాంజ్-1 పాయింట్‌కు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం చేరుకుంది. ఇస్రోచరిత్రలో ఇది మరొక మైలు రాయిగా జాతి మొత్తం శాస్త్రవేత్తలకు అభినందనలు చెబుతున్నారు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన ఆదిత్య ఎల్1 127 రోజులు ప్రయాణించి శాస్త్రవేత్తలు నిర్దేశించిన ప్రదేశానికి చేరుకుంది. ఇక ఇది పరిశోధనలు చేయడమే మిగిలింది. సూర్య పరిశోధనల కోసం అంతరిక్ష శాస్త్రవేత్తలు రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సెప్టెంబర్ 2న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి57 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఆ రోజున భూమికి దగ్గర దూరం 235 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 19 వేల 530కిలోమీటర్ల దూరంలోని దీర్ఘ వృత్తాకారకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపె

≫2

# వ్యవసాయానికి జవసత్వాలు

## రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెంపు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి6 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులను గణనీయం పెంచి ఆ వ్యవస్దను ఆర్దికంగా పరిపుష్టం చేసే దిశలో కార్యచరణ చేపట్టినట్లు సిఎం జగన్మోహన రెడ్డి స్పష్టంచేసారు. వ్యవసాయరంగ దిగుబడులు, ఆయా తరుణాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, గిట్టుబాటు ధరల కల్పన తదితరంశాలపై సిఎం జగన్ అగ్రికల్చరల్, మార్కెటింగ్ ఉన్నత స్థాయి అధికార యంత్రాంగానికి కీలక సూచనలు చేసారు. వ్యవసాయరంగాని సంబంధించి తాజా పరిస్థితులపై వారి నుంచి సమాచారం తెలుసుకున్నారు. ప్రతి క్షణం వ్యవసాయరంగంపై దృష్టిపెట్టి అధికార యంత్రాంగం తగిన అవశ్యకతలను గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విస్తృతంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సహం, మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తామని సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మాగాణి, వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంకల్పిస్తోంది. వరి, వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరుధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్లను వేగవంతం చేస్తోంది. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు.

రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సన్న,చిన్నకారు రైతులకు,కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోససింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్దతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించేదిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు

≫2

# రాష్ట్రానికి ఎన్ఎస్‌పి నీరు విడుదల

## తాగునీటి అవసరాలకు 5 టిఎంసిలు

## కృష్ణా బోర్డు నిర్ణయంతో సాగర్ కుడికాలువకు జలకళ

**హైదరాబాద్,జనవరి6,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తాగునీటి అవసరాలకోసం ఎన్ఎస్‌పి నుంచి ఐదు టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు కృష్ణానది యాజమాన్య బోర్డు నిర్ణయించింది. కృష్ణానది యాజమాన్య బోర్డు గత అక్టోబర్‌లో 45 టిఎంసి నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినది. తెలంగాణకు 35 టిఎంసిల నీటిని కేటాయించారు. త్రిసభ్య కమిటీ సమావేశంలో

≫2

# అంగన్‌వాడీలపై 'ఎస్మా'!

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కనీసవేతనం రూ.26 వేలుకు పెంచడం తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు 29 రోజులుగా ఆందోళన చేస్తున్నారు.వారితో ప్రభుత్వం నాలుగు పర్యాయాలు చర్చలు జరిపింది. ఇవి విఫలం కావడంతో అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. వారు ఈ నెల 5 లోపుగా సమ్మెను విరమించకుంటే,వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇటీవల నోటీసులు జారీ చేసింది. పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీ ఆందోళన శిబిరాలను తొలిగించింది. ఈ నేపథ్యంలో శనివారం అంగన్‌వాడీలపై ఎస్మా

≫2




E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.



శనివారం గుజరాత్ దేవభూమి ద్వారకా జిల్లాలో ద్వారకాధీష్ దేవాలయాన్ని సందర్శించిన సిజెఐ చంద్రచూడ్ దంపతులు

# టిడిపికి, ఎంపి సభ్యత్వానికి రాజీనామా చేస్తా

## విజయవాడ ఎంపి కేశినేని నాని



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో కొనసాగే ఆలోచన తనకు లేదని విజయవాడ టిడిపి ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) స్పష్టం చేసారు.ఎంపి పదవికి, టిడిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తానని తెల్చిచెప్పారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఆయన అధికార పార్టీ ఎంఎల్ఏలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక ఎంపీగా తను కేటాయించిన అభివృద్ధి నిధులతో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల శంకు స్థాపన కార్యక్రమాల్లో తన బాధ్యతగా పాల్గొంటున్నా నన్నారు. కేంద్రమంత్రి వస్తే ఆ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.వేర్వేరు పార్టీలకు చెందినా పిఎం వస్తే సిఎం స్వాగతం చెబుతారు. ఇవన్ని ప్రజాస్వామ్యబద్ధమైన అంశాలన్నారు.వీటిని రాజకీయాల పరిధిలో చూడకూడదన్నారు. తానె ప్పుడు టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాలను రామభక్త హనుమాన్ తరహాలో పాటించాన న్నారు. తన సేవలు పార్టీ వినియోగించు కుందన్నారు. తాను ఎంపీగా పారదర్శకంగా పని చేసినందునే ప్రజలు ఎంఎల్ఏలుగా వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధులను గెలిపించినా, తనను ఎంపీగా గెలిపించారన్నారు.ఇప్పుడు ఇక ఎందుకో గౌరవం లేని చోట ఉండకూడదనుకుంటున్నానన్నారు.ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నానన్నారు.అదే విధంగా టిడవిపికి రాజీనామా చేసి తన అనుచరులతో సమావేశమవుతానన్నారు.ఈ సమావేశంలోనే భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానన్నారు. తన అనుచరుల నిర్ణయమే తనదన్నారు.తాను ఏం చేసినా పారదర్శకంగా పని చేస్తానన్నారు.తాను ఏ నిర్ణయం తీసుకున్నా సామాజిక మాధ్యమాల్లో తెల్లవారు జామున పోస్ట్‌లో పెడుతున్నానన్నారు. దానిని అందరు అనుసరించాలన్నారు.తాను రోజు మీడియా అడిగే ప్రశ్నలకు బదులు చెప్పలేనన్నారు.

# వ్యవసాయానికి జవసత్వాలు

≫ చేస్తా మన్నారు.వీటిలో హార్వేస్టర్లు,85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు.535 హార్వే స్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో నిర్దిష్ట వ్యవధిలో మొత్తంగా 10750 కమ్యూనిటి కేం ద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరిం చారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏరైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించా లన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి. ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తర లించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు.ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందిం చాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణా ళికతో ముందుకువెళ్దామన్నారు.ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.

టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కూడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించ డానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నా మన్నారు.

అరటి,చీనీ.,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయల సీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్,స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్దతు ల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్ధక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సి వుందన్నారు. ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందు బాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ఫ్లాట్‌ఫాం, గొడౌన్లు, హార్టికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంట్ సెంటర్లు, ఈ-మార్కెటింగ్, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటా యన్నారు.

రైతులకు విస్తార ప్రయోజనాలను కల్పించే విషయంలో ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో వెనుకంజ వేయదన్నారు.రైతులకు ప్రకృతి వైపరీత్యాల సమయంలో అండగా నిలుస్తుందన్నారు.మిచౌంగ్ తుఫాను దెబ్బతిన్న ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు.వారందరికి ఈ సీజన్‌లోనే పంటనష్ట పరిహారం అందిస్తుంద న్నారు.కౌలు రైతులకు అడిగిమరి రైతు భరోసా పెట్టుబడి సాయం అందించిందన్నారు.ఎంత వరకు వీలైతే అంతవరకు ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు.రాష్ట్రానికి అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం అన్నారు.



బాంబు హెచ్చరికలతో ముంబయిలోని బైకుల్లా జూలో శనివారం విస్తృత తనిఖీలు చేస్తున్న దృశ్యం

# ‘ఆదిత్య ఎల్1’

≫ ట్టారు. 1475 కిలోల బరువు ఉన్న ఆదిత్య ఎల్1లో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలు అమర్చారు. ఈ ఏడు పేలోడ్ల బరువు 244 కిలోలు మాత్రమే. అయితే మిగిలిన ఉపగ్రహంలోని బరువు ఎక్కువ ద్రవ ఇంధనం. అంత ఎక్కువ ఇంధనం సమకూర్చడం వల్లనే అంతరిక్షంలో సూర్యుడి వైపు సుదీర్ఘ ప్రయాణం చేసే అవకాశం ఏర్పడింది. మొదట భూమి చుట్టూ, ఆ తర్వాత సూర్యుడివైపు ఉపగ్రహం దూసుకెళ్లడా నికి ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ద్రవ ఇంజన్ మోటార్లను మండిస్తూ దూరం పెంచుకుంటూ పోయారు. అప్పట్లో ఈ ప్రయోగం తర్వాత ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల సూర్య యానం సాధ్యమవుతుందా అన్న అనుమానాలు లేకపోలేదు. అయితే శాస్త్రవేత్తలు వీటన్నింటినీ అధిగమించి మరో సూపర్ సక్సెస్ సాధించారు. 2008లో మొదటి చంద్రయాన్, 2013లో మంగళయాన్, 2019లో రెండవ చంద్రయాన్ ప్రయోగించిన ఇస్రో గత ఏడాది జూలైలో చంద్ర యాన్-3ని దిగ్విజయం చేసి ప్రపంచ రికార్డు సాధించారు. ఇప్పుడు ఆదిత్య ఎల్1తో మరోసారి ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించారు. ఇస్రో తన ప్రయోగాలలో అతిపెద్ద అంతరిక్ష పరిశోధన సంస్థలకు ఏమాత్రం తీసిపోదని ఆదిత్య ఎల్1 ఇంకోసారి నిరూపించింది. ఈనెల 1న పిఎస్ ఎల్వి సి-58ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో, వారంరోజులు తిరగకముందే ఆదిత్య ఎల్1ను క్షేమంగా లాగ్రాంజ్1 పాయింట్‌కు చేర్చి శభాష్ అనిపించుకుంది.

**భూకేంద్రాల నుంచి సక్రమంగా రైజింగ్ ఆపరేషన్లు**

శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3ని గాని, ఆదిత్య ఎల్1 గాని విజయవంతంగా మన రాకెట్ల ద్వారా ప్రయోగించినప్పటికీ ఆ తర్వాత బెంగళూరు సమీ పంలో ఉన్న అంతరిక్ష ప్రయోగశాలల నుంచి వాటి నియంత్రణ చర్యలు విజయవంతంగా చేపట్టారు. ఆదిత్య ఎల్1కు సంబంధించికూడా ఈ 127 రోజుల సుదీర్ఘప్రయాణంలో ఎన్నో మార్లు పరిశోధ నలుచేసి దిశ మారకుండా సూర్యుడి వైపు మళ్లించారు. అయితే అసలు సిసలైన లాగ్రాంజ్ పాయింట్‌కు చేర్చడానికి మరింత ఎక్కువగా శ్రమపడ్డారు. శనివారం సాయంత్రం అపోజి ద్రవ ఇంధన మోటార్‌ని మండించి లాగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉపగ్రహం పరిభ్రమించేలా చేయగలిగారు. అక్కడ ఏమాత్రం సెకన్ల వ్యవధిలో తేడా జరిగినా ఈ ఉపగ్రహం నేరుగా సూర్యుడి వైపే దూసుకెళ్లి అక్కడి కాంతి ప్రభావానికి దగ్ధమయ్యే ప్రమాదం ఏర్పడి ఉండేది. అలా కాకుండా సూర్య పరిశోధనల కోసం ఒక పాయింట్ తీసుకొని అక్కడ ఉపగ్రహాన్ని చేర్చి దాని ద్వారా పరిశోధనలకు ఇస్రో శ్రీకారం చుట్టింది. ఇకపై ఈఉపగ్రహం, అందులోని శక్తివం తమైన ఉపకరణాలు ఐదేళ్ల పాటు సూర్య పరిశో ధనలుచేస్తాయి. వాటిలో సౌర తుపాను సమయాన వెలువడే రేణువుల వల్ల భూమి మీద సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడేటప్పుడు ముందుగా పసిగట్టి శాస్త్రవేత్తలకు అందిస్తుంది. ఫొటోస్పియర్, క్రోమోస్పియర్, సూర్యుడి వెలుపలి వలయంలోని కరోనాపై కూడా ఆదిత్య ఎల్1 సరికొత్త అధ్యయ నాలు చేసి ప్రపంచ శాస్త్రవేత్తలకు కొత్త పాఠాలు నేర్పనుంది.

**ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోడీ అభినందనలు**

ఆదిత్య ఎల్1 నిర్ణీత లాగ్రాంజ్-1 పాయింట్‌కు చేరుకోవడంతో ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సూపర్ సక్సెస్‌కు కారణమైన ఇస్రో ఛైర్మన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలను కూడా ఆయన ప్రశంసల జల్లులతో ముంచెత్తారు. ఇస్రోకు ఇది ఒక మరపురాని ప్రయాణమని ఆయన పేర్కొంటూ భవిష్యత్‌లో సూర్యుడిపై విస్తారమైన పరిశోధనలు ఈ ఉపగ్రహం ద్వారా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో శనివారం సాయంత్రం శాస్త్రవేత్తలు ఆదిత్య ఎల్1 ప్రయోగ విజయాన్ని ఆస్వాదించారు. ప్రసార మాధ్యమాలకు అతుక్కుపోయి అది క్షేమంగా నిర్ణీత కక్ష్యకు చేరిన తర్వాత ఒకరినొకరు అభినందించుకున్నారు. వరుస విజయాలతో షార్ హుషారుగా మారింది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:06/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 875595
2nd Prize Rs.7000/- 38018
3rd Prize Rs.3500/-
14042 20951 30931 48377 62925
67543 67617 70343 79669 89047
4th Prize Rs.200/-
0668 2200 2227 2766 2818 3878 3897
4810 6938 9328
5th Prize Rs.100/-
0420 1041 2069 3813 4290 4300 5193
5517 5572 7634
6th Prize Rs.50/-
0068 1253 2905 3653 5183 6825 8883
0072 1287 3018 3690 5399 6859 8939
0094 1488 3022 3723 5438 7244 8967
0104 1696 3063 3953 5461 7715 9003
0121 1985 3070 4025 5477 7843 9160
0122 2057 3074 4436 5480 7967 9238
0221 2127 3086 4482 5531 8324 9339
0605 2170 3120 4509 6068 8467 9353
0611 2299 3134 4584 6392 8538 9361
0647 2387 3152 4642 6401 8711 9994
0698 2515 3283 4687 6456 8712
0760 2643 3306 4886 6488 8811
0780 2698 3426 5017 6601 8833
0781 2739 3446 5018 6642 8850
1247 2827 3581 5164 6677 8851

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 936145
2nd Prize Rs.7000/- 94878
3rd Prize Rs.3500/-
01568 11244 13243 25615 36379
64986 70757 91391 97025 98096
4th Prize Rs.200/-
0016 0068 0566 1023 1508 2426 2897
4007 6517 8462
5th Prize Rs.100/-
0342 0427 1923 2125 2718 2900 4891
5549 7210 7264
6th Prize Rs.50/-
0232 1460 3454 4479 6836 8297 9303
0235 1537 3490 4822 7083 8359 9333
0239 1629 3699 4902 7184 8361 9375
0318 1774 3807 4942 7211 8490 9416
0547 1892 3817 4953 7245 8514 9518
0562 1994 4014 4970 7357 8580 9568
0704 1996 4020 5043 7613 8583 9594
0726 2055 4105 5096 7644 8629 9688
0862 2309 4238 5130 7658 8642 9719
0895 2761 4239 5135 7862 8771 9812
0898 2840 4343 5679 7903 8794
1045 2993 4368 5787 7944 8861
1121 3267 4421 6230 8132 9004
1151 3345 4469 6440 8254 9229
1227 3387 4478 6504 8272 9266

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:06/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 328270
2nd Prize Rs.7000/- 46233
3rd Prize Rs.3500/-
04264 09183 31779 33166 44844
47925 57457 60746 66545 78376
4th Prize Rs.200/-
1951 2695 5044 5566 6007 6521 7320
8130 9374 9892
5th Prize Rs.100/-
0330 2454 2903 3099 4599 5630 6862
8533 9096 9852
6th Prize Rs.50/-
0206 1562 3089 4884 6763 7970 8945
0321 1567 3232 5024 6777 8024 8964
0559 1609 3304 5045 6803 8036 9483
0678 1617 3314 5157 6846 8063 9524
0688 1870 3368 5234 6859 8133 9603
0721 1954 3677 5312 6897 8158 9638
0740 2054 3736 5457 7091 8163 9745
0760 2100 3823 5642 7226 8396 9775
0799 2112 3938 5976 7336 8434 9849
0878 2252 4079 6068 7433 8458 9974
1033 2389 4149 6082 7510 8473
1124 2791 4369 6277 7575 8511
1262 2877 4615 6297 7596 8691
1317 3044 4625 6347 7608 8692
1560 3058 4804 6658 7809 8932

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 283399
2nd Prize Rs.7000/- 08474
3rd Prize Rs.3500/-
15604 22459 32602 36166 40022
50457 52793 67999 87351 96440
4th Prize Rs.200/-
0132 0767 0780 1957 2664 2849 5883
6952 7014 8398
5th Prize Rs.100/-
0209 0710 0801 1889 4081 4883 5301
6808 8009 8619
6th Prize Rs.50/-
0148 1512 2605 4511 5978 7649 9267
0227 1609 2846 4575 6225 7714 9278
0352 1842 2865 4758 6340 7800 9342
0379 1853 2923 4761 6388 7869 9433
0399 1887 2948 4820 6422 7960 9655
0423 1918 2995 4881 6667 8088 9661
0651 1934 3131 4982 6668 8247 9732
0756 2002 3193 5024 6816 8434 9787
0792 2099 3625 5095 6923 8460 9815
0968 2135 3698 5127 7034 8640 9943
1060 2307 3804 5228 7162 8665
1265 2348 3842 5293 7190 8917
1335 2372 4040 5464 7229 8946
1350 2409 4359 5534 7362 9069
1446 2572 4420 5935 7519 9200

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:06/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 727728
2nd Prize Rs.7000/- 04764
3rd Prize Rs.3500/-
11199 24124 27611 35095 35600
42161 45439 60017 70250 99106
4th Prize Rs.200/-
0254 0563 1209 3881 6492 7119 7719
7940 8113 8186
5th Prize Rs.100/-
0124 1086 4726 7331 7578 8244 8314
8611 9303 9362
6th Prize Rs.50/-
0130 1817 3027 5329 6556 7941 9218
0252 1842 3233 5445 6562 8125 9449
0284 1982 3471 5736 6634 8177 9490
0296 2056 3544 5797 6679 8198 9649
0331 2234 3652 5860 6873 8253 9709
0516 2453 4157 5873 7005 8265 9727
0814 2486 4221 5972 7058 8380 9768
0861 2490 4423 6028 7088 8516 9882
0887 2495 4441 6057 7269 8565 9922
0950 2612 4486 6059 7304 8838 9978
1028 2678 4584 6065 7419 8850
1235 2766 4616 6342 7437 8855
1333 2792 4663 6362 7826 8933
1743 2895 4713 6372 7832 8967
1804 2930 4755 6421 7926 9195

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 532602
2nd Prize Rs.7000/- 64732
3rd Prize Rs.3500/-
28647 34586 36101 36183 44913
52521 57795 69451 84115 99267
4th Prize Rs.200/-
2478 5279 5461 5637 6025 6897 7155
8348 8908 9376
5th Prize Rs.100/-
0458 2751 3184 3433 4111 6407 6723
8297 8929 9103
6th Prize Rs.50/-
0054 1606 3627 4949 6602 7981 9063
0114 2070 3816 5039 6639 7990 9129
0181 2088 3925 5081 6754 8016 9201
0382 2387 3961 5137 6884 8069 9378
0441 2462 3970 5300 6913 8164 9425
0444 2493 4069 5325 7009 8196 9439
0450 2574 4071 5465 7266 8564 9708
0901 2612 4107 5585 7313 8590 9765
0960 2807 4188 5610 7437 8629 9766
1057 2903 4358 5922 7439 8784 9835
1189 2946 4396 5932 7506 8903
1247 2973 4467 6008 7598 8924
1266 3086 4660 6239 7646 8996
1347 3410 4780 6405 7679 9045
1423 3416 4845 6427 7744 9059

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:06/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 155100
2nd Prize Rs.7000/- 29327
3rd Prize Rs.3500/-
05187 15977 33837 38615 58192
70746 74968 86301 90783 94012
4th Prize Rs.200/-
0258 0441 0782 1812 2606 4579 6069
6207 6966 9819
5th Prize Rs.100/-
0671 2106 3485 3704 3935 4502 4550
6346 7773 9318
6th Prize Rs.50/-
0014 0793 2179 3656 6127 7425 8848
0073 0880 2232 3767 6208 7568 8893
0101 0934 2239 3844 6269 7640 9091
0142 1180 2294 4037 6336 7793 9230
0163 1266 2414 4192 6375 7880 9468
0189 1312 2473 4300 6473 8238 9710
0266 1343 2701 4407 6488 8243 9727
0295 1344 2938 4601 6655 8295 9893
0408 1517 3021 4641 6865 8319 9912
0416 1543 3051 4749 6876 8343 9931
0431 1599 3131 4877 7037 8428
0481 1603 3330 5024 7190 8670
0556 2030 3447 5101 7194 8673
0605 2103 3478 5564 7232 8710
0734 2125 3536 5680 7394 8718

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 468588
2nd Prize Rs.7000/- 51174
3rd Prize Rs.3500/-
15556 26221 56108 58273 60069
60428 61611 72011 77644 95369
4th Prize Rs.200/-
1151 2816 2849 4961 5520 6762 7425
7539 7821 9667
5th Prize Rs.100/-
0619 2319 2719 3017 3737 3758 4127
5469 8015 8611
6th Prize Rs.50/-
0003 1284 2353 4781 5954 7483 8991
0005 1326 2452 4829 6076 7515 9212
0054 1378 2490 4966 6321 7550 9229
0159 1500 3116 4997 6329 7866 9245
0162 1528 3126 5009 6405 7969 9300
0198 1554 3253 5147 6407 8261 9320
0393 1636 3260 5298 6419 8316 9409
0512 1710 3289 5354 6421 8377 9441
0640 1711 3455 5386 6436 8410 9625
0641 1744 3720 5576 6595 8492 9709
0713 1772 3729 5680 7004 8527
0785 1823 4099 5738 7190 8630
0813 2032 4422 5742 7227 8771
0876 2085 4424 5801 7289 8875
1009 2213 4554 5946 7472 8958

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:06/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 653823
2nd Prize Rs.7000/- 73724
3rd Prize Rs.3500/-
20475 30308 40786 44707 45717
60805 62954 77056 78020 91203
4th Prize Rs.200/-
1345 2583 3391 3572 3754 4763 6038
7312 7564 9171
5th Prize Rs.100/-
0107 0376 1033 1094 1817 3085 4000
6074 6617 9724
6th Prize Rs.50/-
0142 2034 3781 5755 6787 8038 8893
0221 2059 3948 5864 7057 8040 9022
0270 2281 4040 5880 7143 8041 9109
0484 2346 4223 6046 7200 8042 9152
0598 2646 4343 6132 7301 8089 9298
0892 2779 4547 6212 7455 8240 9368
0953 2829 4632 6280 7491 8266 9652
1200 2981 4812 6312 7519 8289 9728
1216 3020 4846 6401 7635 8325 9952
1296 3339 4974 6493 7788 8333 9975
1502 3464 5076 6522 7843 8348
1553 3574 5438 6525 7858 8392
1598 3680 5513 6580 7910 8394
1757 3713 5531 6676 7974 8702
1857 3726 5577 6773 8007 8755

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 248390
2nd Prize Rs.7000/- 76317
3rd Prize Rs.3500/-
07421 08293 20627 28750 30130
38846 66392 70624 72023 76366
4th Prize Rs.200/-
2479 2500 4191 4743 5786 5917 6692
8374 8485 9969
5th Prize Rs.100/-
1866 2868 3175 4213 5210 5505 5983
7275 8185 9425
6th Prize Rs.50/-
0056 1395 3220 4786 6042 7337 9124
0061 1744 3259 4832 6096 7439 9175
0329 1872 3284 4955 6194 7468 9214
0357 2068 3325 5007 6209 7648 9421
0403 2105 3426 5138 6324 7844 9438
0442 2180 3604 5157 6442 8061 9588
0460 2184 3633 5188 6491 8203 9680
0743 2215 3645 5360 6530 8308 9913
0779 2286 3654 5506 6637 8442 9933
0781 2292 3782 5606 6786 8571 9980
1067 2474 4120 5738 6960 8649
1206 2514 4373 5755 7164 8754
1276 2601 4376 5823 7187 8811
1286 2716 4514 5982 7225 8883
1370 3042 4677 6028 7291 8890

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:06/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 657292
2nd Prize Rs.7000/- 68939
3rd Prize Rs.3500/-
13234 13715 24309 24926 35791
46153 57866 79412 81739 92490
4th Prize Rs.200/-
0040 0882 2716 3031 3087 3354 3672
5812 7823 8063
5th Prize Rs.100/-
2031 3987 4175 6679 7235 7745 8259
8478 9272 9783
6th Prize Rs.50/-
0051 1676 3369 5097 5959 7968 8808
0167 1850 3498 5102 5996 7985 8815
0266 1897 3530 5147 6028 8033 8940
0288 2020 3598 5208 6049 8065 9179
0507 2142 3674 5290 6286 8204 9558
0538 2206 3717 5313 6563 8326 9574
0590 2262 3881 5332 6653 8338 9599
0658 2579 4057 5420 6715 8365 9655
0662 2644 4342 5424 6780 8472 9945
0839 2674 4346 5538 6954 8494 9965
0950 2958 4415 5558 7414 8505
1033 3004 4430 5636 7757 8703
1324 3006 4821 5789 7759 8732
1370 3053 4913 5877 7801 8759
1487 3335 5020 5933 7939 8797

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 256517
2nd Prize Rs.7000/- 45865
3rd Prize Rs.3500/-
12736 23547 34172 45640 56299
56942 67267 78430 89438 91570
4th Prize Rs.200/-
0536 2940 4440 4640 4709 5663 5948
7461 7544 9257
5th Prize Rs.100/-
0210 1330 4739 4968 5730 7000 7519
9466 9565 9605
6th Prize Rs.50/-
0181 1571 3277 4526 6278 7977 9260
0262 1685 3312 4592 6321 8063 9266
0460 1822 3498 4729 6337 8099 9393
0612 1846 3610 4838 6509 8133 9446
0765 2386 3720 4876 6637 8164 9515
0886 2420 3991 4935 6714 8290 9521
1080 2522 4024 5007 6808 8313 9615
1133 2534 4030 5019 6946 8365 9621
1232 2590 4070 5366 7206 8839 9640
1312 2781 4146 5472 7490 8856 9784
1400 2943 4303 5551 7532 8954
1412 3091 4317 5569 7567 9074
1420 3139 4397 5579 7638 9109
1444 3192 4415 5684 7712 9168
1564 3259 4496 5875 7730 9188

# వారం తిరగక ముందే అంబటి రాయుడు రాజీనామా

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైకాంగ్రెస్‌పార్టీకి పట్టుమని వారం రోజులు తిరుగక ముందే క్రికెటర్ అంబటి రాయుడు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని రాయుడే తన “వై” వేదికగా సోషల్ మీడియాలో ట్విట్ చేసారు.. రాజకీయాలకు కొంత కాలం దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నందున తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన ప్రకటిం చారు. త్వరలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాని తెలిపారు.అయితే రాయుడు గుంటూరు ఎంపీ సీటుగాని, గుంటూరు జిల్లాలో ఓ అసెంబ్లీ స్థానాన్ని గాని కావాలని వైకాంగ్రెస్ పార్టీ పెద్దల దగ్గర పట్టు బట్టినట్లు చెబుతున్నారు,ఈ విషయాన్ని వినడానికి సైతం సిఎం జగన్ ఆసక్తి చూపలేదంటున్నారు. రాజకీయాల్లో షార్ట్ టెంపర్‌మెంట్ పనికి రాదని జగన్ వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. ఈ పరిణా మాల మధ్య అంబటి తాను పార్టీని విడుతున్నట్లు చెబుతున్నారు.నరసరావుపేట నుంచి పార్లమెంటుకు వైకాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్ధిని నిలపాలని అభి



ప్రాయ పడుతుంది. గుంటూరునుంచి నరసరావు పేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులును నిల పాలని భావిస్తోంది. ఇందుకు లావు అంగీకరించ లేదంటున్నారు.ఈ నేపథ్యంలో టిడిపి తరపున అక్కడ గత ఎన్నికల్లో గెలిచిన గల్లా జయదేవునే కొనసాగించాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఆయనపై పోటీకి అంబటి రాయుడు సరిపోడని సిఎం జగన్ స్వయంగా అభిప్రాయపడినట్లు సమాచారం.ఈ క్రమంలో అంబటి వైకాంగ్రెస్‌కు రాజీనామా చేసారు.

# ఆంధ్రాకు ఎన్ఎస్‌పి నీరు విడుదల

≫ అందుబాటులో వున్న నీటిని పంపిణీ చేయడంతో రెండు రాష్ట్రాల ఇంజనీర్ ఇన్ చీఫ్‌ల సంప్రదించిన తరువాత ఈ నిర్ణయంపై కెఆర్ఎంబి ఉత్తర్వులు జారీచేసింది. నవంబర్ నాటికే ఆంధ్ర ప్రదేశ్ తనకు కేటాయించిన వాటాను వాడుకో వడంతో నీటి విడుదల నిలిపివేశారు. దీనితో నవంబర్ 29 అర్ధరాత్రి ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇరిగేషన్ అధికారులు ఎన్ఎస్‌పి డ్యామ్ సగం మేరకు ఆక్రమించి నీటిని విడుదల చేసుకున్నారు. ఐతే ఎన్ఎస్‌పి వద్ద పరిస్థితి అదుపు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం సిఆర్‌పి బలగాలు మోహరిం చింది. టిఎస్ పోలీసులు కూడా ఎపి ప్రభుత్వంపై కేసుపెట్టింది. శ్రీశైలం కోటాను సాగర్‌కు మళ్లిం చింది. ఉమ్మడి జలాశయాల నుంచి తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌లకు 80 టిఎంసిల నీటిని కేటాయిం చారు. శ్రీశైలం కేటాయించిన నీటిని వినియోగించు కోలేక పోయామని అందువల్ల నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి ఐదు టిఎంసి నీటిని విడుదల చేయాలని ఏపి కోరిక మేరకు బోర్డు అనుమతి ఇచ్చింది. బోర్డు ఆర్థిక పరిస్థితిపై ఈనెల 12వ తేదిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బోర్డు బడ్జెట్ 23.5కోట్ల రూపాయలు వ్యయంచేశారు. అందులో రూ.12.7కోట్లు వేతనాల కోసం చెల్లించారు. ప్రస్తుతం బోర్డువద్ద 22 లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయి. కృష్ణానది యాజమాన్యం జనవరి వేతనాలు చెల్లించేందుకు నిధుల లేమితో కొట్టుమిట్టాడు తున్నది. నెలకు కోటి రూపాయలకు పైగా జీతాల కోసం వ్యయం చేయాల్సి వుంటుంది. కృష్ణా రివర్‌బోర్డు ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.45.63కోట్లు నిధులు రెండు రాష్ట్రాల నుంచి పొందింది. ఇప్పటి వరకు కెఆర్ఎంబి 45.45 కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. ఇందులో ఏపి ఇచ్చింది రూ.24.91కోట్లు తెలంగాణ ఇచ్చింది రూ,19.71కోట్లు. ఈసవంవత్సరం తెలంగాణ ఎపి ప్రభుత్వాలు కెఆర్ఎంబికి సకాలంలో నిధులు సమకూర్చడంలేదు. ఫలితంగా నిర్వహణ కష్టమైపో తున్నది. తెలంగాణ రూ.13.61కోట్లు, ఏపి రూ11.75కోట్ల రూపాయలు బోర్డుకుఇవాల్సి వున్నా ఇవ్వలేదు. తెలంగాణ, ఎపి ఇవ్వాల్సిన నిధులపై కూడా కెఆర్ఎంబి 12నజరిగే విడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ప్రస్తావించేఅవకాశం వుంది.

# అంగన్‌వాడీలపై ‘ఎస్మా’!

≫చట్టాన్ని ప్రయోగించింది.ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.అంగన్‌వాడీలను అత్యవసర సర్వీ సులు కిందకి తీసుకొస్తూ జీవో నెంబరు2ను విడు దలచేసింది. దీనిప్రకారం ఆరునెలలపాటు సమ్మెలు, నిరసనలు నిషేధిస్తున్నట్లు స్పష్టం చేసింది. అంతే కాకుండా అంగన్‌వాడీ వర్కర్లుకు, హెల్పర్లు వేత నంలో కోత విధించింది. సుమారు రూ.3,450లు తగ్గించి రూ.8050 వేతనాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అంగన్ వాడీ కార్యకర్తలు వెంటనే ఉద్యోగాల్లో చేరారు. ఆరునెలల పాటు సమ్మెల్లో,ఉద్యమాల్లో పాల్గొన కూడదు. ఈ చర్యను అంగన్‌వాడీ నాయకులు తీవ్రంగా పరిగణిస్తున్నారు.ఆ సంఘం(సిఐటియు) రాష్ట్ర నాయకురాలు సుప్రజ ఒకప్రకటనలో ప్రభుత్వ చర్యను తీవ్రంగా తప్పు పట్టారు,ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొకుంటే ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తీవ్రంగా బుద్ధి చెబుతామన్నారు.

**పలువురు నాయకులు తీవ్ర ఖండన**

అంగన్‌వాడీలపై ఎస్మాచట్టాన్ని జారీచేయడాన్ని పలు వురు రాజకీయనాయకులు తీవ్రంగా ఖండిం చారు. సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, టిడిపి అనుబంధ అంగన్‌వాడీ కార్యకర్తలసంఘం నాయకు రాలు ఆచంట సునీత,ఎపిపిసిసి వర్కింగ్ ప్రెసి డెంట్ సుంకర పద్మశ్రీ,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిలు ప్రభుత్వం కనీసం వేతనం పెంచమంటే అత్యంత తీవ్రమైన ఎస్మా చట్టాన్ని విధించడాన్ని తీవ్ర అంశంగా పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.ఏకాదశి రా.12.47,విశాఖ రా.10.07
వ.రా.2.07-3.42
దు.సా.4.22-5.07, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం - ఉ.7.00-7.40
రాహుకాలం - సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం:** కళా, రాజకీయ రంగాల వారు సన్మనాలు సత్కారాలు పొందుతారు. ధన,వస్తులాభాలు.

**మిథునం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కర్కాటకం:** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి, మానసిక ప్రశాంతత పొందుతారు. దైవదర్శనం.

**సింహం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**తుల:** వృత్తివ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలు వద్దు.

**వృశ్చికం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి. వస్తు కొనుగోలు.

**ధనుస్సు:** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలుగుతాయి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వాహన కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. ధనలాభం పొందుతారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## అంగన్‌వాడీలపై ఎస్మా అరాచక పాలనకు పరాకాష్ట

### తక్షణమే జిఓ 2ను ఉపసంహరించుకోవాలి: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తందారీపోకడలకు నిదర్శనమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగిస్తూ సమ్మె నిషేధించటానికి రాష్ట్రమేమైనా జగన్‌రెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాల పెంపుపై అయినపుడు సమ్మె చేసిన కాలానికి వేతనాలు తగ్గించడమేంటి అని ప్రశ్నించారు. ఉన్న వ్యవస్థను భరించలేనపుడు విప్లవం పుడుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతోన్నది అదే అన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరని, జీవోలతో అంగన్‌వాడీల న్యాయ పోరాటాన్ని అడ్డుకోలేరని అన్నారు. తక్షణమే జీవో నెంబర్2ను ఉపసంహరించుకోవాలన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి టిడిపి సంపూర్ణ మద్దతు తెలుపుతోందని, అంతిమ విజయం అంగన్‌వాడీలదే అని అన్నారు. ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తల అపంకాళిగా మారి జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని భస్మం చేయటం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## అంతిమ విజయం అంగన్‌వాడీలదే: లోకేష్

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అమ్మనే గెంటేసినవ్యక్తికి అంగన్‌వాడీల విలువ ఏం తెలుస్తుంది? అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోమని శాంతియుత నిరసనలు తెలపటం కూడ నేరమేనా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ ఉద్యమంపై సైకో ప్రభుత్వం ఉక్కుపాదం మోపటం దారుణమని, అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం, సమ్మెకాలానికి వేతనంలో కోతపెట్టం, జగన్ నియంత పోకడలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమ్మెను నిషేధిస్తూ వైకాపా ప్రభుత్వం తెచ్చిన జిఒ నెంబ 2 తక్షణమే ఉపసంహరించుకోవాలని, అంగన్‌వాడీల ఉద్యమానికి తెలుగుదేశంపార్టీ పూర్తిమద్దతు ఇస్తుందని తెలిపారు జగన్ అహంకారానికి, అంగన్‌వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఉద్యమంలో అంతిమ విజయం అంగన్‌వాడీలదే..అంటూ లోకేష్ ప్రకటన చేశారు.

## సిఎం ప్రచార పిచ్చి పీక్ స్టేజ్‌కి: లోకేష్

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి ప్రచార పిచ్చి పీక్ స్టేజ్‌కి చేరిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కాటవరం మరుగుదొడ్ల వద్ద కూడా జగనన్న ఆరోగ్య సురక్ష మూత్రశాల అని ఫ్లెక్సీ పెట్టారట అని వ్యాఖ్యానించారు. చెప్పుకోవటానికి 4.9 ఏళ్లలో చేసిందేమీ లేకపోవటంతో చివరకు పాయిఖానాల వద్ద కూడ ఇలా బోర్డు ఏర్పాటుచేసే దుస్థితికి చేరుకున్నారన్నారు. అసమర్థ సిఎం పాలనలో ఉద్యోగాల్లేక రోజు రోజుకో నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చదువుకున్న నిరుద్యోగులు దేశం మొత్తం మీద రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్నారని నివేదికలు చెబుతున్నాయని, అవేమీ పట్టించుకోకుండా చివరకు ఇలా ఫ్లెక్సీలు కట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకంటే దిగజారడు అనుకున్న ప్రతిసారి మరో మెట్టు కిందకు దిగుతున్న ఇటువంటి పాలకుడిని ఏమనాలో చెప్పండంటూ లోకేష్ ప్రకటన చేశారు.

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు

### వారాంతపు రద్దీ

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెలలాడిన ఆలయానికి శనివారం విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.శనివారం ఉదయం నుంచి కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు క్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరవుతున్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
RFP Tender Notice No.: 72/2023-24/SE-II/EE-III/DB/GVMC/ Dt: 02.01.2024
Number of Works : 1 - (one), Value of Works (ECV) : R.F.P. Tender
Downloading Starting Date : 02.01.2024 @ 3.00 P.M.,
Downloading End Date : 09.01.2024 @ 3.00 P.M.,
Last Date for Submission of bid : 09.01.2024 @ 4.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in,
O/o the Executive Engineer (PW-III) Division, Ph: 98489 33239. For Commissioner


# ఇక కాషన్ డిపాజిట్ సులభతరం!

### యుపిఐ విధానంలో డిపాజిట్‌కు గది ఖాళీచేసిన వెంటనే రీఫండ్, క్రెడిట్,డెబిట్ కార్డుతో చెల్లిస్తే 72గంటల్లో రీఫండ్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదుల కు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచారణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్ధరించారు. అప్పట్లో నగదును స్వీకరించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు తిరుమలకు వస్తే సిఆర్ఒ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్‌ను క్రెడిట్,డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమ అవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణాలతో చాలారోజులు సమయం పడుతుండటం,భక్తుల నుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్ డిపాజిట్ రీఫండ్ కోసం కొంతమంది భక్తులకు 20రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్, భాస్కర్‌తో కలసి ఐటి విభాగంతో సమీక్షించారు.



**యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:** గదుల కాషన్‌డిపాజిట్ ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికారులు నూతన విధానం అమలుచేశారు. భక్తులు తమతమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్ల వద్ద ఈ విధానంలో నగదు చెల్లించేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతంమంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు,డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేస్తున్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఒ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజు వారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50,1 00, 500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు. వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్‌డిపాజిట్ చెల్లించాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్,డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్‌డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.

## తిరుమల సమాచారం





### వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రాజేష్‌బిందాల్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ నగేశ్, శ్రీలంక ఎంపి రాధాకృష్ణ, బెంగాల్ నటుడు జిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనంద నిలయంలో కొలువైన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.





### 2024లో ఎపిలో కాంగ్రెస్‌పార్టీదే అధికారం

#### కర్ణాటక మంత్రి కెహెచ్ మునియప్ప

**తిరుమల,జనవరి6ప్రభాతవార్తప్రతినిధి:** త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని కర్ణాటక రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కేహెచ్ మునియప్ప జోస్యం చెప్పారు. 2024లో కాంగ్రెస్ పార్టీ విజయంసాధించాలని ఏడకొండల వేంకటేశ్వరుని వేడుకున్నట్లు తెలిపారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ అధిష్టానం సారథ్యంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పార్టీ బలోపేతానికి అవసరమైన కృషి చేస్తున్నారన్నారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటక మంత్రి మునియప్ప శ్రీవారిని దర్శించుకున్నారు.

## సంక్షేమపథకాలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యం

### కేంద్ర సహాయమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పేద ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించే విషయంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత్ర గురుతరమైందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవర్ అన్నారు. కేంద్రం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ పథకంలో రాష్ట్రాలకు భాగ స్వామ్యం కల్పించిందన్నారు. విద్యా,వైద్య, ఉపాధి, మహిళా ప్రయోజన పథకాల్లో ప్రధాని నరేం ద్రమోడీ పలు సంస్కరణలను తీసుకుని వచ్చార న్నారు. కేంద్రసంక్షేమ పథకాలను అందరికి వివరిం చాలన్నదే వికాసిక్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం అన్నారు.ఇందులో ప్రజలే ప్రచారకర్తలని, అర్హత ఉన్న ఏ ఒక్కరు పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకోడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్నారన్నారు. వికాసిక్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవర్, పార్లమెంటు సభ్యులు కేసినేని శ్రీనివాస్, శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు లు పాల్గొన్నారు. పొగరాని వంట ఇళ్ళు ఉండాలనే లక్ష్యంతో పేద గృహిణిలకు ప్రధాని నరేంద్రమోడీ ఉజ్వలను అందిస్తున్నారు.,గ్రామీణ స్థాయిలో అనేక పథకాలు అమలులోకి తెచ్చారన్నారు.ప్రతి ప్రాంతం అభివృద్ధి మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు,ఇందులో అందరి భాగస్వామ్యం ఆయన కోరుతున్నారన్నారు. అభి వృద్ధి విషయంలో ఆయన ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపరన్నారు.దేశానికి మళ్ళీ,మళ్ళీ ప్రధానిగానే మోడీనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.


## 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మరోసారి సత్తాచాటిన ఎపి

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 జాతీయ స్థాయి పురస్కా రాలలో పలు అవార్డుల కైవసం చేసుకోవటం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరోసారి సత్తాచాటిందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వ హించే అతి పెద్ద పారిశుద్ధ్య సర్వేలో దేశంలోనే అత్యుత్తమ నగరాలుగా గ్రేటర్ విశాఖ, విజయ వాడ, తిరుపతి, గుంటూరు నగర పాలకసంస్థలు 2023 సంవత్సరానికి జాతీయ స్థాయిలో అవారు లు దక్కించుకున్నాయన్నారు. పులివెందుల పుర పాలక సంఘం రాష్ట్ర స్థాయిలో అవార్డు కైవసం చేసుకుందన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ 2021, 2022, 2023 సంవత్సరాలలో వరుసగా ఇండియా క్లీనెస్ట్ సిటీ, క్లీన్ స్టేట్ క్యాపిటల్, జాతీయ అవార్డు అవార్డులను పొందిందన్నారు. విశాఖ నగరం 2021 నుండి 2023 వరకు వరుసగా బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్, క్లీన్ బిగ్ సిటీ, జాతీయ అవార్డు సాధించిందన్నారు. తిరుపతి నగరం బెస్ట్ స్మాల్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ (2021), సఫాయి మిత్ర సురక్షిత్ ప్రెసిడెంట్ అవార్డు(2022), జాతీయ అవార్డు (2023) దక్కించుకుందన్నారు. పుంగనూరు పురపాలక సంఘం 2021, 2022 సంవత్సరాలలో బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డులను, పులివెందుల 2022 సంవత్సరంలో ఇన్నోవేషన్, బెస్ట్ ప్రాక్టీస్ అవార్డును, 2023లో స్టేట్ అవార్డులను దక్కించుకున్నాయన్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి మంచి ఫలితా దిశగా పునరంకితం అవుతా మని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మార్గనిర్ధేకత్వ విప్లవా త్మక నిర్ణయాల వల్లే అవార్డులు గత మూడేళ్ల లో మంచి ఫలితాలు సాధించగలిగా మన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు జాతీయ స్తాయి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడమే ఇందుకు నిదర్శ నమని గంధం చంద్రుడు స్పష్టం చేసారు. పారిశద్ధ్య నిర్వహణలో పట్టణాభివృద్ధి శాఖ అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నదని ముఖ్య మంత్రి సూతం ప్రశం సించారని, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అందిస్తున్న సహకా రం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి నిరంతర పర్యవేక్షణ, సమీక్షలు, మార్గదర్శ కత్వం అవార్డుల సాధనకు ఎంతో ఉపకరించా య న్నారు. మెరుగైన పారుశుధ్య నిర్వహణ అవశ్యకతను నొక్కి చెబుతూ ప్రణాళికాబద్ధంగా పనిచేసేలా స్వచ్ఛ ఆంధ్రకార్పోరేషన్‌ను ప్రోత్సహిస్తూ వచ్చారని గంధం చంద్రుడు తెలిపారు.

పురపాలక శాఖ కమిషనర్ కేటేశ్వరరావు, సిఎంఒ అధికారులు పారిశుద్య నిర్వహణ పట్ల నిరంతరం సలహాలు ఇస్తూ రావటం వల్లే ఇన్ని సంవత్స రాలుగా ఈ ఘనతను దక్కించుకున్నామన్నారు.

# సిట్టింగ్‌ల మార్పుతో రసవత్తర రాజకీయం

విజయకుమార్ ఘంటా

ఆంధ్రప్రదేశ్ రాజకీయం రంజుమీద ఉంది.సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీలో చూసిన బ్యాలెట్ మీట నొక్కడు పోటీకి సన్నద్ధత,సందడి కన్పిస్తోంది.కీలకంగా అధికార వైకాంగ్రెస్‌పార్టీ గెలుపుపై అత్యంత ఆత్మవిశ్వాసంతో. 175కు 175 స్థానాలపై గురి పెట్టి అడుగులు ముందుకు వేస్తోంది. ఆ పార్టీకి జవం, జీవమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పక్కా వ్యూహంతో ఎన్నికలపై దృష్టిసారించారు.మెజార్టీ అసెంబ్లీ స్థానాలను గెలిచే దిశలో ఆయన అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికలో ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారో, ఎవరికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వనో అనే అంశంపై ఎంఎల్ఏలు నుంచి మంత్రుల వరకు టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికి ఆయన అయిదు మంత్రులకు స్థానచలనం అంటే వారు ప్రస్తుతం ఉన్న చోటు నుంచి మరో నియోజకవర్గానికి బదలాయించారు. ఏడుగురు ఎంఎల్ఏలకు మళ్ళీ టిక్కెట్లు ఇచ్చేది లేదని స్పష్టం చేసారు. ఈ నిర్ణయాన్ని 96శాతం మంది గౌరవిస్తుంటే, కొందరు తిరుగుబాటు చేస్తున్నారు. వ్యతిరేకతలను, సానుకూలతను లెక్కించక సీఎం జగన్ తనపనిలో తాను నిమగ్నమయ్యారు. ప్రజల మధ్యకు ఈ నెల నుంచి రూ.మూడువేలకు పెంచి పెన్షన్ మొత్తం, ఇతర ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ముందుకు సాగుతున్నారు. దాదాపుగా రెండేళ్ల నుంచి ఆయన ఎంఎల్ఏలను, ఎంపీలను, నియోజకవర్గాల ఇన్‌చార్జిని పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నారు. చాలా స్పష్టంగా ఎంఎల్ఏలు ప్రజల మధ్యకు గడప గడప కార్యక్రమం ద్వారా ముందుకు వెళ్ళాలని,వారి సమస్యలు తెలుసుకోవాలని,తమ పరిపాలనలో 55 నెలల కాలంలో సుమారు రూ.3లక్షలకోట్ల లబ్ధిని వివిధ పథకాల ద్వారా సుమారు 1.40కోట్ల కుటుంబాలకు ప్రయోజనం జరిగిందని వివరించాలని స్పష్టం చేసారు.జనంతో మమైకం కాని వారికి వారు ఏ స్థితిలో ఉన్నా వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవని ఆయన వెల్లడించారు.గడప,గడపకు అనుసరణగా జగనన్నకు చెబుదాం,జగనన్న సురక్ష,జగనన్న ఆరోగ్య సురక్ష, వైఏపీ నీడ్స్ జగన్ వంటి పలుకార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ క్యాడర్ నుంచి,తాను ప్రత్యేక ఏర్పాటు చేసుకున్న నిఘా వర్గాలను నివేదికలను తెప్పించుకున్నారు.ఈ నివేదికలను అనుసరించి ఆయన వచ్చేఎన్నికలపై పూర్తి దృష్టి పెట్టారు. పార్టీ అభ్యర్థులను ఆయా నియోజకవర్గాల నుంచి ఎంపిక చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంఎల్



ఏలను మంత్రులను సీఎంఓ కార్యాలయానికి పిలిపించిఆయన వారితో మాట్లాడుతున్నారు. వారిలో టిక్కెట్లు ఇవ్వని వారి విషయం స్పష్టంగా చెబుతున్నారు.నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగిస్తునే ఉన్నారు.తొలి జాబితాలో 11మంది ఎంఎల్ఏలకు స్థాన చలనం చేసిన జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొందరిని తప్పించింది.ఇంకొందరిని మరోచోటికి పంపించే ఆదేశాలు ఇచ్చింది.ఈ క్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్,మెరుగ నాగార్జున,విడదల రజనీలకు ఆయన స్థాన చలనం కల్పించారు.ఈ సందర్భంలో ఆదిమూలపు సురేష్‌కు కేటాయించి కొండేపిలో అధికార పార్టీ సెకండ్‌క్యాడర్ లీడరు షిప్పు ప్రతిఘటించినా,సీఎం జగన్ స్పందించలేదు.అయితే అక్కడి క్యాడర్ ఆయనకు బ్రహ్మరథం పట్టింది. సంతనూతల పాడు నియోజకవర్గంలో మంత్రి నాగార్జున, గుంటూరు పశ్చిమలో విడుదల రజనీలకు క్రమేపి సానుకూల పరిస్థితుల నెలకుంటున్నాయి. ఇవన్ని పాజిటీవ్ వైబ్స్‌గా జగన్ అభిప్రాయపడుతున్నారు.ఆయా నియోజకవర్గాలో అభ్యర్థుల ఎన్నిక కసరత్తు కొనసాగుతుంది. రెండో విడుతలో అయిదుగురికి స్థానచలనం,ఒకరి పూర్తిసీటు కేటాయించక పోవడం అనే విష యంలో సీఎం జగన్ ఒకనిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో రెండవ జాబితా తయారీక్రమంలో ఆయనపలువురు ఎంఎల్ఏలను తన దగ్గరకు పిలిపించుకున్నారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, ఏలూరుజిల్లా దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి,కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్ళి వచ్చారు.రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి వంటి వారిని ఆయన తన నిర్ణయాలు పంచుకున్నారు. సీటు మార్పుల విషయంపై సీఎం జగన్‌ను వైసీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు కలుస్తున్నారు. ఎమ్మెల్యేల గ్రాఫ్,సీట్ల మార్పుకు గల కారణాలు వారికి పార్టీసీనియర్లు జగన్‌కు తెలియజేస్తున్నారు. ఈసందర్భంలోనే విశాఖ ఎంఎల్‌సీ వంశీకృష్ణ జనసేనలో చేరడం,కొందరు ఎంఎల్ఏలు టిక్కెట్లు రాలేదని అలగడం, అసంతృప్తితో దాడి వీరభద్రరావు వంటి వారు టీడీపీ సీఎం జగన్ దృష్టిలో పార్టీ నాయకులు పెట్టినట్లు సమాచారం.తన చెల్లెలు షర్మిలకాంగ్రెస్‌లో చేరడం, ఆమెకు మద్దతుగా ఇటీవల పార్టీలో అసమ్మతి గళం విప్పిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే)పై ఆయన దృష్టి పెట్టారు.మనం వారికి ద్రోహం చేయలేదు.స్థానిక పరిస్థితులను ప్రజాభిప్రాయాలు గౌరవిస్తున్నాం,ఇక వారి నిర్ణయం వారు తీసుకున్నప్పుడు ఎందుకు వారిని బుజ్జగించాలని జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం.స్థానికంగా ఉండే పార్టీ లోని సహా నాయకులపై అసంతృప్తిని పార్టీపై చూపేవారు, అధిష్టానం నిర్ణయం తీసుకునే లోపలే స్పాట్ డెసియన్ తీసుకుంటే మనం ఏమీ చేయలేమనిజగన్ ఇప్పటికే వ్యాఖ్యానించారంటున్నారు.పార్టీ ముఖ్యం,నన్ను నమ్మి వచ్చిన వారికి నేను అన్యాయం చేయను,ఆ విషయం గ్రహించని వారికి ఏమీ చెప్పగలమని ఆయన అసహనం ప్రదర్శించినట్లు చెబుతున్నారు.ఈక్రమంలో మరో జాబితాను సీఎంఅధికారికంగా విడుదల చేసారు. ఇద్దరు ఎంపీ అభ్యర్థులను మార్చింది.ఈ జాబితాల్లో అయిదుగురిని ప్రస్తుత ఎంఎల్ఏ అభ్యర్థులకు,16మంది కొత్తవారికి కేటాయించింది.సుదీర్ఘ కస రత్తు తరువాత ఈజాబితా విడుదల సీఎం మంగళవారం రాత్రి అనుమతించారు.ఈ జాబితాను విడుదల చేసే ముందు జగన్ రీజినల్ కోఆర్డినేటర్లుతో చర్చించారు. అనంతరం వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ, వైకాం గ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి సజ్జలరామాకృష్ణారెడ్డి మీడియావిడుదలచేసా రు. అన్ని కోణాల్లో చర్చించిన తరువాతనే తాము ఈజాబితాను విడుదల చేస్తున్నామన్నారు.175స్థానాల్లో తమపార్టీ అభ్యర్థులను ఎంపిక చేసారు.ఈ రోజు విడుదల చేసిన జాబితాల్లో మంత్రిగుడివాడ అమర్నాథ్‌రెడ్డికి చోటు దక్కలేదు. సమాచార శాఖామంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్‌కృష్ణ(వేణు), మరో మంత్రి ఉషాశ్రీ చరణ్‌లకు స్థానచలనం జరిగింది.తిరుపతిలో భూమ అభినయరెడ్డి, పిఠాపురం నుంచి ఎంపీ వంగాగీత, రాజమండ్రి సిటీనుంచి మార్గాని భరత్,పత్తిపాడు నుంచివరపుల సుబ్బారావు,రామచంద్రాపు రం నుంచి పిల్లిసూర్యాప్రకాశ్,మచిలిపట్టణం నుంచి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), రాజం నుంచి తాళ్ళ రాజేష్, అనకా పల్లినుంచి మలసాని భరత్‌కుమార్, పాయకరావుపేట నుంచి కంబాల జోగులు,పి.వేణుగోపాల్,రాజమండ్రి గ్రామీణం నుంచి చెల్లుబోయిన వేణు, పోలవరం తెల్లం రాజ్యలక్ష్మి,కదిరి మక్బూల్ అహ్మద్, చంద్రగిరి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి,పెనుగొండ నుంచి మంత్రి కెవిఉషాచరణ్, కల్యాణదుర్గం నుంచితలారిరంగయ్య,అరకునుంచి గొడ్డేటి మాధవి,పాడేరు నుంచి విశ్వేశ్వర రావు,విజయవాడ సెంట్రల్ నుంచి వెల్లంపల్లి శ్రీనివాస్, విజయవాడ వెస్ట్‌నుంచి షేక్‌ఆసిఫ్, జగ్గంపేట తోటనరసింహం. యర్ర గొండపాలెం ఎస్సీ నియోజకవర్గం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మిగనూరు మాచాని వెంకటేష్, గుంటూరు ఈస్ట్ షేక్ నూరిపాతిమాలకు సమన్వయకర్తలుగా ఆహ్వానం కల్పించారు.దాదాపుగా వీరే వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉంటారని మంత్రి బొత్స తెలిపారు.ఈ జాబితా పేర్నినాని,పిల్లి సుభాష్ చంద్ర బోస్, చిప్‌విప్ చెవిరెడ్డిభాస్కరరెడ్డి, గుంటూరు ఎంఎల్‌ఏగా పాతిమాలకు వారసులుగా టిక్కెట్లులభించాయి.

ఇక అనంతపురం ఎంపీగా లక్ష్మీనారాయణ స్థానంలో మాలగుండ్ల శంకర నారాయణకు,హిందుపురం ఎంపీ అభ్యర్థిగా జోలదరాశి శాంతకు అవకాశం కల్పించారు.ఈ జాబితా వాస్తవానికి డిసెంబరు మాసాంతంలో వెల్లడి కావాల్సి ఉంది.అయితే ఒక కీలక సామాజిక వర్గనాయకుడు ముద్రగడ పద్మనాభం,వంగవీటి రంగాకుమారుడు రాధా కృష్ణలు చేరిక స్పష్టత కోసం ఎదురుచూసిన సీఎం జగన్ నేడు జాబితాను ప్రకటించారు. ఒక వేళ ముద్రగడ వైకాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆయనకు కాకినాడ ఎంపీ స్థానం ,ఆయన కుమారునికి తుని స్థానం,వంగవీటి రాధా పార్టీలోకి వస్తే బందరు పార్లమెంటులేదా అవనిగడ్డ ఎంఎల్ఏ అభ్యర్థిత్వం ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.తొలి జాబితాలో11మంది అభ్యర్థులు.ఈ జాబితాలో 25 మంది అంట 36 మంది అభ్యర్థులను ప్రకటించింది.మరో మూడు,నాలుగు రోజుల్లో మరో 15మందితో కూడిన జాబితా విడుదల అయ్యే అవకాశం ఉంది.మరో జాబితా విడుదలయ్యేలోపు సీఎం వారితో పిలుపు వచ్చిన ఎంఎల్ఏలు బల ప్రదర్శనతో అక్కడికి వెళ్తున్నారు.కార్లు ర్యాలీ నిర్వహిస్తున్నారు.సీఎం జగన్ పార్టీ అంతర్గత అంశాలపై దృష్టిసారిస్తునే విపక్షాలపై దృష్టి పెట్టారు.ఆ పార్టీలపై పదునైన విమర్శలు చేస్తున్నారు. వ్యూహాత్మకంగా జగన్ వ్యవహరిస్తున్నారు. తాను మంచి చేసాననుకుంటేనే ఓటు వేసి గెలిపించమని ఆయన నిర్ణయంగా ఓటు అభ్యర్థిస్తున్నారు. రూ. 25లక్షల వరకు ఉచిత వైద్యసేవలందించే దిశలో అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ,ప్రభుత్వ పాఠశాలలో నాడు, నేడు ద్వారా జరిగిన అభివృద్ధి, మహిళా సంక్షేమ పథకాలు, అన్నింటికి మించి 32లక్షల మందికి ఇళ్ళస్థలాల కేటాయింపు. జగనన్న కాలనీలతో సహా కీలక పథకాల అబ్ధిదారులు తనకు అండగా ఉంటారనే నమ్మకంతో ఆయన ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలుస్తాననే నమ్మకంతో ముందుకు

# శాంతికి బాటలు..

అసోం

ఎ.వి.వి ప్రసాద్

ఈశాన్యం శాంతించింది. ఎట్టకేలకు ఉల్ఫా ఉద్యమకారులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఇది నాలుగు దశాబ్దాల కల. ఇంతకుముందు అనేకసార్లు చర్చలు జరిగినా, ఏదో ఒక దశలో అవి విఫలమవుతూనే వచ్చాయి. అయితే ఈసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక దృఢసంకల్పంతో ఉల్ఫా ఆందోళనకారులతో చర్చలు జరిపి వారిని శాంతిబాట వైపు నడిపించారు. ఇక ఉల్ఫాతో ఎలాంటి ఇబ్బందులు రావనీ, వారంతా ఇక ప్రజాస్వామ్య వాదులేననీ చర్చల అనంతరం కేంద్రహోం మంత్రి అమిత్‌షా చేసిన ప్రకటన చేస్తే అసోం ఇక శాంతివనంగా మారుతుందనే అభిప్రాయమే కలుగుతుంది. అసోం చరిత్రలో ఇది ఒక కీలక ఘట్టంగా మిగిలిపోతుందనడంలో కూడా సందేహం లేదు. గత శుక్రవారం(29,డిసెంబరు) సంవత్సరాంతం అసోంలో ఒక కొత్త ఉషోదయానికి నాంది పలికింది. 'యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం(ఉల్ఫా) పేరిట గత నాలుగు దశాబ్దాలుగా హింసాత్మకమైన ఆందోళనే కొనసాగింది. 1979 నుంచి ఇప్పటిదాకా 10వేల మందిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'స్వతంత్ర సార్వభౌమ అసోం' కోసం పోరాటం సాగించిన ఉల్ఫాలోని చర్చల అనుకూల వర్గంతో ఈ శాంతి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఇక ఎలాంటి హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడబోమనీ, ఉల్ఫాను రద్దు చేసి ప్రజా స్వామిక ప్రక్రియలో కలిసి ముందు సాగుతామనీ సంస్థ నాయకత్వం అంగీకరించింది. కేంద్రం తరపున అమిత్‌షా, అసోం తరపున హిమంత బిశ్వశర్మ, ఉల్ఫాతరపున 16 మంది, పౌరసమాజంలోని 13 మంది సభ్యులు కలిసి మొత్తం 29 మంది ఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనితో అసోంలో ఒక కొత్త చరిత్ర మొదలయింది. సార్వభౌమ అసోం డిమాండ్‌తో 1979లో ఏర్పాటైన ఉల్ఫా విధ్వంసక చర్యలకు పాల్పడుతూండడంతో 1990లో కేంద్రం ఆ సంస్థపై నిషేధం విధించింది. తర్వాత 2011లో ఆ సంస్థ రెండుగా చీలిపోయింది. వారిలో అరబింద రాజ్ ఖోవా వర్గం కొంత సానుకూల వైఖరితో ప్రభుత్వంతో చర్చలకు ముందుకు వచ్చింది. అప్పటి నుంచి అనేక దఫాలుగా చర్చలు జరిగినా అవి ఇప్పటికి ఫలించాయి. ఒప్పందం ప్రకారం, కేంద్ర హోంశాఖ ఆధ్వర్యం లో ఒక కమిటీ ఏర్పాటవుతుంది. ఒప్పందంలోని ప్రతి అంశాన్ని నిర్ణీత వ్యవధిలో అమలు చేయ డానికి కేంద్రం అంగీకరించింది గనుక, ఉల్ఫాను రద్దు చేశారు గనుక ఇక ఎలాంటి అశాంతికి తావుండదనే భావించాలి. ఒప్పందంలోని అంశా లను నెరవేర్చడానికి ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం తో కలిసి పనిచేస్తుంది.



అరబిందరాజ్ ఖోవా


అసోంకు భారీ అభివృద్ధి ప్యాకేజీని ఇస్తామని కూడా ఆ సందర్భంలో అమిత్‌షా ప్రకటించారు. మోడీ ప్రధాని అయిన అనంతరం ఈశాన్యంలోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వడంతో, ఇతర ఈశాన్య రాష్ట్రాలలోని అపరిష్కృత అంశాలను కూడా చర్చల ద్వారా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడంతో గత ఐదేళ్లలో 9 శాంతి ఒప్పందాలు కుదిరాయి. దాదాపు తొమ్మిదివేల మంది ఆందోళనకారులు కూడా ప్రభుత్వానికి లొంగిపోయారు. దీనితో మొత్తం ఈశాన్య రాష్ట్రాల్లో అలజడులు అన్నీ శాంతించినట్లే భావించాలి. ఉల్ఫా-పిటిఎఫ్, ఉల్ఫా-ఎటిఎఫ్ అని రెండు వర్గాలుగా చీలిపోయిన ఉల్ఫాలో అరబిందరాజ్ ఖోవా నేతృత్వం వహించిన వర్గం పరేష్‌బారువా వర్గాన్ని బహిష్కరించింది. 2011 లో ఆ రెండు వర్గాల మధ్య వచ్చిన భేదాభిప్రాయాలే ఈ చీలికకు కారణమయ్యాయి. హింసా మార్గంలోనే సార్వభౌమ అసోం సాధించాలనే పరేష్ బారువా వర్గంతో శాంతిచర్చలు జరుపు దామన్న రాజ్ ఖోవా వర్గం విభేదించడంతో ఉల్ఫా రెండు ముక్కలైంది. ఉద్యమం బలహీన పడిందన్న అభిప్రాయానికి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పటి నుంచి చర్చలను ముమ్మరం చేసినా, మోడీ ప్రధాని అయిన తర్వాత అవి సానుకూల దిశగా సాగాయి. అయితే ఇక్కడ గమనించవలసిన మరో విషయం పరేష్ బారువా నేతృత్వంలో ఉల్ఫా-ఎటిఎఫ్ వర్గం ఈ చర్చలలో పాల్గొనకపోవడం. బారువాను కూడా ఒప్పందంలోకి తీసుకురావాలని కేంద్రం గత ఆరు నెలలుగా ప్రయత్నిస్తూనే ఉంది. కానీ అతడు చర్చలకు ఎంతమాత్రం ముందుకురాక పోవడంతో రాజ్ ఖోవా వర్గంతోనే కేంద్రం ఒప్పందం కుదుర్చుకొంది. పరేష్ బారువా ప్రస్తుతం చైనా, మయన్మార్ సరిహద్దులలో గల ఓ గ్రామంలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. ఉల్ఫాతో శాంతి ఒప్పందం కుదుర్చుకొనడానికి 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం కూడా ఎంతో ప్రయత్నించింది. అప్పట్లో రాజ్‌ఖోవా, పరేష్ కలిసే ఉండడంతో ఆ ఒప్పందం కుదిరి ఉంటే ఇంకా పటిష్టంగా శాంతిమార్గం ఏర్పడి ఉండేదనిపిస్తుంది. తాజా ఒప్పందం ప్రకారం కేంద్రం, రాష్ట్రం కలిసి లక్షన్నర కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడతాయి. రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేకంగా ఐదువేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ఇస్తుంది. డీలిమిటేషన్‌సహా అన్ని విషయాల్లోను భవిష్యత్తులో సైతం స్థానికుల ప్రయోజనాలు దెబ్బతినకుండా కేంద్రం జాగ్రత్తలు తీసుకొంటుంది. అయితే పరేష్‌బారువా వర్గం ఈ ఒప్పందంలో భాగం కానందువల్ల వారితో ముందు ముందు ముప్పుతలెత్తే ప్రమాదం కూడా లేకపోలేదు. గతంలో బోడోలాండ్ విషయంలో కూడా కేంద్రం ఇలాంటి త్రైపాక్షిక ఒప్పందమే చేసుకొన్నా, అది సక్రమంగా అమలు కావడం లేదనే వార్తలు వినబడుతూంటాయి. ఉల్ఫా ఒప్పందం అలా కాక సక్రమంగా అమలు చేసి, పరేష్ వర్గాన్ని కూడా దారికి తేవడానికి కేంద్రం ప్రయత్నించాలి. అప్పుడే పూర్తి శాంతి చేకూరుతుంది. ఉల్ఫా చీలికవర్గం ఉనికిలో ఉన్నంతకాలం శాంతికి ముప్పు ఏదో ఒక రూపంలో పొంచి ఉంటుందని గ్రహించాలి.

# అమెరికాను వణికిస్తున్న జెఫ్రీఎప్‌స్టీన్!

అమెరికా

గన్ని మోహన్

అగ్రరాజ్యం అమెరికాను ఒక అజ్ఞాత వ్యక్తి వద్ద లభించిన రహస్యపత్రాలు కుదిపేస్తున్నాయి. ఒకప్పుడు సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, చట్టసభల్లో అత్యున్నత స్థాయిలో ఉన్నవారితో స్నేహబంధం కొనసాగిస్తూ తన పరపతిని పెంచుకున్నాడన్న ఆరోపణలున్నాయి. మైనార్టీ తీరని బాలికలను ఈ సెలబ్రిటీలకు ఎరవేసి తన అవసరాలను తీర్చుకునేవాడన్న అభియోగాలు ఈ వ్యక్తిపై ఉన్నాయి. చివరకు జైలులోనే చనిపోయినప్పటికీ అతని పేరు ఇప్పుడు అమెరికాలో మారుమోగిపోతోంది. ఎవరావ్యక్తి? ఏమా కథ అంటే ఆతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 1000పేజీల భాగోతం బయటకు రావడంతో ఈ అజ్ఞాత వ్యక్తి చరిత్ర మొత్తం వెలుగులోకి వచ్చింది. అతడే జెఫ్రీ ఎప్‌స్టీన్. స్వతహాగా సంపన్నుడయిన ఈ ఎప్‌స్టీన్ వ్యవహారం మొత్తం 2005నుంచి బయ టకు వచ్చింది. తన లైంగిక వాంఛలు తీర్చుకో డానికయితేనేమి సెలబ్రిటీలను ప్రసన్నం చేసు కోడానికి అయితేనేమి 15 ఏళ్లలోపు బాలికలను ఎరవేసేవాడని అతనిపై అభియోగాలు నమోదయ్యాయి. చివరకు ఒక బాలికచేసిన ఫిర్యాదు ఆధారంగా జైలుపాలయ్యాడు. 13 నెలలపాటు జైలులోగడిపిన ఎప్‌స్టీన్ ఖాతాలో అనేకమంది సెలబ్రిటీల పేర్లున్నాయి. ఏకంగా అమెరికా మాజీ అధ్యక్షులు బిల్‌క్లింటన్, డొనాల్డ్‌ట్రంప్‌ల పేర్లుకూడా బయటకు వచ్చాయంటే ఎప్‌స్టీన్ ఏస్థాయిలో పైరవీలు చేశాడాన్నది తెలుస్తోంది. కార్పొరేట్లు, దిగ్గజ బలియనీర్ టైకూన్‌లతోపాటు ప్రముఖ పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ వంటి వారు కూడా ఉన్నారు. బ్రిటన్ యువరాజు దగ్గర్నుంచి అతని జాబితాలో వీరందరిపేర్లు ఉన్నాయి. దాదాపుగా 200 మంది ప్రముఖుల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయంటే ఎప్‌స్టీన్ చిత్తచాంచల్యం ఎలా ఉందో అందరికీ తెలిసింది. చివరకుఎ ప్‌స్టీన్‌పై 2019లో న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు సెక్స్‌ట్రాఫికింగ్ అభియోగాలు నమోదు చేసారు. ఒక్కసారిగా తనపై ఉన్న ఆరోపణలన్నీ రుజువవుతాయనుకున్నాడో ఏమోకానీ జెఫ్రీ ఎప్‌స్టీన్‌జైలులోనే తనువుచాలించాడు. అయితే అక్కడితో ఆగలేదు. మన్‌హట్టన్ అటార్ని ఎప్‌స్టీన్ మాజీప్రేయసి ఘిస్లేన్ మ్యాక్స్‌వెల్‌ను విచారించి మొత్తం కూపీలాగారు. ఎప్‌స్టీన్‌వద్దకు పిన్నవయసు బాలికలను రప్పించడంలో ఆమె కీలకంగా పనిచేసిందని అభియోగాలు రుజువు కావడంతో ఆమెకు 20 ఏళ్లజైలు పడింది. విచారణలో మ్యాక్స్‌వెల్ కూడా ఎప్‌స్టీన్ ఎక్కువగా తన ఫ్లోరిడా, న్యూయార్క్, యుఎస్ వర్జిన్ ఐల్యాండ్స్, న్యూమెక్సికో నివాసాల్లోనే మైనర్ బాలికలపై లైంగిక హింసకు పాల్పడేవాడని తేలింది.



జెఫ్రీఎప్‌స్టీన్

ఎప్‌స్టీన్ అక్కడితో ఆగకుండా తన హైప్రొఫైల్ మిత్రులందరితోను లైంగిక చర్యలకు సహకరించాలని ఒత్తిడి తెచ్చేవాడని ప్రాసిక్యూషన్‌లో నిందితులు అంగీకరించారు. బ్రిటన్ ప్రిన్స్ ఆండ్రూ, మాజీ మెక్సికో గవర్నర్ బిల్ రిచర్డ్‌సన్, మాజీ యుఎస్ సెనేటర్ జార్జిమిచెల్, బలియనీర్ గ్లెన్‌డ్యూబిన్ ఇలా చెప్పుకుంటూపోతుంటే లెక్కలేనన్ని పేర్లు బయటకు వచ్చాయి. మొత్తం వెయ్యి పేజీల్లో కేవలం 40 పత్రాలు మాత్రమే బయటకు వచ్చాయి. మరో 250 పత్రాలుకూడా వెలుగులోకి వస్తాయని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే ఇప్పుడు అమెరికా సెలబ్రిటీలకు ఎప్‌స్టీన్ కంటిలో నలుసుగా మారాడని చెప్పాలి. ఏ నిమిషంలో ఏపత్రం విడుదలవుతుందో? ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయోనన్న ఆదుర్దా, ఆందోళన పెరిగిపోయింది. స్వతహాగా మిలియనీర్ అయిన జెఫ్రీ సెలబ్రిటీలతో పరిచయాలు పెంచుకునేందుకు ఇలా పిన్న వయసు బాలికలను ఎరవేసేవాడన్నది అమెరికాలో బహిరంగ రహస్యమే. తన వ్యాపార అవసరాల కోసం అయితేనేమి, వాణిజ్యపరంగా తన చిక్కులు పరిష్కరించుకోడానికి అయితేనేమీ ఈ దారిని ఎంచుకున్న ఎప్‌స్టీన్ చివరకు జైలులోనే తనువు చాలించాడు. చనిపోయాడని అక్కడితో ఆగని అమెరికా ప్రాసిక్యూటర్లు అతడి ప్రేయసిలను అదుపులోకి తీసుకుని విచారించడంతో మొత్తం భాగోతం బయటపడింది. ఎవరెవరికి ఎప్పుడు ఎక్కడ ఎలా పరిచయంచేసిందీ కూడా వారంతా పూసగుచ్చినట్లు వివరించారు. మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో ఎప్‌స్టీన్ నివాసంలోను,ట్రంప్‌తో హెలికాప్టర్ పయనంలోను తనను తాకరానిచోట తాకినట్లు బాధితురాళ్లు వెల్లడించారు. ఇక ఎప్‌స్టీన్ అయితే మ్యాక్స్‌వెల్ ద్వారా తనవద్దకు వచ్చిన పిన్నవయసు బాలికలను తన నివాసాల్లోనే అత్యంత హేయకరంగా లైంగిక హింసకుపాల్పడేవాడని విచారణలో వెల్లడించడంతో ఎప్‌స్టీన్ గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి బాహ్య ప్రపంచానికి మరింత పెరిగింది. చనిపోయినా కూడా ఇప్పుడు ఎప్‌స్టీన్ రహస్యపత్రాలు అమెరికా అగ్ర నేతలను వెంటాడుతున్నాయి. ప్రధానంగా ఎన్నికల బరిలోకి దిగుతున్న మాజీఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పుడు ప్రధాన అడ్డంకిగా మారింది. ఇప్పటికే ట్రంప్‌పై ఎన్నికల్లో పోటీచేయకుండా వేటుపడింది. సుప్రీంలో విచారణ జరుగుతున్న ఈపెండింగ్ అప్పీలు తీర్పు వెలువడే లోపే ఇప్పుడు ఎప్‌స్టీన్ రూపంలో మరోముప్పు ట్రంప్‌ను వెంటాడుతోంది. రాజకీయ నేతల్లో ఇద్దరు మాత్రమే కాకుండా మరికొందరి పేర్లు కూడా ఉన్నాయి. అయితే వీటన్నింటినీ బ్లాక్ చేసామని, ముందు లైంగికంగా వేధింపులకు గురయిన బాధితులను గుర్తించాల్సి ఉన్నందున ఆపేర్లు బయటికి వెల్లడించడానికి వీల్లేదని జడ్జి ప్రకటించారు. మిగిలిన పత్రాలు అలాగే మిగిలి ఉన్న సెలబ్రిటీల పేర్లను ఎప్పుడు విడుదలచేయాలన్న దానికి న్యాయమూర్తిప్రత్యేక టార్గెట్ అంటూ ఏది విధించలేదు.కానీ రానున్న కొద్దిరోజుల్లోనే ఈ రహస్యపత్రాలు మరికొన్ని విడుదలవుతాయన్న వార్తలు ఇప్పుడు అమెరికాలో హోరెత్తిపోతున్నాయి. ఇదేవిధంగా పలువురు కార్పొరేట్లు పేర్లుకూడా ఎప్‌స్టీన్ జాబితాలోఉన్నాయని తెలియడంతోనే ఇప్పుడు ఎప్‌స్టీన్ రహస్య పత్రాలు అమెరికాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

# నాణ్యతా ప్రమాణాలు లేని మందుల తయారీని అరికట్టలేమా?

బి.లలితానంద ప్రసాద్

మనిషికి మందులు ప్రాణావసరం. తయారీ దారులకు ఇవి కామధేనువులు.వాటి పాలిట కల్పతరువులు. వైద్యులు రోగులపాలిటి దైవస్వరూపాలు. ప్రజాస్వామ్య పాలనలో ప్రభుత్వాలు నియంత్రణలోని ప్రమాణాలు అన్నింటినీ నిర్దిష్టంగా, నెలకొల్పి పాటించాలి. అవి అన్ని విధాల సక్రమంగా అమలు పరిచినప్పుడే అక్కడి ప్రజలను రుగ్మతల పాలవకుండా కాపాడి ఆరోగ్యపరిరక్షణ ఇవ్వగలిగేది. ఈ పరస్పర అనుసంధాన ఆధారాలలో ఎక్కడ ఏ లింకు ఏ రూపంలో తెగినా అది మొత్తంవ్యవస్థనే కుప్పకూలుస్తుంది. తత్ఫలితంగా మహాభాగ్యం కావాల్సిన ఆరోగ్యమే మహాదౌర్భాగ్యంగా పరిణమిస్తుంది. ఈ దుష్ప్రభావం యావత్తు సమాజం మీద,వారి జీవన ప్రమాణాల మీద, ఉత్పాదకత మీద ప్రసరిస్తుంది. అంతిమంగా మొత్తం వ్యవస్థనే రుగ్మతలపాలుగావిస్తుంది. ఏ చికిత్సకు లొంగకుండా ముదిరిపోతుంది. ఇందుకు ప్రబల నిదర్శనం మనదేశంలో కొన్ని డ్రగ్స్‌సంబంధించిన వివరాలు ఎంతటి భయానకమో తెలుపుతున్నాయి. ఇండియా, ఖతార్, యూకేలకు చెందిన నూతన అధ్యయన బృందం ఇటీవల వారిపత్రాన్ని జర్నల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ ప్రాక్టీస్ 2023లో ప్రచురించారు. దీనిలోవారు మనదేశంలో అపరిమితంగా అనుమతులు లేని లేక నిషేధింపబడిన 'స్థిరమోతాదు మిశ్రమ్ణ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్' లేకఎఫ్‌డిసి) యాంటీ యబోటిక్స్ అమ్మకాలు జరగడం పట్ల ఆందోళన వెలిబుచ్చారు. వీరు ఆధారంగా తీసుకున్న ఫార్మాఎఫ్‌డిసి డేటా ప్రకారం 2020లో60.5శాతం ఎఫ్‌డిసి యాంటీ బయోటిక్స్(239 ఫార్ములేషన్) అనుమతులు లేనివి. మరో ప్రకారం 2020లో 60.5శాతం ఎఫ్‌డిసి యాంటీబయోటిక్స్ (239 ఫార్ములేషన్)అనుమతులు లేనివి.మరో 9.9శాతం (39 ఫార్ములేషన్) నిషేధింపబడినప్పటికి అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ విధంగా అనుమతులు లేని నిషేధింపబడిన వాటిలో అనేకం ప్రమాదకరమైన యాంటీ బయాటిక్స్ అధిక మోతాదులో యాంటీ బ్యాక్టీరియల్ మైక్రోబయోలన్ నిరోధకాలు(ఏఎంఆర్) ఉన్నాయి.ఈ ఎఫ్టీసీ అనేది ఒకటికి మించిన 'స్థిర మోతాదు మిశ్రమ్ణ వీటిని కొన్నిరకాల రుగ్మతల నివారణకు వైద్యంలో భాగంగా వినియోగిస్తుంటారు. ఈ మిశ్రమం ద్వారా రోగికి సత్ఫలితాలు వస్తాయని,దీని ప్రత్యేకత ఏకకాలంలో విభిన్న మందులకు బదులు అవన్నీ కలిపి ఉన్న ఒకే ఒకటి సరిపోతుందని, ఇదిఎయిడ్స్ లాంటి వ్యాధులు వైద్యంలో మంచి ఫలితాలు వచ్చినట్లు గత అనుభవాలు నిరూపిస్తున్నాయి.ఇది తీసుకోవడం ద్వారా తేలికగా మెరుగైన వైద్యం అందుతుంది. రోగాలకు అయితే దీనికి సంబంధించిన ఇతర పరిమితులు పరిగణిస్తే ఇది అంత సులువైనది ఏమీకాదు. అన్నిడ్రగ్స్ ఇతర వాటితో కలిపినప్పుడు సైడ్స్‌ఎఫెక్ట్స్‌పాటు అందులో ముఖ్య డ్రగ్స్‌ప్రభావాన్ని ఇతర వాటి కారణంగా వాటివాటి ప్రభావాలు దీనిపై పడతాయి. ప్రమాదకర ఫలితాలకు దారితీయొచ్చు. ఈ కారణంగా ఎఫ్‌డిసిలు శాస్త్రీయ నిర్ణీత అనుమతుల ప్రక్రియలో విశ్లేషణ సంక్లిష్టం అవుతుంది. ఫార్మా పరిశ్రమకు ప్రియమైనది ఈఎఫ్‌డిసి మనదేశంలో ఇందుకు కారణం. ఇక్కడగల బహుళ చట్టాల నుండి తేలిగ్గా తప్పించుకోవచ్చని. ప్రజారోగ్యం గురించి పట్టించుకోని పెడధోరణి వలన. ఈ ధరలో 'డిపిసిట్ణ మందుల ధరల నిర్దేశిక చట్రం దీని ద్వారానే మనదేశంలో మందుల ధరలు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఆయా డ్రగ్స్ విడివిడిగా అయితే ఈ డిపిసిఓ 'స్థిరడోస్ కాంబినేషన్ణ ఆనవాయితీగా దీని పరిధిలో లేదు. దీనితో ఫార్మారంగానికి ప్రభుత్వం నిర్దేశకాలు, నిర్ణయాలు తప్పించుకోవడానికి ఇదో రహదారి అయింది. అతి సులభంగా తప్పించుకునే మార్గం అయింది. ఈ అందివచ్చిన అవకాశాన్ని అద్భుతంగా మార్కెట్ అవకాశంగా మలుచుకుని ప్రజా ఆరోగ్య రక్షణ ప్రయోజనాలను గాలికి వదిలి మరి ఫార్మారంగం మార్కెట్ని ఎఫ్‌డిసిలతో నింపింది. వాటికి వైద్యపరంగా హేతుబద్ధత ఏమాత్రం లేనప్పటికీ ఉదాహరణకి యాంటీ ఇన్ఫమేటరీలలో విటమిన్స్‌కలపడం, యాంటీ హిస్తామైన్లో యాంటీ డయోరియల్ ఏజెంట్స్ కలపడం, పెన్సిలిన్లో సల్ఫోనామైన్స్ కలపడం,విటమిన్లోఎనాలజిసిక్స్ చేర్చడం లాంటివి అనేకం. ఇలాంటివి మరి ఏ ఇతర దేశం



లోనూ లేకుండటం మన ఫార్మారంగ ప్రత్యేకత.మరీమిక్కిలి పీడిత రోగుల పాలిటిశాపం. దీనివలన ఈ రంగానికిరెండు ప్రయోజనాలు ఉన్నాయి. మొదటిది వీటికి సంబంధించిన ఇండియాన్ ఫార్మాకోఫియా ప్రకారం వీటికి ప్రమాణాలు లేవు.తయారీలోనూ నాణ్యత ప్రమాణాలు పాటించనవసరం లేదు.ఎప్పుడైతే ప్రమాణాల నిర్దేశిత మార్గదర్శకం చట్టం ప్రకారం లేదో ఇక అవి వాటి పరిధిలోకి రానేరావు.నాణ్యత ప్రమాణమే లేనప్పుడు దాని పరిధిలోకి రావటం ఉండదు. దానితో ఏంజరిగినా ఎంత జరిగినా విచారణకు ఆస్కారం ఉండదు. డ్రగ్స్‌అండ్ కాస్మెటిక్స్‌యాక్ట్ 1940 ఉన్నప్పటికీ. మహా అయితే మార్కెట్లో శాంపిల్స్‌తీస్తే వాటిని నాణ్యత పరీక్షలకొరకు తిరిగి తయారీ దారులకు పరీక్ష నిమిత్తం పంపుతారు.ఏటా వారి ఉత్పత్తులకు వాళ్లేతయారీ, పంపిణీ, శాంపిల్స్‌టెస్టింగ్‌లు, ప్రమాణాలు అన్నింటికి వారే సర్వఅధికారులు. ఈ ఎఫ్‌డిసిల వలన మరో ఉపయోగం ధరల రూపంలో ఉంటుంది. అవి వారి ఇష్టానుసారం నిర్ణయించుకోవచ్చు. మచ్చుకి ఒక 30 ఫార్మా కంపెనీలలో ఒకే ఎఫ్‌డిసి ఏసిత్రోమైసిన్ తయారీ దారులు ఉంటే వారంతా పరస్పర పోటీపడతారు. పరస్పర పోటీలో ఒకరికి మించి ఒకరు ధరలుతగ్గించవచ్చు.తద్వారామార్కెట్లో అధికవాటా కొరకు ప్రయత్నిస్తారు. వారి పోటీ కొనుగోలుదారుకు ప్రయోజనకరం అవుతుంది.అదే జిరతోమైసిన్ని మరో డ్రగ్స్ కలిపితే సుఫిక్సిమ్ తోటి ఎఫ్‌డిసి చేస్తే దీనికి వారు ప్రత్యేక,విశిష్టమైన డ్రగ్గా, ఇది ప్రత్యేక అవసరాలు తీర్చుతుంది. అనేసాకుతో అదనంగా ఛార్జ్ చేయొచ్చు. వీరిని మరొకరు అనుసరించవచ్చు. అప్పుడు వారు మరో కొత్త మిశ్రమాలను అన్వేషిస్తారు. అంతిమంగా అందరూ కలిసి అనారోగ్య పీడితులను అదనంగా వైద్యపీడితులుగానుమార్చి పీక్కుతింటారు. విస్తృత ప్రజాఆరోగ్య పరిరక్షణకుఉద్దేశించిన ఆయా నియంత్రణలు, చట్టాలు వాటి పరిధినుండి సులభంగా తప్పించుకునే వీటిని ఏమీ చేయలేనప్పుడు వీటి ఆస్తిత్వానికి అర్థం ఏమిటి? యావత్తు ప్రజల ఆరోగ్యాన్ని, ఆర్థికాన్ని వారి దయాదాక్షిణ్యాలకు వదిలేయడమేనా? ఈ నకిలీ లేక కుహనా మందులకు సామాన్యులు అంతా ఎల్లకాలం అనంత మూల్యం చెల్లించవలసిందేనా? ఘనత వహించిన కొందరు డాక్టర్లు ప్రమేయం లేకుండానే ఇలాంటివన్నీ జరుగుతున్నాయి.వారు ఏ కారణంగా నైతేనేమి ప్రిస్క్రిప్షన్ రాస్తేనేగా, అందుకు సంసిద్ధం అయితేనేగా అమ్మకం దారులు అమ్మేది తయారీదారులు తయారు చేసేది.అయితే డాక్టర్లు అందరికీ నిజానికి వీటి వెనుక ఉన్న చిదంబర రహస్యం తెలియకపోవచ్చు. డ్రగ్స్‌మార్కెట్లోకి వచ్చిందంటే అవి అన్ని రకాల నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ నియంత్రణల మేరకేనని,వాటి అనంతరమేనని వారినిభావిస్తూ ఉండొచ్చు.అందువల్ల కేవలం డాక్టర్లని ఇందులో తప్పు పట్టరాదు. అయితే ఎవరి నిజాయితీకైనా వారిఅంతరాత్మే అసలుసాక్షి. ఈభాగోతం అంతా ప్రభుత్వందృష్టిలో లేకపోలేదు. దీనిపై 1978 లోనే మొదటిప్రభుత్వ అధ్యయన కమిటీ అధ్యయంచేసింది. ఈసమస్య ఉన్నట్లు అంగీకరించింది.వలస కాలపు చట్టమైన డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్‌యాక్ట్ 1940 ప్రకారంకేంద్ర ప్రభుత్వానికి డ్రగ్స్‌భద్రత, నాణ్యతకు సంబంధించి ఇండియాలో అమ్మకాలపై ఎలాంటి నియంత్రణలోలేదు. దీనిఅర్థం స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్ అధీనంలో ఆయారాష్ట్రాల్లో డ్రగ్స్ తయారీ లైసెన్స్,నాణ్యతప్రమాణాలు వగైరాలు ఉండేవని.ఈకారణంగా కేంద్ర ప్రభుత్వం చేయాల్సింది అనుకున్నా అమ్మకాల నిషేధంలో చేయగలిగింది ఏమీలేదు. అయితే 1982లో మన పార్లమెంటు చట్టంచేసింది.దీనిలో కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు సంక్రమించాయి. అవి రోగనివారణలో న్యాయబద్ధంగా లేకుంటే వాటి తయారీని బహిష్కరించాలనేది. అనంతరం 1988లో కేంద్రప్రభుత్వం తన రూల్స్ని సవరించింది. నూతన డ్రగ్స్‌తయారీలో కావలసిన, ఉండాల్సిన అవసరం షరతులు విధించింది. దీని పరిధిలోకి ఎఫ్‌డిసిలను తెచ్చింది. భద్రతకు సంబంధించిన ఆధారాలు, డ్రగ్స్‌లోని మూలకాల పనితీరులాంటి వివరాలన్న 'డ్రగ్స్‌కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియ్జా కి సమర్పించాలి.ఆయనే 'సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ అధిపతి. దీని ప్రకారం స్టేట్‌డ్రగ్ కంట్రోలర్స్‌కొత్త డ్రగ్స్‌తయారీ లైసెన్సు ఇవ్వరాదు. అవి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా వారి భద్రత, ఎఫికేసి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్‌ఇండియా ప్రమాణాల అనుమతి లేకుండా ఈ అంశాల పట్ల చట్టం ఇంతస్పష్టంగా ఉన్నప్పటికీ డ్రగ్స్ కంట్రోలర్స్ వీటిని అత్యంత సులువుగా విస్మరించటం, తయారీ లైసెన్సులు డ్రగ్‌కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా అనుమతి పొందని వాటికి సాంకేతికంగా విచారించవచ్చు.

# 17 బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ




**న్యూఢిల్లీ, జనవరి6:** 2023లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకంగా 17 బ్యాంకుల లైసెన్స్ క్యాన్సిల్ చేసింది. గతం 9 సంవత్సరాల కాలంలో ఒకే ఏడాది ఇన్ని బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం ఇదే మొదటిసారి. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు..బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ కింద రూల్స్ అతిక్రమించిన బ్యాంకుల లైసెన్సులను ఆర్‌బీఐ క్యాన్సిల్ చేసింది. ఇందులో లక్నో అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్, శంకర్రావు పూజారి నూతన నగరి సహకారి బ్యాంక్ లిమిటెడ్, శ్రీ శారదా మహిళాకో-ఆపరేటివ్ బ్యాంక్, హరిహరేశ్వర్ సహకార బ్యాంక్ మొదలైనవి ఉన్నాయి.ఆర్‌బీఐ లైసెన్స్ క్యాన్సిల్ చేసిన 17 బ్యాంకులలో 6 అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకులే ఉండటం గమనార్హం. ఈ బ్యాంకుల గ్రామీణ బ్యాంకుల కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ, పని తీరు విషయంలో అంత ఆశాజనకంగా లేకపోవడం వల్ల ఆర్‌బీఐ లైసెన్స్ రద్దు చేసింది.2022లో 12 సహ కార బ్యాంకులు లైసెన్స్ క్యాన్సిల్ చేసిన ఆర్‌బిఐ, 2023లో 17 బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసింది. 2014 తర్వాత మొత్తం సహకార బ్యాంకులు కనుమరుగైనట్లు సమాచారం. ఇందులో అర్బన్,రూరల్ బ్యాంకులు రెండూ ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే బ్యాంకుల పనితీరు సరిగ్గా లేకపోతే ఆ బ్యాంకుల కాలంలో కలిసి పోతాయని తెలుస్తోంది. ఆర్‌బీఐ బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు గత ఏడాది లెక్కకు మించిన బ్యాంకులకు భారీ జరిమానాలు కూడా విధించింది. ఇందులో కేవలం ప్రైవేటు బ్యాంకులు మాత్రమే కాకుండా, ప్రభుత్వబ్యాంకులు ఉన్నాయి.ఇవన్నీ చూస్తుంటే నియమాలు అతిక్రమించిన ఏ బ్యాంకుకైనా పనిష్మెంట్ తప్పదని స్పష్టంగా తెలుస్తోంది. ప్రజలు తమ వద్ద ఉన్న డబ్బు చిన్న బ్యాంకుల్లో కాకుండా పెద్ద బ్యాంకుల్లో దాచుకుంటే ఎటువంటి సమస్య ఉండదు. చిన్న బ్యాంకుల్లో ఎక్కువ మొత్తం దాచుకుంటే, అలాంటి బ్యాంకుల పనితీరు సరిగ్గా లేనప్పుడు ఆర్‌బీఐ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తే.. ఆ భారం సదరు వినియోగదారుడు కూడా భరించాల్సి ఉంటుంది.



## కొద్దిగంటల్లో ఎన్నికలు..
# పోలింగ్ కేంద్రాలు, స్కూళ్లకు నిప్పు

**ఢాకా, జనవరి 6:** పోలింగ్ సమయం దగ్గర పడుతున్న తరుణంలో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఐదు ప్రాథమిక పాఠశాలలు, పలు పోలింగ్ కేంద్రాలకు నిప్పంటించారు. ఆదివారం జనవరి 7 దేశవ్యాప్తంగా జరగనున్న ఎన్నికలకు అంతరాయం కలిగించే లక్ష్యంతోనే ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా శివారులోఉన్న గాజీపుర్‌లో చోటు చేసుకున్న ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 'మేం పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేశాం. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉన్నాం' అని తెలిపారు. శుక్రవారం కొందరు దుండగులు రైలుకు నిప్పు పెట్టిన ఘటన వెలుగులోకివచ్చింది. దానివల్ల నలుగురు ప్రాణాలు కోల్పోయారు. గత డిసెంబరు లోనూ బంగ్లాదేశ్‌లో రైలుకు దుండగులు నిప్పు పెట్టిన విషయం విదితమే. ఆపద్ధర్మ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని 'బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ' (బిఎన్‌పి) డిమాండ్ చేయగా షేక్ హాసీనా ప్రభుత్వం దాన్ని తిరస్కరించింది. దీంతో పార్లమెంట్ ఎన్నికలను బిఎన్‌పి బహిష్కరించింది. ఈక్రమంలో ప్రస్తుత ప్రధాని షేక్‌హాసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ వరుసగా నాలుగోసారి విజయం సాధించడం లాంఛనమేననిసర్వేలు చెబుతున్నాయి.



# జమిలి ఎన్నికలపై సూచనలివ్వండి
## కోవింద్ కమిటీ ఆహ్వానం

**న్యూఢిల్లీ, జనవరి 6:** 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'పై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ కమిటీ చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రజల నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానించింది. దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేలా ప్రస్తుతం ఉన్న చట్టపరమైన అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో తగిన మార్పులను సూచించాలని కోవింద్ కమిటీ తాజాగా ఓ ప్రకటనలో కోరింది. జనవరి 15లోగా ప్రజలు తమ సలహాలు ఇవ్వొచ్చని వెల్లడించింది. ఈ సూచనలను కమిటీ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని తెలిపింది. ఒకే దేశం- ఒకే ఎన్నిక కోసం గతేడాది సెప్టెంబరులో ఈ కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది.

# షెల్టర్ హోం నుంచి 26 మంది బాలికల అదృశ్యం!



**భోపాల్, జనవరి 6:** మధ్యప్రదేశ్‌లో షాకింగ్‌ఘటనచోటుచేసుకుంది. భోపాల్‌లో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న షెల్టర్ హోమ్ నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారు. భోపాల్ శివారు ప్రాంతంలో అంచల్ బాలికల హాస్టల్ నిర్వహిస్తున్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) చైర్మన్ ప్రియాంక్ కనుంగో.. ఈ చిల్డ్రన్స్ హోమ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అయితే రిజిస్టర్‌ను తనిఖీ చేయగా.. అందులో 68 మంది బాలికల ఎంట్రీలు ఉండగా.. 26 మంది గల్లంతయినట్లు గుర్తించారు. అదృశ్యమైన వారిలో గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని సెహోర్, రైసెస్, చింద్వారా, బాలాఘాట్ ప్రాంతాలకు చెందిన బాలికలు ఉన్నారు.

అదృశ్యమైన బాలికల గురించి షెల్టర్ హోమ్ డైరెక్టర్ అనిల్ మాథ్యూను ప్రశ్నించగా.. ఆయన పొంతనలేని సమాధానాలు చెప్పాడు. అనుమానం వచ్చిన అధికారి.. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో బాలికల హాస్టల్‌లో అనేక అవకతవకలు వెలుగులోకివచ్చాయి. అసలు షెల్టర్‌హోంను అక్రమంగా నిర్వహిస్తున్నట్లు తేలింది. వీధుల్లో ఒంటరిగా కనిపించిన పిల్లలను ఒకచోట చేర్చి, ఎలాంటి లైసెన్స్ లేకుండా ఓమిషనరీ (మతగురువు) ఈ షెల్టర్ హోమ్‌ను నడుపుతున్నట్లు కనుంగో ట్వీట్‌చేశారు. రక్షించిన పిల్లలకు రహస్యంగా క్రైస్తవ మతాన్ని ఆచరించేలా చేశారని ఆరోపించారు. ఈ హాస్టల్‌లో ఎక్కువమంది అమ్మాయిలు ఆరు నుంచి 18 యేళ్ల వారేనని.. వీరిలో అధికంగా హిందువులో ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ విషయంగురించి తెలుసుకున్న గవర్నర్.. దీనిపై దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి నోటీసులు పంపినట్లు తెలిపారు. ఇక షెల్టర్ హోంలోని మిగతా పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పజెప్పారు.

# ఆ ఒక్కమాట అన్నందుకు గొంతులో పొడిచాడు!

**లక్నో, జనవరి 6:** ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతి (25)ని కత్తితో మెడపై పొడిచాడు ఆమె బంధువు. ఇందుకు కారణం ఆయన ప్రపోజల్‌కు ఆమె అంగీకరించకపోవడమే. మరి ఇంతకీ ఆ కీచకుడి ప్రపోజల్ ఏమిటి? ఆమె ఏం అన్నది? అతను ఎందుకు పొడిచాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బందా జిల్లాలోని కొత్వాలీ పోలీసు స్టేషన్ పరిధిలోని డిఎం కాలనీలో యువతి తన మేనమామ ఇంట్లో ఉంటూ చదువుకుంటోంది. ఆమె మామ కుమారుడు ప్రకాశ్(26) కూడా ఆమెతో కలిసి ఒకే కాలేజీలో న్యాయ విద్య చదువుతున్నాడు. అయితే, శుక్రవారం సాయంత్రం పర్సనల్‌గా మాట్లాడాలంటూ ప్రకాశ్ ఆమెను బయటకు తీసుకెళ్లాడు. అప్పుడే తన మనసులోని మాటను బయటపెట్టాడు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్లు ఆమెకు తన అభిప్రాయాన్ని చెప్పాడు. అయితే, సదరు యువతి అతనితో పెళ్లికి నిరాకరించింది. ఈ పెళ్లి తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పింది. అప్పటికే ప్లాన్ ప్రకారం తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతి మెడపై బలంగా నరికాడు. గొంతులో పొడిచాడు. తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.

ఈ ఘటనలో యువతి తీవ్రంగా గాయపడింది. తీవ్రరక్తపు మడుగులో కొట్టుమిట్లాడుతున్న యువతిని స్థానికులు గుర్తించి, ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే యువతి పరిస్థితి విషమంగా ఉందని వారు వెల్లడించారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ప్రకాశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు బందా ఎఎస్పీ లక్ష్మినివాస్ మిశ్రాతెలిపారు. వివాహ ప్రతిపాదనను తిరస్కరించినందుకే యవతిపై ప్రకాశ్ దాడి చేసినట్లు ప్రాథమిక తేలిందని ఆయన అన్నారు. అయితే నిందితుడు దొరికితే మరింత సమాచారం బయటకొచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు.




## గగనతలంలో ఊడిన డోర్..
# విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**పోర్ట్‌లాండ్, జనవరి 6:** గగనతలంలో ఓ విమానానికి అత్యవసర పరిస్థితి ఏర్పడింది. టేకాఫ్ అయిన వెంటనే బోయింగ్ విమానం డోర్ ఊడింది.దాంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటనతో సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. అలస్కా ఎయిర్‌లైన్స్ కుచెందిన విమానం అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన సమయంలో 16వేల అడుగుల ఎత్తులో ఈ ప్రమాదం జరిగింది. 'ఎస్1282 విమానం పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియో బయలుదేరిన కొద్దిసేపటికే సమస్య తలెత్తింది. దాంతో విమానాన్ని వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశాం. ఆ సమయంలో విమానంలో 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనకుగల కారణాలపై దర్యాప్తు చేస్తున్నాం'అని అలస్కా ఎయిర్‌లైన్స్ ఎక్స్‌లో పోస్టుపెట్టింది. దీనిపై యుఎస్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్‌కూడా దర్యాప్తు ప్రారంభించింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఊడిన డోర్ పక్కనే ప్రయాణికుల సీట్లు ఉన్నాయి. కొందరి ఫోన్లు బయటకు ఎగిరి పడ్డాయి.

# మళ్లీ ఆగిన ట్రూడో విమానం

**ఒట్టావో, జనవరి 6:** కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోను తన అధికారిక విమానం మరోసారి ఇబ్బందిపెట్టింది. జమైకా పర్యటనలో ఉండగా దీనిలో సాంకేతిక సమస్య ఎదురైంది. దీంతో ప్రధాని స్వదేశానికి తిరిగొచ్చేందుకు వీలుగా మరో విమానాన్ని పంపించినట్లు కెనడా తాజాగా వెల్లడించింది. ప్రధాని ట్రూడో ఇటీవల కుటుంబంతో కలిసి వెకేషన్ నిమిత్తం జమైకాకు వెళ్లారు. జనవరి 2వ తేదీన ఆయన అధికారిక విమానంలో సాధారణ తనిఖీలు చేస్తుండగా సాంకేతిక లోపాన్ని గుర్తించారు. ఈ సమస్యతో విమానం పనిచేయదని గుర్తించిన భద్రతా సిబ్బంది, స్వదేశంలోని ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఆ మరుసటిరోజు మరో విమానంలో సాంకేతిక నిర్వహణ బృందాన్ని జమైకాకు పంపించినట్లు కెనడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేషనల్ డిఫెన్స్ అధికార ప్రతినిధి వెల్లడించారు.




వారు మరమ్మతులు చేసిన అనం తరం జనవరి 4న ట్రూడో తన అధికారిక విమా నంలో కెనడాకు చేరుకున్నట్లు ఆ ప్రతినిధి తెలి పారు. ప్రధాని ప్రయాణించిన రాయల్ కెనడియన్ ఎయిర్‌ఫోర్స్ సిసి-144 ఛాలెంజర్స్ విమానాన్ని 2020లో కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా సాంకేతిక సమస్య ఎదురవడం నాలుగు నెలల్లో ఇది రెండోసారి. గతేడాది సెప్టెంబర్ జి20 సదస్సు నిమిత్తం భారత్‌కు వచ్చిన సమయంలోనూ ఆయన విమానం నిలిచిపోయిన విషయం విదితమే. దీంతో సదస్సు ముగిసినా ఆయన ఢిల్లీలోనే ఉండాల్సి వచ్చింది. చివరకు రెండు రోజుల తర్వాత ఆయన కెనడాకు తిరుగుపయనమయ్యారు. అయితే కెనడా అధికారిక విమానాలు ఆ దేశ ప్రధానిని ఇబ్బంది పెట్టడం ఇదే తొలిసారి కాదు. 2016లో బెల్జియం బయల్దేరిన విమానం సాంకేతిక సమస్యతో తిరిగి కెనడాకే రావాల్సి వచ్చింది. 2019 అక్టోబరులో గోడను పొరపాటున ఢీకొట్టడంతో విమానం ముక్కుభాగం దెబ్బతిన్నది.




# రాహుల్ యాత్ర లోగో, స్లోగన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ,జనవరి 6:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తరహాలో మరో యాత్ర చేపడతారని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే శనివారం రాహుల్ గాంధీ చేపట్టే యాత్ర 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా నామకరణం చేస్తూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.భారత్ జోడో యాత్ర లోగో, స్లోగన్‌ను ఖర్గే ఆవిష్కరించారు.ఈ యాత్రకు 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా నామకరణం చేసి.. 'న్యాయం అందేవరకు' అనే స్లోగన్ పెట్టినట్లు తెలిపారు. ఇక.. ఈ జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ చేపట్టే భారత్ జోడో న్యాయ యాత్ర' మణిపూర్‌లోని ఇంఫాల్ నుంచి మహారాష్ట్రలోని ముంబై వరకు బస్సు యాత్ర కొనసాగనుంది.

## ఐలాండ్‌కు వెళ్లొచ్చిన రెండేళ్ల తర్వాత
# టాప్ మోడల్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, జనవరి 6:** మరోసారి తెరపైకి వచ్చిన అమెరికా హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణంలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రముఖ ఫైనాన్షియల్ జెఫ్రీ ఎప్‌స్టీన్ విమానంలో అతడి పామ్ బీచ్ బంగ్లాకు వెళ్లిన టాప్ మెడల్, రెండేళ్ల తర్వాత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసుకు సంబంధించిన రహస్య పత్రాల ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రష్యాకు చెందిన రుస్లానా కొర్షునోవా 2008లో న్యూయార్క్‌లోని విలాసవంతమైన భవనం తొమ్మిదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. దానికి ముందు సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఆమె ఎప్‌స్టీన్‌కు చెందిన 'లోలితా ఎక్స్‌ప్రెస్' విమానంలో అతడితో పాటు ప్రయాణించింది.

వర్జిన్ ఐలాండ్స్‌లోని ప్రైవేట్ ఐలాండ్‌కు వెళ్లింది. పేద, మధ్య తరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశగా చూపించి, ఆ ఐలాండ్‌కు పిలిపించి ఎప్‌స్టీన్ అఘాయిత్యాలకు పాల్పడేవాడు. ఫ్లైట్ లాగ్‌బుక్ వివరాల ప్రకారం, కొర్షునోవా పలు ప్రముఖ బ్రాండ్‌లకు మోడల్‌గా వ్యవహరించారు. విమానంలో వెళ్లిన సమయంలో ఆమె వయస్సు 18 సంవత్సరాలే. ఎప్‌స్టీన్ అరెస్టు కావడానికి కొన్ని వారాల ముందు వారిద్దరు కలిసి ప్రయాణించారు. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత ఏం జరిగిందనేది మాత్రం తెలియరాలేదు. అప్పట్లో రుస్లానా అందానికి ఎంతోమంది ఫిదా అయ్యేవారు. ఆమె మోడలింగ్ రంగాన్ని ఏలుతుందని అంతా భావించారు.

కానీ 20 యేళ్ల వయసులో ఆమె అనూహ్య మరణం అందరిని షాక్‌కు గురిచేసింది. చనిపోవడానికి కొద్ది రోజుల ముందు నుంచి భారీగా బరువు తగ్గిందని ఆమె మాజీ ప్రేమికుడు వెల్లడించాడు. ఆమె లవ్‌లైఫ్‌లో సమస్యలు ఉన్నాయని, కుటుంబాన్ని మిస్ అవుతున్నానని వాపోయేదని మృతి తర్వాత పలు కథనాలు వెలువడ్డాయి.



# విమాన ప్రమాదంలో ఇద్దరు కుమార్తెలు సహా హాలీవుడ్ నటుడి మృతి

**లాస్‌ఏంజిల్స్, జనవరి 6:** విమాన ప్రమాదంలో హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ దుర్మరణం పాలయ్యారు. ఆయనతో పాటు ఇద్దరు కుమార్తెలు ప్రాణాలు కోల్పోయారు. వారు ప్రయాణిస్తోన్న చిన్నపాటి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కరీబియన్ సముద్రంలో కూలిపోయింది. తీర రక్షణ దళం ఘటనా స్థలం నుంచి వీరి ముగ్గురితో పాటు పైలట్ మృతదేహాన్ని వెలికితీసింది. జర్మనీలో జన్మించిన క్రిస్టియన్ ఒలివర్ వయసు 51 సంవత్సరాలు.

ఇద్దరు కుమార్తెలు అన్నిక్ (12) మదితా (10)తో కలిసి ఆయన ప్రైవేట్ విమానంలో బెక్వియా నుంచి సెయింట్ లూసియాకు వెళుతోన్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒలివర్ హాలీవుడ్‌తో పాటు జర్మనీలో పలు టివి సిరీస్‌ల్లో నటించారు. కోబ్రా 11 సిరీస్‌తో మంచి పేరు సొంతం చేసుకున్నారు. ది గడ్ జర్మన్, స్పీడ్ రేసర్ సహా మొత్తం 60 సినిమాల్లో ప్రేక్షకులను అలరించారు.

## స్వాతి మలివాల్ రాజీనామాకు
# ఢిల్లీ సిఎం ఆమోదం



**న్యూఢిల్లీ, జనవరి 6:** డిసిడబ్ల్యు చీఫ్ స్వాతి మలివాల్ రాజీనామాను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం ఆమోదించారు. దానిని వెంటనే లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదానికి ఆయన పంపారు. ఢిల్లీ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా మలివాల్ ఉన్నారు. రాజ్యసభకు తన నామినేషన్ పత్రాన్ని సోమవారం ఆమె సమర్పించనున్నారు. స్వాతిమలివాల్‌ను రాజ్యసభకు 'ఆప్' నామినేట్ చేయగా, సంజయ్‌సింగ్, నారాయణ్‌దాస్ గుప్తాలను రెండోసారి నామినేట్ చేసింది. కేజ్రీవాల్ అధ్యక్షతన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) ముగ్గురి నామినేషన్లను శుక్రవారం ప్రకటించింది. సంజయ్‌సింగ్, సుశీల్‌కుమార్ గుప్తా, నారాయణ్‌దాస్ గుప్తాల ఆరేళ్ల పదవీకాలం ఈ నెల 27తో ముగియనుంది. ఆప్ హర్యానా విభాగం అధ్యక్షుడుగా ఉన్న సుశీల్‌కుమార్ స్థానంలో మలివాల్‌కు ఈసారి రాజ్యసభ అభ్యర్థిగా 'ఆప్' అవకావం ఇచ్చింది. ఈ మూడు రాజ్యసభ స్థానాలు భర్తీకి ఎన్నికలు అనివార్యమైతే ఈ నెల 19న నిర్వహిస్తారు. నామినేషన్ల దాఖలు గడువు ఈ నెల 9తో ముగుస్తుంది. 10న నామినేషన్ల పరిశీలన, 12న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు బలం ఉండగా, బిజెపికి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

## రూ.2000 నోట్లపై
# మళ్లీ ఆర్‌బిఐ కీలక నిర్ణయం!

**న్యూఢిల్లీ, జనవరి 6 :** గతేడాది మేలో రద్దు చేసిన రూ.2000నోట్లకు సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. విలువైన రూ.2000 నోట్ల మార్పిడి కోసం పౌరులకు మరో అవకాశం కల్పించింది. దేశంలోని ఆర్‌బిఐ కార్యాలయాలు, పోస్టాఫీసుల వద్ద పెద్దనోట్లను మార్చుకోవచ్చని తెలిపింది. అయితే ఇందుకు గడువును మాత్రం నిర్ణయించలేదని తెలిపింది. అయితే ఇందుకు గడువును మాత్రం నిర్ణయించలేదని తెలిసింది. అయితే రూ.2000 నోట్లు మార్చుకునే పౌరులు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో లభిస్తున్న దరఖాస్తు ఫామ్ నింపి పోస్టాఫీసు ద్వారా ఆర్‌బిఐకి పంపవచ్చని రిజర్వ్ బ్యాంక్ చెప్పింది. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా గతేడాది మే నెలలో రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు భారతీయ సెంట్రల్ బ్యాంక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా ప్రజలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న అప్లికేషన్ ఫారమ్‌ను పూర్తిచేయాలి. ఆ తర్వాత దగ్గర్లోని ఏదైనా స్థానిక పోస్టాఫీసు నుంచి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు పంపాలి. ఎఫ్ఎక్యూలో సమాచారంప్రకారం స్థానిక పోస్టాఫీసు నుంచి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ఇష్యూఆఫీసులకు పంపాలి. ఎఫ్ఎక్యూలో సమాచారం ప్రకారం ఒక వ్యక్తి పోస్టాఫీసు బేస్డ్ ఫెసిలిటీతో పాటు 19 ఇష్యూ కార్యాలయాల్లో ఒకేసారి రూ.20,000 వరకు నోట్లను మార్చుకోవచ్చు.

# రూ.100 కోట్ల విలువైన గ్యాంగ్‌స్టర్ గాళ్‌ఫ్రెండ్ బంగ్లా సీజ్

**న్యూఢిల్లీ, జనవరి 6:** స్క్రాప్ మెటల్ మాఫియా, గ్యాంగ్‌స్టర్ రవికానా ఆయన గ్యాంగ్‌కు సంబంధించిన రూ.200 కోట్ల విలువైన ఆస్తులను నోయిడా పోలీసులు సీజ్ చేశారు. అలాగే, సౌత్ ఢిల్లీలోని రవికానా గాళ్‌ఫ్రెండ్ కాజల్ ఝా బంగ్లాపై దాడి చేసి సీజ్ చేశారు. 100 కోట్ల రూపాయల విలువైన ఈబంగ్లాను ఆమెకు బహుమతిగా ఇచ్చాడు. ఉద్యోగం కోసం రవికానా వద్దకు వచ్చిన కాజల్ ఝా ఆతర్వాత ఆగ్యాంగ్‌లో చేరి ముఖ్యమైన సభ్యురాలిగా మారింది.ఈ క్రమంలో తనకు గాళ్‌ఫ్రెండ్‌గా మారిన కాజల్‌కు సౌత్‌ఢిల్లీలోరూ.100 కోట్ల విలువైన బంగళాను గిఫ్ట్‌గా ఇచ్చాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 774
## ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 774 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,17, 378కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,79,804మంది కోలుకోగా 4,187 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33, 387కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

# కర్ణాటకలో విస్తరిస్తున్న కరోనా వైరస్
## 1800 యాక్టివ్ కేసులు

**బెంగళూరు,జనవరి 6,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరోనా వైరస్ నానాటికి వ్యాపిస్తోంది. శనివారం ఒక్కరోజునే 300 కేసులు కరోనాగా నిర్ధారణ అయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ 8500మందికి కరోనా వైద్యపరీక్షలు జరపగా 300మందికి వ్యాధిపీడితులని తేలింది.ఒక్క బెంగళూరులోనే 197మందికి కరోనా సోకింది. ఇదికాకుండా రాష్ట్రంలో జెఎన్.1 వైరస్ బారిన పడిన కేసుల సంఖ్య 200కు చేరుకుంది.రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రకటించిన అంకె సంఖ్యల ప్రకారం నిత్యం 150నుంచి 200కేసులు కరోనా బాదితులుగా గుర్తిస్తున్నారు.ముందుముందు పండగల సీజన్ కావటంతో రద్దీ ప్రాంతాల్లో బిబిఎంపి మార్షల్స్ కరోనావ్యాధి గురించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ప్రజలను సెన్సిటైజ్ చేయనున్నారు.నగరంలో సోమవారం నుంచి జెఎన్.1 బూస్టర్ డోస్‌ను ఆరోగ్యశాఖ సిబ్బందికి ఆరోగ్య కార్యకర్తలకు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల వారికి సూదిమందుగా ఇవ్వనున్నట్లు బిబిఎంపి పాలికె కమిషనర్ ప్రకటించారు. 60సంవత్సరాలు పైబడిన వారికి ప్రాధాన్యత ఆధారంగా బూస్టర్ డోస్ సూదిమందును ఇస్తామని తెలిపారు.

SAT-VAARTHA_9x_SAT-VAARTHA.qxd 06-01-2024 11:01 PM Page 1

## ధవళేశ్వరం శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి దేవస్థానాన్ని దర్శించిన మంత్రి వేణుగోపాల కృష్ణ

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, జనవరి 5 ప్రభాతవార్త**

జిల్లా ఇంచార్జి మంత్రి , రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫి శాఖ మంత్రి శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ శనివారం ఉదయం రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం కొలువైవున్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి దేవస్థానాన్ని దర్శించి పూజాధి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ కు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేదమంత్రాలతో పూజాధి కార్యక్రమాలు నిర్వహించిస్వామివారి ఆశీర్వచనాలు అందచేసి, శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర ప్రజలందరూ సుఖ: సంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి రాష్ట్రం లో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శ వంతమైన పాలన అందిస్తున్నట్లు తెలిపారు. మంత్రి వెంట స్థానిక నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.






# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

07 ఆదివారం, జనవరి 2024




## తెలుగు భాష పై అభిమానం వ్యాప్తి అందరి బాధ్యత

- మిజోరాం గవర్నర్ హరిబాబు
- తెలుగు మమకార భాష కావాలి: వరప్రసాద్ రెడ్డి
- విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు,కవుల నుడికారాలతో హోరెత్తిన తెలుగు సభలు
- అమ్మ, నాన్నలపై గజల్ శ్రీనివాస్ పాటలు అదుర్స్..



7 లో



# వీరి వీరి గుమ్మడి పండు వీరిలో "ఎవరు"?

## - పిఠాపురం నియోజకవర్గం అభ్యర్థిత్వాలపై అంచనాలు

**పిఠాపురం, జనవరి 6, ప్రభాతవార్త :**

మరో మూడు నెలల్లో వచ్చే ఎన్నికలపై ఎక్కడ చూసినా ఎవరి నోట విన్న రాజకీయ అభిప్రాయ విశ్లేషణలు, అంచనాలు తో అప్పుడే ఎన్నికల వాతావరణ వచ్చేసిందన్నట్లుగా ఉంది. ఈసారి అభ్యర్థులలో గెలుపు ఎవరిదనేది దానిపైన కూడా రకరకాలుగా ప్రజల్లో విశ్లేషణలు, అభిప్రాయాలు అభ్యర్థుల ఆలోచనలకు భిన్నంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న పెండెం దొరబాబుకు సీటు దక్కే అవకాశం లేదని ఆయన స్థానంలో కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ పోటీ చేస్తారని సమాచారం కూడా బలంగా వినిపిస్తుంది. స్థానికంగా తెలుగుదేశం - జనసేన పొత్తులో జనసేన అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కి కేటాయిస్తారని ఊహాగానాలతో రాజకీయం మరింత జోరందుకుంది. ఒకవేళ వంగా గీత విశ్వనాథ పోటీ చేస్తే ఆవిడ గెలుపు ఖాయమా....? లేక జనసేన పొత్తులో సీటు కేటాయిస్తే మళ్లీ మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఇండిపెండెంట్గా పోటీ చేస్తారా.....? అలా పోటీ చేస్తే ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటుందనేది ప్రజల్లో వివిధ రకాల కథనాలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసే వ్యక్తిగా ఎస్విఎస్ఎన్ వర్మను అనడంలో ఏమాత్రం సందేహం లేదు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ను అప్పట్లో కాకినాడకు చెందిన పోతుల విశ్వంకు కేటాయించారు. దానితో వర్మ ఇండిపెండెంట్గా రంగంలో దిగారు. వైసిపి నుండి పెండెం దొరబాబు తో ముక్కోనపు పోటీలో వర్మ అధిక మెజార్టీలో విజయం సాధించారు. తదనంతరం వర్మ తాను నమ్ముకున్న తెలుగుదేశం పార్టీ గూటిలోకి వెళ్లారు. 2019 ఎన్నికల్లో వర్మ తెలుగుదేశం అభ్యర్థిగా, పెండెం దొరబాబు వైసిపి అభ్యర్థిగా,



మాకినీటి శేషు కుమారి జనసేన పార్టీ నుండి పోటీ చేయగా వైసిపి అభ్యర్థి పెండం దొరబాబు విజయం సాధించారు. అయితే ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాలు, రాజకీయ అంచనాలు వాడి వేడిగా సాగు తున్నాయి. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న పెండెం దొరబాబుకు ఎందుకు అధిష్టానం 2024 ఎన్నికలలో పోటీకి అవకాశం ఇవ్వడం లేదు. వంగా గీతను ఎందుకు ఎంపిక చేసారు.



మిగతా 7 లో

## ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థ మహోత్సవానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి-ఆర్డీవో ఎం.ముక్కంటి..

**అంబాజీపేట, జనవరి 6, ప్రభాతవార్త..**

ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థ మహోత్సవానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి సూచించారు.ఈ నెల16న సంక్రాంతి కనుమనాడు అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో నిర్వహించే ప్రభల తీర్థానికి సౌకర్యాలు ఏర్పాటుపై గంగులకుర్రు అగ్రహారం పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నాగపద్మలక్ష్మి అధ్యక్షతన ఏకాదశ రుద్రలు ఉత్సవ కమిటీ సభ్యులు, ట్రస్ట్ చైర్మన్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంను శనివారం నిర్వహించారు. తొలుతఆయా గ్రామాల నిర్వహకులు మాట్లాడుతూ ప్రభల తీర్థంలో మొబైల్ టాయిలెట్స్, త్రాగునీరు ఏర్పాటుచేసి,ట్రాఫిక్ ఆంక్షలు విధించాలని కోరారు.అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తీర్థంలో సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయాప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు, జంగిల్ క్లియరన్స్ తో పాటు ట్రాఫిక్ ను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగున్నర శతాబ్దాల చరిత్ర గలిగిన ఏకాదశ రుద్రులు ప్రభల మహోత్సవం దేశవ్యాప్తంగా ఎంతో గుర్తింపు కలిగిందని, కార్తీక మాసమున పురస్కరించుకుని ఏకాదశరుద్రులను దర్శించుకునేందుకు దూరప్రాంతాల నుండి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారని, సంక్రాంతి కనుమనాడు ఒకే చోట కొలువై ఉండే ఏకాదశరుద్రులను దర్శించుకునేందుకు వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ముక్కంటి సూచించారు.పారిశుద్ధ్య ఏర్పాట్లకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తికి ఆర్డీవో



సూచించారు.అలాగే భక్తులకు వాటర్ ఫ్యాకెట్స్ అందించేందుకు ఆయా పంచాయతీల నుండి నిధులు అందించాలని ఆర్ డబ్ల్యూఎస్ డీఈ పద్మనాభం కోరారు. భుజాల పైకెత్తుకుని తీర్థానికి తీసుకువచ్చే ప్రభలకు అడ్డువచ్చే విద్యుత్ తీగలను తొలగించాలని ఆయా కమిటీ నిర్వహకులు విద్యుత్ శాఖ డీఈ జి.అన్నవరంను కోరారు. అనంతరం తీర్థం జరిగే ప్రాంతాన్ని ఆర్డీవోతో పాటు వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పరిశీలించారు.ఈ సమావేశంలో డీఎల్డీవో ఎం.ప్రభాకర్, ఏపీడీ డి.రాంబాబు, డివిజనల్ వైద్యాధికారి సుమలత, ఆర్అండ్ బి. డీఈ రాజేంద్ర, ఎస్ఐ ఎ. చైతన్యకుమార్, ట్రస్ట్ చైర్మన్ జయంతి భాస్కరసుబ్రహ్మణ్యం, సర్పంచ్లు కాండ్రేగుల శ్రీనివాసరావు,దొంగ నాగేశ్వరరావు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకునే నేత జగన్ మంత్రి విశ్వరూప్

**జనవరి 06 (ప్రభాతవార్త) :**



పేద ప్రజానీకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మూడు వేల రూపాయల వరకు పెన్షన్ సొమ్ము పెంచుతూ అవ్వ తాతలకు అందించడం ఎంతో హర్షినీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ, మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయులతో కలిసి అల్లవరం మండలం అల్లవరం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 66 లక్షల 34 వేల మంది పెన్షన్ దారులు ఉన్నారని దేశంలో ఇంత పెద్ద మొత్తంలో లబ్ధిదారులకు ఫించను అందించే సౌలభ్యం ఎక్కడా లేదన్నారు. సభలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిలో మాట్లాడుతూ జగన్ మాట ఇస్తే అమలుచేసి తీరుతారన్నారు. ఇందుకు ఫించన్ల పెంపే ఓ ఉదాహరణ అన్నారు. అల్లవరం 2.53 కోట్ల విలువైన 8, 461 మందికి సంబంధించి చెక్కును మంత్రి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యిళ్ల శేషారావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపీడీవో కృష్ణమోహన్, అల్లవరం సర్పంచి బొమ్మి బాలవేణి, చెల్లుబోయిన శ్రీను, కొనుకు బాపూజి, మెరికల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**రావులపాలెం , జనవరి 6 ( ప్రభాతవార్త )**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఒక్కరోజు స్వామివారికి సుమారు రూ.23 లక్షల 78 వేల 900 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకొని గౌతమి గోదావరి నదిలో స్థానాలు ఆచరించి క్యూలైన్లలో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్ట రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ సిబ్బంది నారాయణ, రామానుజన్, అర్చకులు, కాంట్రాక్ట్ సిబ్బంది సేవా కార్యకర్తలు భక్తుల వసతులు, సౌకర్యాల కల్పనకు, అన్న ప్రసాదాల పంపిణీకి సహకరించారు. ఆత్రేయపురం ఎస్ఐ బివై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాడపల్లి గ్రామంలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు. ఈ ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు సౌకర్యం ఏర్పాటు చేశారు.





# డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

**రాజమండ్రి, జనవరి 5 (ప్రభాతవార్త):**

జీ తెలుగులో ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ముందుకు వచ్చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోందని . చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించిందన్నారు . ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందని 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశమన్నారు. పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోందని . పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశమన్నారు ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోందన్నారు జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే.. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను డ్రామా జూనియర్స్7అడిషన్స్ జఈ5.కామ్ లో పోస్ట్ చేయాలి. లేదా 9100054301 నెం.కు వాట్సాప్ చేయాలి అన్నారు.

# అన్నదానం(అక్షయామృతం) ప్రారంభించిన వైసిపి

**సీతానగరం జనవరి 6 ప్రభాతవార్త.**

మండలంలో జక్కంపూడి రామ్మోహనావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షయామృతం అన్నదాన కార్యక్రమాన్ని వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మూడు బొమ్మల సెంటర్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్షయామృతమ్ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నిత్య అన్నదానం చేస్తామని ప్రతీ వ్యక్తీ కడుపు నిండా అన్నం తినాలని ఎవరూ ఆకలితో ఉండకూడదని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. వారానికి ఒక సారి గుడ్డు, మాంసాహారం కూడా అందిస్తామని అన్నారు. ఇప్పటికే జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం తో పాటు అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. రాబోయే సంక్రాంతి సందర్భంగా మహిళలందరికీ వివిధ పోటీల ద్వారా ఒకే చోటకి తీసుకొచ్చి వారికి వివిధ పోటీలను ఏర్పాటు చేసి మొదటి బహుమతి వాషింగ్ మిషన్, రెండవ బహుమతి మిక్సి, మూడవ బహుమతి డిన్నర్ సెట్ తో పాటు వివిధ కన్సోలేషన్ బహుమతులు అందజేసి పండుగను సంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చల్లమళ్ళ వెంకట లక్ష్మి, కన్వీనర్ గంటా శ్రీను, వలవల వెంకటరాజు, మద్దాల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించుకున్న భక్తులు

**అమలాపురం రూరల్ జనవరి6, ప్రభాతవార్త**

అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారి వారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దేవస్థానం నందు ఈ ఒక్క రోజు లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,25,755 లు, నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.1,00,580 లు. వెరశి మొత్తం రూ. 2,26,335 లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి తెలిపారు.శ్రీ స్వామి వారిని 3,085మంది దర్శించుకోగా వారిలో 2,269మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు.ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ తాడేపల్లి భవానీ జ్ఞాపకార్ధం కుటుంబ సభ్యులు తాడేపల్లి శ్రీహరిరావు ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 9 తేదీన అన్నదానం జరిపించు నిమిత్తం రూ.50,001 లు స్వామివారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు.వారికి దేవస్థానం తరుపున స్వామివారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు.



# వైసీపీ పాలనలో బీసీలకు రక్షణ కరువు... బీసీలంతా తెలుగుదేశం వెంటే.."

**రావులపాలెం, జనవరి 06 (ప్రభాతవార్త) :**

వైసీపీ పాలనలో బీసీలకు రక్షణ కరువయ్యిందని,బీసీలంతా తెలుగుదేశం వెంటే ఉన్నారని టీడీపీ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు అన్నారు. శనివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బండారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాకా జగన్ పాలనలో బీసీలు అధమస్థాయికి చేరారని కనీస రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావడానికే తెలుగుదేశం జయహో బీసీ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని అన్నారు. బీసీలకు వెన్ను దన్నుగా నిలిచేది తెలుగుదేశంపార్టీ మాత్రమేనని తెలిపారు. బీసీలు బలహీనులు కాదు బలవంతులే అని తెలుగుదేశంపార్టీ నిరూపించేలా పోరాటం చేస్తుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయమే జరుగుతుందని 56 కార్పొరేషన్లు పెట్టామని డబ్బాలు కొట్టడం తప్పితే నిధులు ఇచ్చి వారికి అండగా నిలబడలేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్వయం ఉపాధి పథకాలు గాని, ఆదరణ పథకం ద్వారా 90 శాతం రాయితీలతో పనిముట్లు అందించిందని గుర్తుచేశారు. బీసీలంతా ఏకమై వైసీపిని రాష్ట్రం నుండి తరమికొట్టాలని బండారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, కాసా విజయ సాగర్, దొమ్మేటి శ్రీను, కోట వెంకటేశ్వరరావు, కడలి లచ్చన్న, అత్తిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# "ఎవరు"?

పేజీ తరువాయి

ఇందుకు గల కారణాలు ఏమిటి అనేదానిపై ప్రజల్లోను, పార్టీకి సంబంధించిన వారి లో విశ్లేషణాలు పరిశీలిస్తే స్వతహాగా సామ్యుడిగా ఎవరి పట్ల శత్రుత్వం లేని వ్యక్తిగా మొదటి నుంచి పెండం దొరబాబు కు పేరు ఉంది. అయితే ఇప్పుడు ఎందుకు వ్యతిరేకత వచ్చింది. దొరబాబు పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు కూడా చేపట్టారు. అన్ని గ్రామాలలో అభివృద్ధికి పాటుపడ్డారు. అయినా ఎందుకు వ్యతిరేకి వచ్చిందని దానిపై వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దొరబాబు తమ చుట్టూ తిరిగే ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ మిగతా కార్యకర్తలని నిర్లక్ష్యం చేసేవారని, దాంతో సామాన్య కార్యకర్తల సైతం దూరమయ్యారని వినిపిస్తుంది. పార్టీ కోసం పాటుపడే ఓ మోస్తారు నాయకులకు, సామాన్య కార్యకర్తలకు ఎమ్మెల్యే దొరబాబుకు మధ్య దూరం పెరిగిండానికి ప్రధాన కారణమని తెలుస్తుంది. అది రాను రాను పార్టీలోను, వైసిపి క్యాడర్ లో అసంతృప్తికి దారితీసింది. గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లో కొద్దిపాటి ప్రముఖ నాయకులు కూడా దొరబాబుతో దూరం ఏర్పడి ఎడమొహం, పెడమొహంగా ఉన్నారు. దాంతోపాటు కొన్ని అవినీతి ఆరోపణలు సహా ప్రచారం చోటు చేసుకోవడం, దొరబాబు వ్యక్తిగత సహాయకుడిగా చక్రం తిప్పిన చక్రధరుడు కోసం స్వయంగా పార్టీ పెద్దలు రంగంలో దిగి అతనిని పక్కన పెట్టించడం కూడా జరిగింది. అప్పుడైనా దొరబాబు పరిస్థితిలను అంచనా వేసుకుని సర్దుకుని చక్కపెట్టుకుంటే ఈరోజు టిక్కెట్ వేరే వారికి ఇచ్చే అవకాశం ఉండేది కాదని వినిపిస్తుంది. వంగా గీత పోటీ చేస్తే దొరబాబు ఆయన వర్గం నాయకులు పూర్తిగా సహకరిస్తారా...? లేదా...? అనే విషయంపై కూడా స్పష్టత లేదంటున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన దొరబాబు రాజకీయ ప్రాధాన్యత లేకుండా సామాన్య నాయకుల ఉంటారనేది ప్రశ్నార్థకం..! ఇక వంగా గీత పోటీ చేసే విషయానికి వస్తే గతంలో సుమారు రెండువేల ఓట్ల మెజారిటీతో మాత్రమే నెగ్గారు. భారీ మెజార్టీ కూడా దక్కలేదు. మరి ఇప్పుడు మెజార్టీ ఎలా ఉంటుందో అదే ప్రశ్న..?. దొరబాబు వర్గం సహకరిస్తారా...? అప్పుడు ప్రజారాజ్యం పార్టీపై ఉన్న అభిమానులు ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఉంటారా...? అనేది ప్రజలు ఆలోచనలో పడ్డారు. అదేవిధంగా వంగా గీత కార్యదక్షతకు మారు పేరు. సామాన్య ప్రజలను సైతం సాదరంగా పలకరించే మనిషిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నియోజకవర్గం లో అయితే ఇప్పుడు వైసిపి ప్రభుత్వ వ్యతిరేకత ఓటు పార్టీ అభ్యర్థులకు ఎంతవరకు నష్టం చేకూరుస్తుందనేది కూడా అంచనా వేయాల్సిన పరిస్థితి ఉంది. పాత పరిస్థితి వచ్చేనా ఒకవేళ టిడిపి - జనసేన పొత్తులో పిఠాపురం సీటు జనసేనకి కేటాయిస్తే టిడిపిలో ఉన్న రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ నిర్ణయం ఎలా ఉండబోతుంది. జనసేన తరపున పోటీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, వైసీపీ నుండి గీత ఇద్దరు ఒకే సామాజిక వర్గం చెందిన వారు కావడంతో ఆ సామాజిక వర్గం ఓట్లు రెండుగా చీలి అవకాశం ఉంటుందని మళ్లీ వర్మ ఇండిపెండెంట్ గా బరిలో దిగి వర్మ తన సత్తా మళ్లీ చాటి చెప్పే అవకాశం ఉందనేది కూడా చర్చనీయంగా మారింది. స్థానికేతురుడైనా తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ కేవలం ప్రజలకు జనసేన పార్టీకి ఉన్న ఆదరణ పై బయట ప్రాంతం నుండి ఇప్పుడిక్కడకు వచ్చి పోటీ చేస్తే ఎంతమంది ఆయనకు పట్టం కట్టడానికి ముందుకు వస్తారు. ఎంతమంది వెనుకడుగు వేస్తారు. ఎందుకంటే ఉదయ శ్రీనివాస్ స్థానికేతురుడు కావడం తెలుగుదేశం పార్టీ అభిమానులు సహకరించకుండానే నెగ్గడానికి సరిపడా మెజార్టీ ఓట్లు సాధించగలడా అనేది కూడా ప్రశ్నగా మారింది. ఇక తెలుగుదేశం పార్టీకి చెందిన వర్మ విషయానికి వస్తే ఆయనకు భారీగానే అభిమానులు ఉన్నారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించే గల వ్యక్తి. అభివృద్ధి పనులలో కూడా వర్మ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి నిధులు సమకూర్చి వర్మ తనదైన శైలిలో అభివృద్ధి పనులు చేశారు. అయితే వర్మ పాలనలో కూడా నాయకులకు లబ్ధి చేకూరింది కానీ....! సామాన్య కార్యకర్తలకు జరిగింది... ఏదీ...! లేదని కూడా వినిపిస్తుంది. వర్మ.....! దొరబాబు...! దొందూ.... దొందేనా....? కొన్ని విషయాలలో వర్మ.. దొరబాబు..లపై ఒకే రకమైన ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలో వారి వారి హయాంలో విచ్చలవిడిగా ఇసుక, గ్రావెల్, మట్టి తరలింపు, చెరువుల తవ్వకాలలో చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఇద్దరిపై ప్రజల్లో వ్యతిరేకతకు కారణమయ్యింది. ఒకరికొకరం తీసుపోం అన్నట్టుగానే వీటిని అంతే రీతిలో తరలించారుని ఆరోపణలు ప్రజల్లో బలంగా ఉన్నాయి. ఒక దశలో గ్రావెల్ తవ్వకాలలో అడ్డుపడిన గొల్లప్రోలు మండలానికి చెందిన ఓ పార్టీ నాయకుడు పైనే పోలీసులు కేసు పెట్టిన సంఘటన కూడా ఉంది. పోలీసులను, అధికారులను ఎమ్మెల్యేలుగా వీరి కనుసనల్లో నడిపిస్తారని ఆరోపణలు వర్మ దొరబాబు ల పై ఉన్నాయి. పోలీసులు ఎమ్మెల్యే తొత్తులు అనే రీతిన సాగుతుందనేది నియోజకవర్గంలో బలంగా వినిపిస్తున్న ఆరోపణ. దీంతో ఇద్దరు హయాంలో వారి ఆశీస్సులతో పేకాట స్థావరాలు నిరాటంకంగా నిర్భయంగా కొనసాగడం పరిపాటి అనేది కూడా బహిరంగంగా వినిపిస్తుంది. అధికారుల సైతం వీరికి అనుకూలంగా వత్తాసు పలికేలా చేసుకుంటారని వారిపై అహం ప్రదర్శిస్తారనేది కూడా ఇద్దరిపై ఉద్యోగ వర్గాలలో భయముంది. వీరు చెప్పినట్లు చేయకపోతే పోలీసులే కాక ఇతర అధికారులైన వెంటనే బదిలీకి గురి చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయని అభిప్రాయం ఉద్యోగులలో ఉంది. మరి ఇద్దరిలో ఒకే రకమైన ఆరోపణలు ఉన్న నేపథ్యంలో మళ్లీ వర్మ ఈసారి నెగ్గితే వీటికి బ్రేక్ పడుతుందా...? లేక అవి యధావిధిగా కొనసాగుతాయా...? అనేది వేచి చూడాలి. ఇక వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులు వారి వారి అంచనాలతో పాటు ప్రజలకు నచ్చే పాలన అందించగలరా...? అనేది చూడాలి. ఎన్నికలలో ఎవరు గెలుస్తారనే దానిపై స్పష్టత లేని వాతావరణ ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గంలో నెలకొంది.

# తెలుగు భాష పై అభిమానం వ్యాప్తి అందరి బాధ్యత

పేజీ తరువాయి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**జనవరి 6 (ప్రభాతవార్త):**

అమ్మ భాష తెలుగు వ్యాప్తికి అందరూ బాధ్యత తీసుకోవాలని మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు సూచించారు. తెలుగు భాష పట్ల అభిమానం పెంచుకుని వ్యాప్తి చేయడం, ప్రోత్సహించడం చేయాలన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భాగంగా రెండవరోజు శనివారం ఉదయం రాజరాజ నరేంద్ర వేదికపై నిర్వహించిన కృతజ్ఞతాంజలి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ మన దేశంలో దాదాపు 14వందల భాషలు ఉన్నాయని అందులో 230భాషలు ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజన తెగలకు సంబంధించిన భాషలున్నాయని ఆయన చెప్పారు.సుందరమైన భాష తెలుగు అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి వ్యాఖ్యానిస్తే, దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు అన్నారని, ఇక ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ అనే నానుడి తెలుగు భాషకు ఉందని గుర్తుచేశారు.అవధాన ప్రక్రియ మహత్తర తెలుగు భాష సొంతమన్నారు.తెలుగు ప్రాచీన భాషగా కూడా గుర్తింపు పొందిందని గుర్తుచేశారు. కవితలు, కథలు, గేయాలు, హరికథలు, బుర్రకథలు గజల్స్ వంటి ఎన్నో ప్రక్రియలు తెలుగు భాషలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు వంటి మహనీయుల కీర్తనలు , పింగళి, ఆరుద్ర , త్రిపురనేని, వంటి కవుల రచనలు తెలుగు భాషకు వన్నె తెచ్చాయన్నారు.అల్లూరి సీతారామరాజు, డొక్కా సీతమ్మ, కందుకూరి , మధునాపంతుల, శ్రీపాద, బోయి భీమన్న వంటి మహనీయులు తెలుగుజాతిలో చిరస్మరణీయులని హరిబాబు పేర్కొన్నారు.శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు ఎన్నో నదులు తెలుగు నేలపైనే ప్రవహిస్తున్నాయని వివరించారు. ఇందులో కాటన్ మహాశయుని కారణంగా గోదావరి నది జలాలు సస్య శ్యామలం చేస్తున్నాయన్నారు.ప్రస్తుతం కొన్ని పరిస్థితులు చూస్తే తెలుగు బలహీన పడుతోందన్న భయం, మన పిల్లలు తెలుగు నేర్చుకోవడం లేదన్న ఆందోళన వ్యక్తమవుతున్నాయని హరిబాబు పేర్కొన్నారు. అందుకే తెలుగుపై అభిమానం పెంచుకుని అందరూ తెలుగు నేర్చుకోవాలని ఆయన అన్నారు.అంతర్జాతీయ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్న డాక్టర్ గజల్ శ్రీనివాస్, డాక్టర్ చైతన్య రాజు లను హరిబాబు అభినందించారు. ముఖ్యంగా వర్తమాన కాల సమస్యలను సున్నితమైన తెలుగు భాష ద్వారా గజల్స్ రూపంలో శ్రీనివాస్ సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని ఆయన ప్రశంసించారు.మరోపక్క భాషోద్యమాన్ని కూడా తీసుకెళ్తున్నారని అన్నారు. ఈసందర్భంగా తెలుగు మహాసభలకు సహకరించిన శాంతా వసంత ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఐ వరప్రసాదరెడ్డి, ఎల్ ఐ సి సీనియర్ డివిజనల్ మేనేజర్ బి ప్రసాదరావు, జి హరికృష్ణ రాధికా దంపతులు, నమస్తే తెలంగాణ కె ఎల్ రాజమ్ దంపతులు, గుంటుపల్లి అశ్వద్ధ రామారావు, తదితరులను గవర్నర్ చేతులమీదుగా డాక్టర్ చైతన్య రాజు, డాక్టర్ గజల్ శ్రీనివాస్ సత్కరింపజేసి, జ్ఞాపికలు అందజేశారు. తెలుగు అధికార భాష అంటున్నారని నిజానికి మమకార భాష కావాలని శాంతా వసంత ట్రస్ట్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డా కె ఐ వరప్రసాదరెడ్డి అన్నారు. మాతృ భాష వ్యాప్తి అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో పెట్టేలా హామీ తీసుకోవాల్సి ఉందన్నారు. ఏ జాతీ ఔన్నత్యమైనా వారి భాష , సంస్కృతి, సంప్రదాయం మీద ఆధారపడి ఉంటుందన్నారు. తెలుగులో ఎంతో వాఙ్మయం ఉందన్నారు. ఎంతోమంది కవులు తమ రచనలతో భాషను సుసంపన్నం చేశారన్నారు. అయితే పరాయిపాలన, విదేశీయుల దాడి వలన ఆర్థికంగానే కాకుండా భాష, సంస్కృతి పరంగా మనం ఎంతో కోల్పోయామన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ పరాయిపాలన వాసనలు పోకపోవడం వలన సుమతీ శతకం, వేమన శతకం, రామాయణ, మహాభారతాలు పక్కన పెట్టేసి పక్కదారి పడితే సంస్కృతి ఏమౌతుందని ఆయన ప్రశ్నించారు. మన జీవనదులను స్త్రీ రూపంగా గంగమ్మ, గోదారమ్మ, కృష్ణమ్మ, నర్మదమ్మ అని పిలుస్తామని అలాగే భాష కూడా స్త్రీ రూపంగా భావించి అమ్మ భాషగా చెబుతామని ఆయన విశ్లేషించారు. మాతృభాషలో చదివితే పనికి రాకుండా పోతామని దురభిప్రాయం కలిగిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. భాషను మనం కాపాడాల్సిన అవసరం లేదని ఎందుకంటే భాషే మనల్ని ఉద్ధరించి కాపాడుతుందని డా వరప్రసాదరెడ్డి అన్నారు. తేనెలొలుకు పలుకు, చిలుక పలుకు, ఆమనీ, యామిని, వంటి పొందికైన పదాలతో పిల్లలకు మన భాష పట్ల మమకారం పెంచితే సరిపోతుందని ఆయన సూచించారు. పద్యం అనేది కేవలం తెలుగు భాషలోనే ఉందని, ఇంకా ఎంతోమంది సుకవులు మన భాష ఉన్నతికి ఎన్నో రచనలు చేస్తోనే ఉన్నారని ఆయన చెబుతూ మనం కూడా భాష పట్ల మమకారం పెంచుకోవాలని ఆయన అన్నారు.తెలుగు భాషా వ్యాప్తికి మన రచనలను హిందీలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్నారు. దేశంలో ఐదు హిందీ రాష్ట్రాలున్నాయని,రాష్ట్ర విభజన తర్వాత తెలుగు రాష్ట్రాలు రెండుగు చేరాయని ఈ విధంగా తెలుగు జాతి విడిపోవడం కాకుండా విస్తరించిందని పేర్కొన్నారు. తెలుగు భాషలో ఉన్న అవధానం, పద్యం ప్రక్రియలు ఏ భాషలోనూ లేవని ఆయన గుర్తుచేస్తూ, తెలుగు అష్టావధానాన్ని రాజమండ్రికి చెందిన హిందీ అధ్యాపకులు డా చేబోలు శేషగిరిరావు హిందిలో రాజమండ్రిలోనే అష్టావధానం చేసారని ఆయన గుర్తుచేశారు. తాను కూడా కొన్ని రచనలను హిందీలోకి అనువదించానని ఆయన చెప్పారు. మన భాషలోని గొప్పతనాన్ని, మనవారి ఔన్నత్యాన్ని ఇతర ప్రాంతాల వారికి తెలియజెప్పడానికి అనువాదం అవసరమన్నారు. రంగస్థలం మీద నాటకాలు, హరికథలు, సినిమాలు చూడడం వలన, సాహిత్యం చదవడం వలన మన తరానికి తెలుగు భాష పట్ల మమకారం ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. మన సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి ఎక్కువ కృషి జరగాలని డా లక్ష్మీ ప్రసాద్ అన్నారు. ఇంతమంది విద్యార్థులు హాజరైన నేపథ్యంలో ఈ మహాసభలు నూటికి 150శాతం విజయవంతమయ్యాయని ఆయన కితాబిచ్చారు.





### మహాసభల నిర్వహణ అభినందనీయం

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ కళలకు కాణాచి, సాంస్కృతిక రాజధాని అయిన రాజమండ్రిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వైస్తుండడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ , డాక్టర్ చైతన్య రాజు ఈ మహాసభల ద్వారా తెలుగుకి వెలుగు తెస్తున్నారని అభినందించారు. నమస్తే తెలంగాణ వ్యవస్థాపకులు కె ఎల్ రాజమ్ మాట్లాడుతూ దేశవిదేశాల్లో ఉన్న 10కోట్లమంది తెలుగు ప్రజలను కలిపేది తెలుగు భాషేనని అన్నారు. విభజన అనేది వికాసానికి మార్గం కావాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర విభజన కోసం అప్పట్లో పోరాటం చేశామని ఆయన అన్నారు. అమ్మభాష నేర్చుకోవాలని చైతన్య విద్యాసంస్థల అధ్యక్షులు డా కెవివి సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) అధ్యక్షత వహిస్తూ, ఇప్పుడు తెలుగు మహాసభలు నిర్వహించడమే కాకుండా భాష అభివృద్ధికి కృషి సాగిస్తామని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలలో పద్య పఠనం సాగించేలా కృషి చేస్తామన్నారు. అమ్మభాష అయిన తెలుగును అందరూ తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. కన్నతల్లి , పుట్టినఊరు, మనల్ని మోస్తున్న భూమి, మాతృ భాష లను ఎన్నటికీ మర్చిపోరాదన్నారు. ఈ మహాసభలలో మూడు వేదికలు ఏర్పాటుచేసి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు టిటిడి సహకారంతో చతుర్వేద మహా యాగం పేరిట తిరుమల శ్రీవారి సన్నిధిలో ఏవిధంగా సేవలు జరుగుతాయో అలాగే ఇక్కడ కూడా ఐదు రోజులపాటు చేస్తున్నామని ఆయన వివరించారు.తెలుగు మహాసభలను పురస్కరించుకొని విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి.కవుల నుడికారాలతో చేసిన కవి సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది.డాక్టర్ గజల్ శ్రీనివాస్ అమ్మ నాన్న లపై పాడిన పాటలకు యువతి యువకులు మంత్రముగ్ధులవ్వడమే కాకుండా కెవ్వుకేక అదుర్స్ అంటూ నినదించారు.ఈ కార్యక్రమంలో

గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రరాయ్ దంపతులు, పద్మభూషణ్ డా యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, మాజీ మంత్రి పివి రాఘవులు, మంతెన కేశవరాజు, పైడా కృష్ణమోహన్, పెనుమత్స సూర్యనారాయణరాజు, యుకె విశ్వనాధరాజు, బొమ్ముల దత్తు, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహా దారులు కె. రామ్‌ప్రసాద్ ,ఆకుల ప్రకాష్, కోట్ల కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన మహా సంకల్పయాత్ర

**అమలాపురం,జనవరి6,ప్రభాతవార్త**

జనసేన మహా సంకల్పయాత్ర అమలాపురం లో జరిగింది. 79వ రోజుకు చేరుకున్న ఈ యాత్ర అమలాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో ఎర్ర వంతెన వద్ద నుండి ప్రారంభించారు. కొంకాపల్లి, హై స్కూల్ సెంటర్, వై జంక్షన్, బస్టాండ్, ముమ్మిడివరం గేట్, నల్లవంతెన మీదుగా ఈ ర్యాలీగా పాదయాత్ర నిర్వహించారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూ రాజబాబు నాయకత్వంకి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ యాత్రలో నాయకులు మహాదశ నాగేశ్వరరావు, సందాడి శీను బాబు,ఆకల బుజ్జి,సూదా చిన్న, గండి స్వామి తదితరులు పాల్గొన్నారు








Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

SAT-VAARTHA_9x_SAT-VAARTHA.qxd 06-01-2024 11:01 PM Page 3



# అయోధ్య అక్షింతలు పంపిణీ

**గండేపల్లి జనవరి 6 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మ పేటలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని దివ్య అక్షింతలు, భవ్య మందిరం చిత్రపటాలు, ఆహ్వాన కరపత్రాలను ఆ గ్రామ భక్తుల ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేశారు. పల్లకిలో స్వామి వారిని ఊరేగిస్తూ, జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లవిల్ల అప్పలరాజు, గొల్లవిల్లి సత్తిబాబు, బోండా శ్రీను, కర్రి రామకృష్ణ,బొబ్బర ప్రసాద్, బొండా రమణ,తదితర భక్తులు పాల్గొన్నారు.



# నియోజవర్గ ఇన్చార్జి విప్పర్తికి ఘన స్వాగతం..

**అంబాజీపేట,జనవరి 6, ప్రభాతవార్త..**



పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా నియమితులై తొలిసారి నియోజకవర్గానికి చేరుకున్న విప్పర్తి వేణుగోపాలరావుకు అంబాజీపేట మండలంలో శనివారం ఘన స్వాగతం లభించింది. తొలుత అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి వారిని దర్శించుకుని నేదునూరు మీదుగా అంబాజీపేటకు చేరుకున్న వేణుగోపాలరావుకు డప్పు వాయిద్యాలు, బాణాసంచా కాల్పుల నడుమ వైసిపి శ్రేణులు,అభిమానులు ముక్కామల లాకులు వద్ద ఘన స్వాగతం పలికారు. లాకుల సమీపంలో ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కె.పెదపూడిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకి పూలమాలలు వేశారు.అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో బాణాసంచాను కాల్చి వేణుగోపాలరావుకు వైసిపి నాయకులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాచవరం, ముంగండ మీదుగా పి. గన్నవరంలో నివాస గృహానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పి.కె.రావు,అయినవిల్లి జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, చిరతపూడి సర్పంచి కోట బేబీ రాణి,నాయకులు మంతెన రవిరాజు,అడ్డగళ్ళ సాయిరాం, వాసంశెట్టి పెదబాబు,బండారు మల్లిబాబు, ముత్తాబత్తుల మణిరత్నం,వనచర్ల పండు, దేవరపల్లి చిన బాలయోగి,వాసర్ల మరిడి, అంబటి శ్రీను, వెన్నపు రాంబాబు,ఉందుర్తి ఆనంద బాబు, బీర రాజారావు అయినవిల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గుత్తుల నాగబాబు, మాజీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సింపోజియం లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

**గండేపల్లి జనవరి 6 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగములో రెండవ సంవత్సరం చదువుతున్న వై. గీతా మాధురి, యుక్త ఇటీవల విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, భీమవరం లో జరిగిన జాతీయ స్థాయి స్టూడెంట్ టెక్నికల్ సింపొజియం “వాలియంట్ “ పోస్టర్ ప్రెజంటేషన్ కాంటెస్ట్ లో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు.ఈ సందర్భంగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం శ్రీనివాసరెడ్డి,డీన్ అకడమిక్స్ డా. ఎస్. రమాశ్రీ విభాగాధిపతి డా. ఏ. వానతి ఇతర అధ్యాపక బృందం విద్యార్థులని అభినందించి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో మనోవికాశం, టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరుగుతాయన్నారు.



# డొక్కా సీతమ్మ నిత్యాన్నదానం ప్రారంభం.

**సీతానగరం జనవరి 6 ప్రభాతవార్త.**

మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీ డొక్కా సీతమ్మ నిత్యాన్నదాన కార్యక్రమం సీతానగరం బస్ స్టాండ్ సెంటర్లో గీతా బాలాజీ థియోటర్ వద్ద జనసేన యువనాయకులు తోట పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సంధ్బంగా పవన్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అశయాల సాధనలో భాగంగా శ్రీ డొక్కా సీతమ్మ పేరున నిత్యాన్నదానం చేపట్టామని అన్నారు. పేదలు, బాటసారులు, వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే వారికి అనుకూలంగా ఉండేలా, ఆకలితో ఉన్న వారందరికీ అందుబాటులో ఉండేలా అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. కులమతాలకు, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అన్నదానాన్ని అవసరమైన అందరికీ అందుబాటులో ఉండేలా ఆకలితో ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు, మద్దాల యేసుపాదం, గడగొట్టి ప్రశాంత్ కుమార్, కాతా సత్యనారాయణ, రాయపాటి పార్వతి, వనము అమ్మాజీ జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.



# వైసిపి పాలన ఎండగట్టాలి..టీడీపీ

**అమలాపురం,జనవరి6,ప్రభాతవార్త.**

వైఎస్సార్ సిపి దుర్మార్గపు పాలనను ఎండగట్టాలని టీడీపీ అమలాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు పిలుపు నిచ్చారు.టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఇంటివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత, దళితులు,రైతులు,ఉద్యోగులకు అన్యాయం చేసి,అణగదొక్కిన సిఎం జగన్మోహన్ రెడ్డనిదుయ్య బట్టారు.ఆయా వర్గాల రోదన అరణ్య రోదనగానే మిగిలి పోయిందని అవినీతి,దోపిడీ ఆయన సొత్తని వైసిపి పాలనపై మండిపడ్డారు.ఇటువంటి వ్యక్తిని ఇంటికి పంపేయాలంటూ తమ అధినేత చంద్రబాబు ప్రయత్నానికి ప్రజలు సహకరించాలని ఇంచార్జి అనందరావు అన్నారు.రాష్ట్రం లోని 25 నియోజకవర్గాల్లో చంద్రబాబుసభలు ఏర్పాటు చేసారన్నారు.ఈ నెల 20 వ తేదిన రా కదలిరా అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ సభ మండపేటలో జరుగు తుందన్నారు.జగన్ మోసాలను ప్రజల ముందు పెడతామని అన్నారు.బిసి లకు చేసిన అన్యాయం పై కూడా పోరాటం సాగిస్తామన్నారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ అధికారి జయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, వాణిజ్య సెల్ నాయకులు కర్రి దత్తుడు,అల్లవరం మండల పార్టీ అధ్యక్షుడు దొందుకూరి సత్తిబాబు రాజు,వలవల శివరావు, మాకిరెడ్డి అన్నపూర్ణ,కౌన్సిలర్ బొర్రా చిట్టిబాబు, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చిరునామా టిడిపియే.. క్లస్టర్ ఇన్చార్జి గణపతి..

**అంబాజీపేట,జనవరి 6, ప్రభాతవార్త..**

తెలుగుదేశం ప్రభుత్వ పాలనా కాలంలోనే అభివృద్ధికి అడుగులు పడ్డాయని, నేటి వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని అటకెక్కించి మాయమాటలతో కాలక్షేపం చేస్తుందని క్లస్టర్ 7 ఇన్చార్జి గణపతి వీర రాఘవులు అన్నారు. బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని 118 పోలింగ్ బూత్ ప్రాంతంలో శనివారం నిర్వహించారు. బూత్ కన్వీనర్ సత్యాల కొండలరావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వీర రాఘవులు మాట్లాడుతూ ఇటీవల తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు (సూపర్ సిక్స్) తో అధికార వైసీపీలో వణుకు మొదలైందని, రాబోయే ఎన్నికలతో టిడిపి, జనసేన పార్టీల ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని,అన్ని వర్గాలకు సమన్యాయం చేసేది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు, కొల్లూరి దివాకర్, కత్తుల బాబులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన పెన్షన్లను పంపిణీ చేసిన వనిత

**రాజమహేంద్రవరం,జనవరి6,ప్రభాత వార్త**

దేశంలోనే ఎక్కడా లేని విధంగా గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ల వ్యవస్థ ఉందని.. ఇది మన ముఖ్యమంత్రి జగనన్న ముందు చూపుకు తార్కాణమని రాష్ట్ర హో%శీ% మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి శ్ వనిత తెలిపారు. శనివారం నాడు పెన్షన్ల పెంపు,నూతనంగా మంజూరైన వారికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాగల్లు మండలం చాగల్లులో గంద్రోతు కృష్ణారావు కల్చరల్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో నూతనంగా మంజూరైన 126 మందికి 3లక్షల 78 వేల రూపాయలను లబ్ధిదారులకు హోంమంత్రి స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నూతనంగా పెన్షన్ మంజూరైన వారితో పాటు ఇప్పటికే పెన్షన్ అందుకుంటున్న 9,607 మందికి 2 కోట్ల 81 లక్షల 50 వేల 500 రూపాయలను అందిస్తున్నామనీ. ఇప్పుడు మొత్తంగా మండలంలో నెలకు కేవలం పెన్షన్ ద్వారా 9,733 మందికి 2 కోట్ల 85 లక్షల 28వేల 500 రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. వాలంటీర్ల ద్వారా మీ గడప వద్దకే తీసుకొచ్చి అందిస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వంలో ఎవరికైనా కొత్త పెన్షన్ మంజూరుకావాలంటే..కులం,మతం,పార్టీ చూసి జన్మభూమి కమిటీలు సిపారసు చేస్తే అప్పుడు పెన్షన్ దారులు ఎవరైనా చనిపోతే గానీ వారిస్థానంలో కొత్తగా పెన్షన్ ఇవ్వలేని దుస్థితి ఉండేదని గుర్తు చేశారు.జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందజేస్తూ.. పొరపాటున ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ 6 నెలల దాటకుండానే పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వంలో రూ.1,000 ఉన్న పెన్షన్ ప్రస్తుతం రూ.3,000కి పెంచి ఇస్తున్నామన్నారు. ప్రతి నెలా మొదటి రోజే ఆదివారమైనా, సెలవుదినమైనా మీ గడప ముందుకొచ్చి వాలంటీర్లు వచ్చి ఇస్తున్నారన్నారు.ప్రజల సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు వేస్తే.. ఆయన బిడ్డగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మంచి చేయడానికి నాలుగు అడుగులు ముందేకేస్తున్నారని తెలిపారు.కులం,మతం, ప్రాంతం,పార్టీ చూడకుండా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు.పిల్లలకు అమ్మఒడి, మహిళలకు చేయూత,ఆసరా,కాపునేస్తం, ఈబీసీ నేస్తం వంటి ఎన్నో పథకాల అమలు మహిళా సాధికారిత వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు.వివిధ కారణాల వల్ల పథకాలు అందుకోలేకపోయిన వారికి కూడా లబ్ధి చేకూర్చాలని..ఏ ఒక్కరూ మిస్ కాకూడదని జల్లెడ పట్టి మరీ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా గడప గడపకు మన ప్రభుత్వం,జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలను రూపుదిద్ది అమలు చేశామని హోంమంత్రి తెలిపారు.ఈ ప్రభుత్వంలో ఇంటింటా ప్రతీ ఒక్కరికీ మంచి జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తిగా,కుటుంబ పెద్దగా సీఎం బాధ్యతలు తీసుకుని అండగా నిలుస్తున్నారని తెలిపారు.ప్రతిపక్షాలు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా..గత పాలనకు, ఈ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాలను ప్రజలు గమనించి.. జగనన్న ప్రభుత్వానికి మరొక్కసారి మీ చల్లని దీవెనలతో ఆశీర్వాదించాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,నూతన పెన్షన్ దారులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఉధ్యమాన్ని కొనసాగిస్తాం...యుటిఎఫ్

**అమలాపురం,జనవరి6,ప్రభాతవార్త.**

ప్రభుత్వం దిగివచ్చి తమ ఏరియర్స్ ఇచ్చే వరకు కూడా మేము పోరాటం కొనసాగిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు ప్రకటించారు. అమలాపురం యుటిఎఫ్ హోమ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమకు ఇవ్వవలసినటువంటి ఏరియల్ కూడా ఇవ్వకుండా ఎవరైతే ఈ విధంగా పోరాటం చేస్తున్నారో వాళ్ళ మీద కక్ష సాధింపు చర్యలు పూనుకుంటుందని ఆరోపించారు. ఇప్పటికైనా మాకు రూ 1896 కోట్ల రూపాయలు రావల్సివుందని అవి వచ్చేవరకు మేము పోరాటం చేస్తాం అని పేర్కొన్నారు.అందులో భాగంగా మూడవ ధర్నా ఈనెల 9,10 తారీకులలో విజయవాడలో తలపెట్టామని వేలాదిమంది ఉపాధ్యాయులు ఆ పోరాటంలో పాల్గొంటున్నారన్నారు.ఈ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తా ఉన్నాం కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో నైనా మాకు ఏరియర్స్ ఈ నెలాఖరులోపు ఇవ్వకపోతే ఉద్యమాన్ని మరొక రూపంలో మారుస్తామని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి సుబ్బారావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సిపిఎస్ ని అదే రూపంలో వున్నదాన్ని పేరు మార్చి కొత్తగా దాన్ని మార్చడం జరిగిందని అన్నారు. అయితే మన దేశంలోనే మొట్టమొదటి సారిగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పినటువంటి ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నట్లైయితే మన ముఖ్యమంత్రి ఉన్నారన్నారు.అయితే ఇంచు మించుగా మన దేశంలో ప్రతి రాష్ట్రాల్లో బిజెపి వ్యతిరేకంగా ఉండేటువంటి ఆ యొక్క ప్రభుత్వాలు ఈ మధ్యకాలంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తాయని చెప్పి అవి వెనక్కి రావడం జరిగిందన్నారు. అయితే ఇప్పటికే కూడా ఈ యొక్క ప్రభుత్వం ఎటువంటి తీసుకోలేదు అందువల్లే భవిష్యత్తులో ఎవరైతే మాకు ఓపిఎస్ ఇస్తారో ఓట్ ఫర్ ఓపిఎస్ అనేటువంటి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఎందుకంటే ఎక్కువమంది ఎంప్లాయిస్తో ఉన్నటువంటి ఏకైక సమస్య ఏదైనా ఉందన్నట్లయితే ఇది సిపిఎస్ ఎక్కువగా ఉ ందన్నారు.ఏదైనా సమస్య పట్ల చర్చల ద్వారానే పరిష్కరించు కోవాలి తప్ప ఇటువంటి నిర్బంధాల ద్వారా దీన్ని పరిష్కరించు కోవాలని చూడటం ప్రభుత్వానికి సరికాదని తెలియజేసారు.



# సిసి రోడ్లను ప్రారంభించిన మంత్రి విశ్వరూప్

**రూరల్ జనవరి 6 ప్రభతవార్త :**

అమలాపురం మండలం కామనగరువు పంచాయితీ పరిధిలో శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేశారు బి.వి రమణయ్య కాలనీ చిట్టిబ్బాయి కాలనీ ,.రాజులపూడి వెంకటేశ్వరరావు కాలనీ,విక్టోరియా పేట,గణేష్ నగర్,జంగంపాలెం తదితర ప్రాంతాల్లో సుమారు రెండు కోట్ల రూపాయలుతో నిర్మితమైన సి సి రోడ్లను సర్పంచ్ నక్కా అరుణకుమారి మంత్రి విశ్వరూప్ కలిసి ప్రారంభించారు . ఈసందర్భంగా మంత్రి మాట్లడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి,నక్కా శేఖర్, ఉప సర్పంచ్ రాజులపూడి వెంకటేశ్వరరావు తదిరులు పాల్గొన్నారు.



# సింగంపల్లి బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో సంక్రాంతి సందడి

## భావితరాలకు పండుగల విశిష్టత తెలియాలి

## ప్రధానోపాధ్యాయురాలు పి సుబ్రమణ్యేశ్వరి

**రాజవొమ్మంగి డిసెంబర్ 6 ప్రభాతవార్త.**


అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలలో శనివారం సంక్రాంతి సందడి జరిగింది. భావితరాలకు పండుగల విశిష్టత తెలియాలనే ఉద్దేశ్య%శీ%తో సంక్రాంతి పండుగ పద్ధతులతో పాఠశాల ఆవరణలో పండుగను నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి తెలిపారు. విద్యార్థులు అందరూ ఐక్యంగా రంగులతో ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగిమంటలు వేశారు. విద్యాలయం లో ఒక్కసారిగా పండగ వాతావరణం ఏర్పడింది. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులను ధరించి కోలాటం, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ముగ్గుల మధ్య భోగిమంటలు పక్కనే చెరుకు గడలు వాటి చుట్టూ కోలాటంతో ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. 246 మంది విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కుటుంబ సభ్యులుగా కలిసి. మెలసి ఆనందంగా గడిపారు. ఇంటి వద్ద జరిగే పండుగ కంటే ఇంటిని మైమరిపించేలా పండుగను జరుపుకున్నామని విద్యార్థినులు చెప్పే మాటల్లో ఆనందానికి అవధులు లేవు. మామిడితోరణాలు తో ఆహ్లాదకరంగా పాఠశాల ను రూపొందించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి, డిప్యూటీ వార్డెన్ వి సత్యవతి, ఉపాధ్యాయులు వంతు లక్ష్మీబాయి,శాంతిపాప, స్రవంతి, సత్యవతి, గౌతమీదేవి, కె.వరలక్ష్మి, ప్లారెన్స్ మణి, రాజ్యలక్ష్మి, జాస్మిన్, సి ఆర్టీలు నూకరాజు, లక్ష్మి, లావణ్య, కుమారి, సిబ్బంది లక్ష్మి, విధార్దినులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్

**రౌతులపూడి, జనవరి 6 ( ప్రభాత వార్త):**



ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని గుమ్మరేగులలో విక్సిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపర్తిరామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విపులంగా ప్రజలకు వివరించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకం కేంద్ర ప్రవేశపెట్టిందేనని ఆయన అన్నారు. హిందీ భాషలో పథకాలు ఉండటం వల్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో ఉచితంగా బియ్యం పంపిణీ, గ్యాస్ పంపిణీ, ఇంటింటికి కొలాయి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉపాధి హామీ పథకం, స్కిల్ డెవలప్మెంట్ లో నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి, చేతి వృత్తుల వారికి శిక్షణ, రుణ సౌకర్యం, బ్యాంకు ఖాతాలు వంటి ఎన్నో పథకాలను కేంద్రం ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కేంద్ర పథకాల ద్వారా ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతున్నారన్నారు. అర్హులైన వారుంటే సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎండిఓ ఎం గోవిందు, ఎంఈఓ టు గాడికొండ బాబు, ఏఈఓ సిహెచ్ గోపీనాథ్, ఇతర శాఖ అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

SAT-VAARTHA_9x_SAT-VAARTHA.qxd 06-01-2024 11:01 PM Page 4



# తెలుగు భాష సజీవంగానే ఉంటుంది

## -ఏపి హైకోర్టు విశ్రాంత జడ్జి భవానీ ప్రసాద్

## భాషకు పత్రికలే ప్రాణం:వార్త సహా సంచాలకులు ప్రసాద్





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 6 (ప్రభాతవార్త)**

తెలుగు బాష సజీవంగానే ఉంటుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ అన్నారు. రాజరాజ నరేంద్ర వేదికపై శనివారం మధ్యాహ్నం ' పత్రికా సాహిత్య సదస్సు' నిర్వహించారు. ముఖ్య అథిదిగా పాల్గొన్న జస్టిస్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు పత్రికలను కొని చదివి ప్రోత్సహించాలన్నారు. తెలుగు నేర్చుకోవడమే కాకుండా రాయడం, మాట్లాడ్డం విస్తృతంగా అలవాటు చేసుకోవాలని తద్వారా తెలుగు జాతికి కీర్తి పెంచాలని ఆయన సూచించారు.భాషకు పత్రికలే ప్రాణంతెలుగు భాషకు పత్రికలే ప్రాణమనివార్త సహ సంపాదకులు ఎవివి ప్రసాద్ అన్నారు.పత్రికలు లేకుంటే భాష కనుమరుగు అయ్యే ప్రమాదం ఉ ఒదన్నారు.నాడు ఇంగ్లీష్ నేర్చుకోవాలంటే ఆంగ్ల పత్రికలు చదివే వారున్నారు.జ్యోతి సంపాదకులు నాంపల్లి శ్రీనివాస శర్మ, ఆంధ్రపత్రిక సంపాదకులు మా శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గేయ సాహిత్య సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని ఆంధ్రప్రదేశ్ విశ్రాంత న్యాయమూర్తి భవాని ప్రసాద్ చేతుల మీదుగా సన్మానించి సత్కరించారు.కోలాహలంగా కొనసాగుతున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలు సాంస్కృతిక ప్రదర్శనలు, కవితా పఠనం, సాహితీ ప్రక్రియలతో సందడి ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలలో ప్రముఖుల ప్రసంగాలే కాకుండా ఒకపక్క సంస్కృతిక ప్రదర్శనలు, మరోపక్క కవుల కవితా పఠనం, ఇంకోపక్క తెలుగు భాషలోని సాహితీ ప్రక్రియలపై సదస్సులు సందడి చేస్తున్నాయి. ఇందులో భాగంగా రెండవరోజు శనివారం ఉ దయం రాజరాజ నరేంద్ర వేదికపై లిటిల్ పారడైజ్ స్కూల్, రవీంద్రభారతి విద్యాలయం, అన్నదేవరపేట డా ఏపీజే అబ్దుల్ కలాం స్కూల్ తదితర స్కూల్స్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. తెలుగు నేర్చుకోవడం ఎలా అనే అంశంపై ఆనంద నాయుడు ఇచ్చిన ప్రసంగం ఆకట్టుకుంది. కార్టూనిస్టు శేఖర్ తదితరుల కార్టూన్ల ప్రదర్శన, ప్రధాన ప్రాంగణంలో శిల్పి రాజ్ కుమార్ వడయార్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన తెలుగు జాతి కీర్తిని పెంచిన వివిధ రంగాల మహనీయుల విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. నన్నయ వేదికపై బాలసాహిత్యం, కవితా సాహిత్యం, భక్తి సాహిత్యంపై సదస్సులు జరిగాయి. ఈ మహాసభల్లో వేయిమంది కవుల కవితా నీరాజనంలో భాగంగా నారాయణ భట్టు వేదికపై కవితా పఠనం కొనసాగింది. పలువురు ప్రముఖులు, కవిపండితులు, వేలాదిమంది విద్యార్థులు హాజరయ్యారు.

# అద్భుతం .. అత్యద్భుతం ...

## తెలుగు తోరణం నృత్య రూపకానికి ప్రముఖుల కితాబు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 6 (ప్రభాతవార్త):**

తెలుగుజాతి ఔన్నత్యం, తెలుగు వారి గొప్పతనాన్ని చాటుతూ మహనీయులందరినీ స్మరిస్తూ ప్రదర్శించిన తెలుగు తోరణం నృత్య రూపకం అద్భుతం, అత్యద్భుతం అని పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలలో రెండవరోజు శనివారం రాత్రి శ్రీ రాజరాజ నరేంద్ర వేదికపై చైతన్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన తెలుగు తోరణం నృత్యరూపకం ఆద్యంతం అలరించింది. కిక్కిరిసిపోయిన ప్రాంగణంలో విద్యార్థులు, వీక్షకుల కేరింతలు, హర్షద్వానాల నడుమ నృత్యరూపకం సాగింది. నన్నయ మొదలుకుని స్వాతంత్ర్య సమరంలో తెలుగువారి పాత్ర, స్వాతంత్ర్య అనంతరం వివిధ పదవులతో కీర్తి తెచ్చిన తెలుగు వారు, తమ కృతులు, కీర్తనలతో ఖ్యాతి తెచ్చిన త్యాగయ్య, అన్నమయ్య, రామదాసు, తదితరులు , సాహిత్యంతో ఖ్యాతి తెచ్చిన మహనీయులు, రంగస్థల నటులు, హరికథలు, బుర్రకథలతో ఖ్యాతి గాంచిన వారు, సినీ నటులు, రచయితలూ.. శ్రీకృష్ణ దేవరాయలు కొలువు .. ఇలా అన్ని కోణాలను, అన్ని రంగాల్లోని వన్నె తెచ్చిన తెలుగువారిని స్పృశిస్తూ, వారి గురించి వివరిస్తూ సాగిన ఈ రూపకం అందరినీ ఆకట్టుకుంది సినీ రచయిత రసరాజు రచించిన ఈ నృత్య రూపకానికి ఘంటసాల పవన్ కుమార్ నృత్య దర్శకత్వం వహించారు. గంటపాటు సాగిన ఈ రూపకానికి డా గజల్ శ్రీనివాస్ గానం, సంగీతం అందించి దర్శకత్వం వహించారు. రూపకం వీక్షించిన అనంతరం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రరాయ్, ఆంధ్రప్రదేశ్ తెలుగు సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు లక్ష్మీపార్వతి, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్, బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, పిఎన్ బి హైదరాబాద్ జోనల్ మేనేజర్ డికె శ్రీవాత్సవ, తదితరులు స్పందిస్తూ తెలుగుజాతి గొప్పదనాన్ని, మహనీయులను స్మరిస్తూ ప్రదర్శించిన రూపకం అమోఘమని కొనియాడారు. ఇంతటి అద్భుత కార్యక్రమాన్ని ప్రదర్శించినందుకు అందరినీ అభినందించారు. విద్యార్థులు తమ నటనతో జీవించారని కొనియాడారు. తెలుగు మహాసభల్లో ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన డా చైతన్య రాజు, డా గజల్ శ్రీనివాస్ లను కాలేజీ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ ని అభినందించారు. ఈ రూపకం రాయడం ద్వారా తన 40శాతం అయితే , మిగిలిన 60శాతం క్రెడిట్ డా గజల్ శ్రీనివాస్ దేనని రసరాజు చెప్పారు.







# గుణరంజన్ కు రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం





**రాజమహేంద్రవరం బ్యూరో, జనవరి 6, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో విద్యా విభాగంలో విశిష్ట సేవలు అందించిన కోనసీమ జిల్లా శ్రీ సత్య సాయి బాలవికాస్ గురువు, జిల్లా విభాగ సమన్వయకర్త శిష్ట గుణరంజన్ శ్రీ సత్య సాయి బాలవికాస్ పూర్వ విద్యార్థుల ఎక్సలెన్స్ అవార్డును ఈ నెల ఆరో తేదీన (పుట్టపర్తి) ప్రశాంతినిలయం శ్రీ సాయి కుల్వంత్ సభా మండపంలో అందుకున్నారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్జె రత్నాకర్, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు చక్రవర్తి, అఖిలభారత శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు నిమేష్ పాండ్యాలు గుణరంజన్ కు జ్ఞాపిక, అవార్డులను ప్రధానం చేశారు. వీరి తండ్రి సూర్యనారాయణమూర్తి అమలాపురం శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్, బాలవికాస్ గురువు, ఆధ్యాత్మిక విభాగ ఫ్యాకల్టీగా పలు సేవలందించారు. వారి స్ఫూర్తితో గుణరంజన్ తన పదవ ఏట నుంచే శ్రీ సత్య సాయి బాలవికాస్ విద్యార్థిగా చేరి మూడు విభాగాలలో పరీక్షలు పాసై, ప్రీ సేవాదళ్గా సేవలందించారు. సుమారు 35 సంవత్సరాలుగా బాల వికాస్ గురువుగా, రాష్ట్ర విద్యావిభాగ ఫ్యాకల్టీగా, పలు సేవలందించారు. ప్రస్తుతం వీరు కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలం, ఆర్. ఏనుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. సుమారు 80 సంవత్సరాలుగా శ్రీ సత్య సాయి సేవా సంస్థలతో అనుబంధం ఉన్న ఈ కుటుంబం బాబా సూక్తులను ఆచరించి, అమలుపరిచి, పలువురికి ఆదర్శంగా నిలవడంతో అఖిలభారత పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆంధ్రప్రదేశ్ తరపున ఈ అవార్డును అందుకోవటం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏ పాఠశాలలో పనిచేసినా ఆ పాఠశాల విద్యాభివృద్ధికి, మానవతా విలువలతో కూడిన విద్యాబోధన చేయటం వీరి నిత్య కృత్యం. భవిష్యత్తులో వీరి సేవలు సత్యసాయి సేవా సంస్థలకు, పాఠశాలల విద్యాభివృద్ధికి స్ఫూర్తిదాయకం కావాలని, మరెన్నో అవార్డులు అందుకోవాలని కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు ఏ. కొండబాబు, వై. గోవిందరాజులు, బులుసు వెంకటేశ్వర్లు, అమలాపురం జోనల్ కన్వీనర్ డాక్టర్ జి.ప్రభాకర్, జిల్లా విద్యా విభాగ సమన్వయకర్తలు శ్రీనివాసరాజు, నాగేశ్వరరావు, రాజేశ్వరి, భవాని, నీహారిక, బాలవికాస్ విద్యార్థులు గుణరంజన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవార్డు స్ఫూర్తితో సంస్థకు మరింతగా సేవలందిస్తానని గుణరంజన్ సత్యసాయి సంస్థ సభ్యులకు తెలిపారు.

# తెలుగుజాతి ఔన్నత్యం కోసం పునరంకితమవ్వాలి

## -అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో జస్టిస్ మానవేంద్రరాయ్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 6 (ప్రభాతవార్త)**

తెలుగుజాతి ఔన్నత్యం, విలువలు పెంచడానికి అందరూ పునరంకితం కావాలని గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రరాయ్ సూచించారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలలో రెండవరోజు శనివారం రాత్రి శ్రీ రాజరాజ నరేంద్ర వేదికపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చైతన్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన తెలుగు తోరణం నృత్యరూపకం చూసాక తెలుగుజాతి విలువలు, ఎందరో మహానుభావుల గొప్పతనం మరోసారి తెలుసుకునే అవకాశం కల్గిందన్నారు. కొట్టుకుపోతున్న పాశ్చాత్య విలువలను బయటపడి, తెలుగుజాతి విలువలను పెంచడానికి పునరంకితం కావాలని ఆయన సూచించారు. డా చైతన్య రాజు, డా గజల్ శ్రీనివాస్ ల కృషిని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు లక్ష్మీపార్వతి మాట్లాడుతూ కళలకు కాణాచి , సాంస్కృతిక రాజధాని రాజమండ్రిలో తెలుగు మహాసభలు జరపడం అభినందనీయమన్నారు. విద్యార్థులతో అద్భుత నృత్య రూపకం ప్రదర్శించారని అభినందించారు. రాజమండ్రి ఎంపీ మార్గాని భారత్ రామ్ మాట్లాడుతూ రాజరాజ నరేంద్రుడు పట్టాభిషిక్తుడై వెయ్యేళ్ళు అయిన నేపథ్యంలో ఇక్కడ తెలుగు సభలు జరపడం అభినందనీయమని పేర్కొన్నారు. రాజమండ్రిని విశ్వ నగరంగా తీర్చిద్దాలన్నదే తన ఉద్దేశ్యమన్నారు. బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ తెలుగు మహనీయుల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసే ఇలాంటి సభలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్న తరుణంలో నాలెడ్జ్ ప్రొడ్యూసర్స్ గా మన యువత నిలవబోతోందని చెబుతూ అందులో మన విద్యార్థులు అగ్రగామిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశ రావుమాట్లాడుతూ పూర్వం కళలను రాజులు పోషించారని విన్నామని, ఇప్పుడు గజల్ శ్రీనివాస్ కి తోడుగా నిల్చి తెలుగు మహాసభలు నిర్వహిస్తున్న డా చైతన్య రాజుని చూస్తున్నామని ప్రశంసించారుగజల్ శ్రీనివాస్ ని అభినవ నన్నయగా అభివర్ణించారు. పిఎన్ బి హైదరాబాద్ జోనల్ మేనేజర్ డికె శ్రీవాత్సవ, సినీ రచయిత రసరాజు తదితరులు మాట్లాడారు. రవివర్మ, శశి వర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, ఎపి అధికార భాషా సంఘం సభ్యుడు కత్తి వెంకటేశ్వర్లు ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహా దారులు కె. రామ్ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

### విశిష్ట సేవా పురస్కారాలు అందజేత ..

అనంతరం పలువురిని విశిష్ట సేవా పురస్కారాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సినీ నటుడు గౌతమ్ రాజు,సినీ గేయరచయిత భాస్కరభట్ల రవికుమార్, సీనియర్ పాత్రికేయుడు వి ఎస్ ఎస్ కృష్ణకుమార్, డా మొల్లేటి రామమోహన్, పెద్దేహపు సాయిబాబా, డా. ఎస్ ఆర్ కొల్లూరి, డా కె టి పద్మజ, తదితరులు సత్కారం అందుకున్నవారిలో ఉన్నారు.



# 50 శాతం రిజర్వేషన్‌తో మహిళలకు జగనన్న వరం: ఎంపీ వంగా గీత






- -40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే వ్యక్తి 175 సీట్లలో పోటీ చేయగలడా-ఎంపీ నందిగం సురేష్
- -పెద్దాపురం సామాజిక సాధికార బస్సు యాత్రలో నేతలు

**పెద్దాపురం/గండేపల్లి జనవరి 6 (ప్రభాతవార్త):**

వైయస్ఆర్సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో ఘనంగా సాగింది.పెద్దాపురం వైయస్ఆర్సీపీ కార్యాలయం నుండి బస్సుయాత్ర ప్రారంభమై మున్సిపల్ సెంటర్ వరకు యాత్ర చేపట్టి బహిరంగ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ నందిగం సురేష్,ఎంపీ వంగా గీత ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ కొయ్యే మోషెన్‌రాజు, పెద్దాపురం వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు, ప్రభుత్వ సలహాదారు జూపుడి ప్రభాకర్ లు పాల్గొన్న సమావేశంలో కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ

ప్రజలందరు బాగుండాలనే తపనతో పని చేస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వాలంటే ప్రజలకు నమ్మకం పోయిందని జనాన్ని కేవలం ఒటర్ల కింద చూసే విధానం ఉందేదని కానీ నేడు జగనన్న రాగనే అదే ప్రజల్లో మార్పు వచ్చిందని అన్నారు.

మహిళలకు పెద్ద పీఠ వేస్తూ 50శాతం అవకాశం ఇచ్చారని. నిజమైన పరిపాలన చేస్తున్న వ్యక్తి మన మద్దతని ఇవ్వాలని కోరారు. 2019కి ముందు, 2019 తర్వాత రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలి" అని గీత సూచించారు.పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముంది మీకిచ్చిన హామీలన్నిటిని నేరవేర్చిన ప్రభుత్వం వైసీపీ అని అమ్మఒడి, రైతు భరోసా, ఋణమాఫీ, పింఛన్ వంటి కార్యక్రమాలతో సంక్షేమాన్ని ప్రతిరోజూ గుమ్మం వద్దకు చేర్చామని అదీప్ రాజు పేర్కొన్నారు.ఇలా గుర్తుండే ఒక్క కార్యక్రమమైన చంద్రబాబు చేశాడా అని ప్రశ్నించారు. "మా మేనిఫేస్టోని పట్టుకుని మేం నేరవర్చాము అని వైసీపీ గర్వంగా చెప్పగలము కానీ టీడీపీ చెప్పగలదా గత ప్రభుత్వం నాయకులు చుట్టూ ప్రజలు తిరిగేవాళ్లు నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రజల చుట్టూ నాయకులు తిరిగే పరిస్థితి వచ్చిందని అన్నారు.ఎమ్మెల్సీ కొయ్యే మోషెన్‌రాజు మాట్లాడుతూ

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని అభివృద్ధిని మూడు విభాగాలుగా చూస్తారు, అది రాజకీయం, సామాజికంగా, ఆర్థికంగా అందుకు ఉ దాహరణగా చెప్పుకుంటే జగనన్న ప్రభుత్వం దళితుడినైనే నేను రాజకీయ సమానత్వానికి చిహ్నం బీసీలను, మైనార్టీలను 15 మందిని మంత్రులుగా పెట్టిన ఘనత జగనన్నదేనని నవరత్నాల ద్వారా లంచాలు, వివక్షా లేకుండా ప్రతి కుటుంబానికి ఆర్థికసాయం అందచేస్తున్నామని. కార్పొరేట్ కు ధీటుగా ప్రతి పేదవాడి బిడ్డ చదువుకోవటం చూస్తుంటే సామాజిక న్యాయం అంటే ఇది కదా అనిపిస్తుందన్నారు.

ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయ జీవితమంతా కుట్రలేనని,గతంలో ప్రజారాజ్యంలో పవన్ కళ్యాణ్ ఉన్నప్పుడు చంద్రబాబు ఒక వెన్నుపోటుదారుడని విమర్శించాడని అలాంటివాడు తిరిగి 2014లో చంద్రబాబుకు ఓటేయండని యూటర్న్ తీసుకున్నాడని ఎంపీ నందిగామ సురేష్ ఎద్దేవా చేశారు. చంద్రబాబును సీఎం చేయటం కోసం పవన్ జీవితమంతా కష్టపడుతునే ఉంటాడని చంద్రబాబు అధికారం కోసం ఎస్సీలను, బీసీలను వాడుకునే వాడని 14 ఏళ్ల పెత్తందారి మనసుతో పరిపాలించి నేడు నా బీసీలంటూ చంద్రబాబు మొసలి కన్నీరు కారస్తున్నాడని విమర్శించారు. ప్రజలు తేడాను గమనించాలని వ్యవసాయం, విద్యా, వైద్యా రంగాలన్ని జగనన్న ప్రభుత్వంలోనే బాగున్నాయని మన భవిష్యత్తు జగనన్నే నేడు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచితే ఏ ఒక్క పచ్చ మీడియా చూపించలేదు, కానీ ప్రక్క రాష్ట్రంలో 5 నుంచి 10 లక్షలు చేస్తే సంబరపడిపోతూ ప్రచారం చేస్తున్నారని 14 ఏళ్ల అనుభవం ఉందని, సీనియర్ ని అని చెప్పుకుంటూ తిరిగే చంద్రబాబు సింగిల్ గా 175 నియోజకవర్గాలలో పోటీ చేసే ధైర్యం చేయలేకపోతున్నాడని ఎంపీ నందిగామ సురేష్ దుయ్యబట్టారు.

జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రేమ, దయ కలిస్తేనే జగనన్న.. సమానత్వం చూపించే వ్యక్తి సీఎం జగన్.. అందుకే నేడు సామాజిక సాధికార యాత్ర చేయగలుగుతున్నాం.. ఆర్భాటాలకు పోయే మోదీ, సీని హీరో పవన్ కళ్యాణ్ కావాలా నిరాడంబరంగా ఎదిగే కొద్ది ఒదిగి ఉండే జగన్ కావాలా 40 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి.. ముఖ్యమంత్రి అయితేనే అసెంబ్లీకి వస్తాండంటా ఇది ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయటం కాదా అని విమర్శించారు.

# అమ్మభాష వ్యాప్తి అందరి బాధ్యత:మిజోరం గవర్నర్ హరిబాబు

### తెలుగు మమకార భాష కావాలి : వరప్రసాద్‌రెడ్డి

### విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలతో హోరెత్తిన తెలుగు సభలు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హరిబాబు తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 6,ప్రభాతవార్త:** అమ్మభాష తెలుగు వ్యాప్తికి అందరూ భాద్యత తీసుకోవాలని మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు సూచించారు. తెలుగు భాష పట్ల అభిమానం పెంచుకుని వ్యాప్తి చేయడం, ప్రోత్సహించడం చేయాలన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భాగంగా రెండవరోజు శనివారం ఉదయం రాజరాజ నరేంద్ర వేదికపై నిర్వహించిన కృతజ్ఞతాంజలి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ మన దేశంలో దాదాపు 14 వందల భాషలు ఉన్నాయని అందులో 230 భాషలు ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజన తెగలకు సంబంధించిన భాషలున్నాయని ఆయన చెప్పారు. సుందరమైన భాష తెలుగు అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి వ్యాఖ్యానిస్తే, దేశ భాషలందు తెలుగులెస్స అని శ్రీ కృష్ణదేవరాయలు అన్నారని, ఇక ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ అనే నానుడి తెలుగు భాషకు ఉందని గుర్తు చేశారు. అవధాన ప్రక్రియ మహత్తర తెలుగు భాష సొంతమన్నారు. తెలుగు ప్రాచీన భాషగా కూడా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. కవితలు, కథలు, గేయాలు, హరికథలు, బుర్రకథలు గజల్స్ వంటి ఎన్నో ప్రక్రియలు తెలుగు భాషలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు వంటి మహనీయుల కీర్తనలు, పింగళి, త్రిపురనేని, వంటి కవుల రచనలు తెలుగు భాషకు వన్నె తెచ్చాయన్నారు. అల్లూరి సీతారామరాజు, డొక్కా సీతమ్మ, కందుకూరి, మధునాపంతుల, శ్రీపాద, బోయి భీమన్న వంటి మహనీయులు తెలుగు జాతిలో చిరస్మరణీయులని హరిబాబు పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు ఎన్నో నదులు తెలుగు నేలపైనే ప్రవహిస్తున్నాయని వివరించారు. ఇందులో కాటన్ మహాశయుని కారణంగా గోదావరి నది జలాలు సస్యశ్యామలం చేస్తున్నాయన్నారు. ప్రస్తుతం కొన్ని పరిస్థితులు చూస్తే తెలుగు బలహీన పడుతోందన్న భయం, మన పిల్లలు తెలుగు నేర్చుకోవడం లేదన్న ఆందోళన వ్యక్తమవుతున్నాయని హరిబాబు పేర్కొన్నారు. అందుకే తెలుగుపై అభిమానం పెంచుకుని అందరూ తెలుగు నేర్చుకోవాలని ఆయన అన్నారు. అంతర్జాతీయ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్న డాక్టర్ గజల్ శ్రీనివాస్, డాక్టర్ చైతన్య రాజులను హరిబాబు అభినందించారు. ముఖ్యంగా వర్తమాన కాల సమస్యలను సున్నితమైన తెలుగు భాష ద్వారా గజల్స్ రూపంలో శ్రీనివాస్ సామాన్య ప్రజల్లోకి తీసుకువెళుతున్నారని ఆయన ప్రశంసించారు. మరోపక్క భాషోద్యమాన్ని కూడా తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు మహా సభలకు సహకరించిన శాంతా వసంత ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కెఐ వరప్రసాదరెడ్డి, ఎల్ఐసి సీనియర్ డివిజినల్ మేనేజర్ బి.ప్రసాదరావు, జి.హరికృష్ణ రాధికా దంపతులు, నమస్తే తెలంగాణ కెఎల్ రాజమ్ దంపతులు, గుంటుపల్లి అశ్వర్థ రామారావు, తదితరులను గవర్నర్ చేతులమీదుగా డాక్టర్ చైతన్యరాజు, డాక్టర్ గజల్ శ్రీనివాస్, సత్కరింపజేసి, జ్ఞాపికలు అందజేశారు. తెలుగు అధికార భాష అంటున్నారని నిజానికి మమకార భాష కావాలని శాంతా వసంత ట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కెఐ వరప్రసాదరెడ్డి అన్నారు. మాతృభాష వ్యాప్తి అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో పెట్టేలా హామీ తీసుకోవాల్సి ఉందన్నారు. ఏజాతి ఔన్నత్యమైనా వారి భాష, సంస్కృతి, సంప్రదాయం మీద ఆధారపడి ఉంటుందన్నారు. తెలుగులో ఎంతో వాఙ్మయం ఉందన్నారు. ఎంతోమంది కవులు తమ రచనలతో భాషను సుసంపన్నం చేశారన్నారు. అయితే పరాయిపాలన, విదేశీయుల దాడి వలన ఆర్థికంగానే కాకుండా భాష, సంస్కృతి పరంగా మనం ఎంతో కోల్పోయామన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ పరాయిపాలన వాసనలు పోకపోవడం వలన సుమతీశతకం,వేమన శతకం, రామాయణ, మహాభారతాలు పక్కన పెట్టేసి పక్కదారి పడితే సంస్కృతి ఏమౌతుందని ఆయన ప్రశ్నించారు. మన జీవనదులను స్త్రీ రూపంగా గంగమ్మ, గోదారమ్మ, కృష్ణమ్మా, నర్మదమ్మా అని పిలుస్తామని అలాగే భాష కూడా స్త్రీ రూపంగా భావించి అమ్మ భాషగా చెబుతామని ఆయన విశ్లేషించారు. మాతృభాషలో చదివితే పనికి రాకుండా పోతామని దురభిప్రాయం కల్గిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. భాషను మనం కాపాడాల్సిన అవసరం లేదని ఎందుకంటే భాషే మనల్ని ఉద్ధరించి కాపాడుతుందని డాక్టర్ వరప్రసాదరెడ్డి అన్నారు. తేనెలొలుకు పలుకు, చిలుక పలుకు, ఆమనీ, యామిని, వంటి పొందికైన పదాలతో పిల్లలకు మన భాష పట్ల మమకారం పెంచితే సరిపోతుందని ఆయన సూచించారు. పద్యం అనేదది కేవలం తెలుగు భాషలోనే ఉందని, ఇంకా ఎంతోమంది సుకవులు మన భాష ఉన్నతికి ఎన్నో రచనలు చేస్తూనే ఉన్నారని ఆయన చెబుతూ మనం కూడా భాష పట్ల మమకారం పెంచుకోవాలని ఆయన అన్నారు. తెలుగు భాషా వ్యాప్తికి మన రచనలను హిందీలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. దేశంలో ఐదు హిందీ రాష్ట్రాలున్నాయని, రాష్ట్ర విభజన తర్వాత తెలుగు రాష్ట్రాలు రెండుకు చేరాయని ఈ విధంగా తెలుగు జాతి విడిపోవడం కాకుండా విస్తరించిందని పేర్కొన్నారు. తెలుగు భాషలో ఉన్న అవధానం, పద్యం ప్రక్రియలు ఏ భాషలోనూ లేవని ఆయన గుర్తుచేస్తూ, తెలుగు అష్టావధానాన్ని రాజమండ్రికి చెందిన హిందీ అధ్యాపకులు డాక్టర్ చేబోలు శేషగిరిరావు హిందిలో రాజమండ్రిలోనే అష్టావధానం చేశారని ఆయన గుర్తు చేశారు. తాను కూడా కొన్ని రచనలను హిందీలోకి అనువదించానని ఆయన చెప్పారు. మన భాషలోని గొప్పతనాన్ని, మనవారి ఔన్నత్యాన్ని ఇతర ప్రాంతాల వారికి తెలియజెప్పడానికి అనువాదం అవసరమన్నారు. రంగస్థలం మీద నాటకాలు, హరికథలు, సినిమాలు చూడటం వలన సాహిత్యం చదవడం వలన మన తరానికి తెలుగు భాష పట్ల మమకారం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. మన సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి ఎక్కువ కృషి జరగాలని డాక్టర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. ఇంతమంది విద్యార్థులు హాజరైన నేపథ్యంలో ఈ మహాసభలు నూటికి 150 శాతం విజయవంతమయ్యాయని ఆయన కితాబిచ్చారు.

**మహాసభల నిర్వహణ అభినందనీయం ..**

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ కళలకు కాణాచి, సాంస్కృతిక రాజధాని అయిన రాజమండ్రిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్, డాక్టర్ చైతన్యరాజు ఈ మహాసభల ద్వారా తెలుగుకి వెలుగు తెస్తున్నారని అభినందించారు. నమస్తే తెలంగాణ వ్యవస్థాపకులు కెఎల్ రాజమ్ మాట్లాడుతూ దేశవిదేశాల్లో ఉన్న 10 కోట్ల మంది తెలుగు ప్రజలను కలిపేది తెలుగు భాషేనన్నారు. అమ్మభాష నేర్చుకోవాలని చైతన్య విద్యాసంస్థల అధ్యక్షులు డాక్టర్ కెవివి సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ ఈ మహాసభలలో మూడు వేదికలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు టిటిడి సహకారంతో చతుర్వేద మహాయాగం పేరిట తిరుమల శ్రీవారి సన్నిధిలో ఏవిధంగా సేవలు జరుగుతాయో అలాగే ఇక్కడ కూడా ఐదు రోజులపాటు చేసున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రరాయ్ దంపతులు, పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, మాజీమంత్రి పివి రాఘవులు, మంతెన కేశవరాజు, పైడా కృష్ణమోహన్, పెనుమత్స సూర్యనారాయణరాజు, యుకె విశ్వనాథరాజు, బొమ్ముల దత్తు, తెలుగు మహాసభల సమన్వయకర్త సునంద రమేష్, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సలహాదారులు కె.రాంప్రసాద్, ఆకుల ప్రకాష్, కోట్ల కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


శనివారం రాజమహేంద్రవరంలో ఎవివి ప్రసాద్‌ను సత్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి భవాని ప్రసాద్

# భాషకు పత్రికలే ప్రాణం

### వార్త సహ సంపాదకులు ప్రసాద్

## తెలుగు భాష సజీవంగానే ఉంటుంది

### ఎపి హైకోర్టు విశ్రాంత జడ్జి భవానీ ప్రసాద్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 6, ప్రభాతవార్త:** తెలుగు భాష సజీవంగానే ఉంటుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ అన్నారు. రాజరాజ నరేంద్ర వేదికపై శనివారం మద్యాహ్నం పత్రికా సాహిత్య సదస్సుం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాలొన్న జస్టిస్ భవానీప్రసాద్ మాట్లాడుతూ తెలుగు పత్రికలను కొని చదివి ప్రోత్సహించాలన్నారు. తెలుగు నేర్చుకోవడమే కాకుండా రాయడం, మాట్లాడటం విస్తృతంగా అలవాటు చేసుకోవాలని తద్వారా తెలుగు జాతికి కీర్తి పెంచాలని ఆయన సూచించారు. తెలుగు భాషకు పత్రికలే ప్రాణమని వార్త సహ సంపాదకులు ఎవివి ప్రసాద్ అన్నారు. పత్రికలు లేకుంటే భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. నాడు ఇంగ్లీష్ నేర్చుకోవాలంటే ఆంగ్ల పత్రికలు చదివే వారున్నారు. జ్యోతి సంపాదకులు నాంపల్లి శ్రీనివాసశర్మ, ఆంధ్రపత్రిక సంపాదకులు మా శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గేయ సాహిత్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆంధ్రప్రదేశ్ విశ్రాంత న్యాయమూర్తి భవాని ప్రసాద్ చేతులమీదుగా సన్మానించి సత్కరించారు.

## పారిశుధ్య కార్మికులతో మరో సారి ప్రభుత్వ చర్చలు విఫలం

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పారిశుధ్య కార్మికులతో ప్రభుత్వ చర్చలు అసంపూర్ణగా ముగిసాయి.ప్రభుత్వ తమ డిమాండ్లు అంగీకరించనున్నందున చర్చలు విఫలమైనట్లు సీఐటీయు రాష్ట్ర నేత వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. మంత్రి సత్యనారాయణ నేతృత్వంలో పారిశుధ్య కార్మికులను చర్చలకు పిలిచారు.ఈ చర్చలో కనీసం బేసిక్ 21వేలుపై అదనం రూ.3000లు పెంచాలని డిమాండ్ చేయాలని కోరామన్నారు పారిశుధ్య కార్మికుల సమస్యలపై మరో సారి బేటీ అవుతామన్నారు. యాక్సిడెంటల్ డెత్స్ విషయంలో రూ.5 నుంచి ఏడులక్షలకు పెంచటానికి అంగీకరించామని తెలిపారు..నేటి చర్చలో కార్మికలకు కాల్వలు,బాత్రూం క్లీనర్స్ సేవరేజ్,గార్బేజ్ సిబ్బం ది, మలేరియా వర్కర్స్ వంటి 10క్యాటగిరిల వారికి రూ.21వేల కనీస వేతనం ఇస్తామన్నామన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.15వేల,అలవెన్స్ స్ధానంలో మొత్తం జీతంగా పరిగణించాలని అని అడిగారు,నాన్ పీహెచ్ వర్కర్లు సంబంధించిన క్యాటగిరిల సమస్యలు అన్నింటిని వారం.10 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చామన్నారు, కార్మికులు ప్రభుత్వ డిమాండ్స్‌ను అంగీకరించడం లేదని సీఐటీ రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు తెలిపారు.సమస్యలు పరిష్కరిం చేందుకు తమ ఆందోళ చేస్తామన్నారు.

## ప్రజాసంక్షేమం-అభివృద్ధి కోసం ప్రధాని మోడి అవిరళ కృషి : కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవార్


వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని జ్యోతిప్రజ్వలనచేస్తున్న కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి భారతి ప్రవీణ్ పవర్

**జగ్గయ్యపేట, జనవరి 6, ప్రభాతవార్త :** దేశ ప్రజల ప్రజాసంక్షేమం-అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోడి అవిరళ కృషి చేస్తున్నారని, ఇంతకు ముందెన్నడూ అమలుచేయని వినూత్న పథకాలను ప్రధాని ప్రవేశపెట్టారని కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి భారతి పవర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో శనివారం ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత పట్టణ శివారులోని తొర్రగుంటపాలెంలో కొత్తగా నిర్మించిన వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంత్రి సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన నిర్మాణానికి కేంద్ర ఊసులేకుండా పేరు ఎలా పెట్టారంటూ అధికారులను ప్రశ్నించారు. హెల్త్ సెంటర్‌ను పరిశీలించి ఎక్కడా కనీసం ప్రధాని ఫోటో కూడా లేకుండా అంతా రాష్ట్ర ప్రభుత వ్వమే చేస్తున్నట్లు ఇలా ఎందుకు చేశారని సంబంధిత అధికారులను నిగ్గదీశారు. రెండు రోజుల్లో తీరు మార్చుకోవాలని లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పట్టణశివారులో షేర్‌మహ్మద్‌పేట క్రాస్‌రోడ్ వద్దవున్న పద్మసుందరి కళావేదికలో వికసిత భారత సంకల్పయాత్రలో పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాలను ప్రారంభించారు. కాగా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలపై టిడిపి నేత అన్నెపాగ కిషోర్‌బాబు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీల మైనింగ్, కాలుష్యం, అనుమతిల్లేకుండానే కెమికల్ ఫ్యాక్టరీలు కొనసాగటం, భూగర్భ జలాలు కలుషితమై ఇబ్బందులు పడటం, పశువులు, పక్షులు కలుషిత నీటి వలన చనిపోతుండటం, ఇఎస్ఐ ఆసుపత్రి లేకపోవటం, నియోజకవర్గ పరిధిలో ఏఐఐఎంఎస్ ఆసుపత్రి కూడా లేకపోవటంపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యేట్లు చూడాలని కోరారు. కార్యక్రమాల్లో పలువురు జిల్లాఅధికారులు, బిజెపి జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ మెన్నె శ్రీనివాసరావు, కోకన్వీనర్ బొడ్డు మల్లిఖార్జునరావు, న్యాయవాది అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పరిటాల కుటుంబం రాప్తాడులో రక్తం పారించింది

### మరోమారు ఆలోచించండి.. సాయం చేసిన జగనన్నకు అండగా నిలవండి

### ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి


నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో :** 2019 ఎన్నికల్లో మీ ఓటు వృథా కాలేదు. మీరు వేసిన ఓటు పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చింది. మీరు వేసిన ఓటు ఉచిత బోర్లకు శ్రీకారం చుట్టింది. మీరు వేసిన ఓటు డ్వాక్రా రుణాలను మాఫీ చేసింది. మీరు వేసిన ఓటు 45 నిండిన మహిళలకు అండగా నిలిచింది అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఎంసి పల్లి, కొండాపురం, పేరూరు, నసనకోట, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి గ్రామాల్లో శనివారం కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 2014-2019 వరకు నన్ను రామగిరి మంలంలోకి రానియ్యలేదు. ఎన్నిసార్లురావాలనుకున్నా ఎన్.ఎస్ గేటు వద్దే పోలీసులు ఆపేసేవారు. రామగిరి మండలంలోకి నువ్వు రాకూడదని చెప్పారు. ఎస్‌పిని కలిసినా, కలెక్టర్‌ను కలిసినా ఉపయోగం లేకుండా పోయింది. దాని పర్యావసనం 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తెలిసొచ్చింది. వారు నన్ను ఈ మండలానికి రానీయకపోయిండొచ్చు కానీ మీ గుండెల్లో నుంచి నన్ను తీసేయలేకపోయారు అని ఎమ్మెల్యే వెల్లడించారు. మీ బిడ్డ తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి రామగిరి మండలంలో మొదలు పెట్టిన ఉచిత బోర్లు అనేది శాసనమైన రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతోంది. పాదయాత్రలో జిల్లాకు రాప్తాడు నియోజకవర్గానికి వచ్చిన సమయంలో వైఎస్ జగనన్నకు ఉచిత బోర్లు అంశాన్ని కొందరు తీసుకెళ్లారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించిన మన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలోనూ పెట్టారని గుర్తు చేశారు. ఆ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జగనన్న ఆశీస్సులు, మీ అందరి సహకారంతో పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకువచ్చి నిరూపించా అన్నారు. ఇన్నేళ్లుగా పరిటాలకుటుంబానికి ఓటు వేశారో ఏమి చేశారో చెప్పండి, ఎంతసేపు వారి గురించి చెప్పుకోవడం, మా చుట్టూ ఉన్నండి, మా వెనుకాల ఉండండి అని చెబుతున్నారు తప్ప చేసిందేమీ లేదన్నారు. ఒకసారి ఆలోచించండి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారు. మరోమారు ఆలోచించండి. సాయం చేసిన జగనన్నకు అండగా నిలవండి, జనాలు ఓట్లు వేసివేసి పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి ఈ రోజు 2 వేల ఎకరాలకు చేరుకుంది. రాప్తాడు నియోజకవర్గాన్ని పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంది. ఇప్పటికే ధర్మవరం టికెట్ కావాలని ధర్నా చేస్తున్నారు. 2026 నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మళ్లీ పెనుకొండకు వెళ్లిపోతారు. రెండుసార్లు నేను ఓడినా నియోజకవర్గం విడిచి పారిపోలేదు. కష్టంలోనూ సుఖంలోనూ మీతో పాటే మీకు తోడుగానే ఉన్నా అన్నారు. అప్పటి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. మైకులు పెట్టుకుంటే చాలా పరిటాలరవి అట్ల చేసినాడు ఇట్ల చేసినాడు అని మాట్లాడతారు, ఆయన చేసిందేమీ లేదు. రక్తం పారించాడు. వాళ్ల హయాంలో దుర్మార్గాలు, దోపిడీలు, హత్యలు, దౌర్జన్యాలు, జరిగాయన్నారు. మన హయాంలో ఎక్కడైనా రకర్తం చుక్క పడిందా..?అని ఎమ్మెల్యే వెల్లడించారు.


ఘనవ్యర్థాల నిర్వహణపై వర్క్‌షాపును ప్రారంభిస్తున్న పంచాయతీరాజ్‌శాఖ ప్రధానకార్యదర్శి రాజశేఖర్

# చెత్తనుండి సంపద సృష్టించేందుకు కృషిచేయాలి

**విజయవాడ(గన్నవరం), జనవరి 6, ప్రభాతవార్త :** మున్సిపాలిటీలు, గ్రామాల్లో వచ్చే ఘనవ్యర్థాల నుండి సంపదసృష్టించేందుకు అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్రపంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రధానకార్యదర్శి బి.రాజశేఖర్ తెలిపారు. తడిచెత్త నుండి ఎరువును తయారు చేయటం, పొడిచెత్తను రీసైక్లింగ్‌కు పంపిచటం ద్వారా చెత్తసమస్యను నివారించవచ్చున్నారు. గ్రామీణాభివృద్ధిశాఖ, స్వచ్ఛాంధ్రకార్పోరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని అమ్మ కళ్యాణమండపంలో శనివారం ఇంటిగ్రేటెడ్ అండ్ సస్టైనబుల్ సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎస్ఎల్ఆర్‌యం) ప్రాజెక్టు నమూనాలపై జిల్లా అధికారులకు ఒకరోజు వర్క్‌షాపు నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాలు పట్టణాల్లో చెత్తసమస్య అధికమైందని, దీనిని నివారించేందుకు చెత్తనుండి సంపదసృష్టించేందుకు కొత్తకొత్త పద్ధతులు అవలంబించాలని రాజశేఖర్ ఈసందర్భంగా సూచించారు. చెత్తనుండి సంపద సృష్టించేందుకు అవసరమైన అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రభత్వం కృషిచేస్తుందన్నారు.

ఈసందర్భంగా ఘన, నీటి వ్యర్థాల నిర్వహణపై టాటాట్రస్ట్ ప్రతినిధి మనోజ్ వివరించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛాంధ్రకార్పోరేషన్ యండి గంధం చంద్రుడు, ఎస్ఎల్ఆర్‌యం వ్యవస్థాపకులు సి.శ్రీనివాసన్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ సూర్యకుమారి, ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, ఆన్‌లైన్ విధానంలో పలు జిల్లాల కలెక్టర్‌లు పాల్గొన్నారు.

# వెల్లువెత్తిన భవానీ మాలధారులు

### నగరమంతటా దుర్గమ్మ, శరణుఘోష, సౌకర్యాలపై ఇఓ పరిశీలన

**ఇంద్రకీలాద్రి, జనవరి6, ప్రభాతవార్త:** భవానీ మాలలు ధరించి భక్తితో ఇంద్రకీలాద్రికి తరలివచ్చే భక్తజనం వెల్లువలా మారింది. శనివారం పెద్దఎత్తున భవానీలు దుర్గమ్మ ఆలయానికి తరలివచ్చారు. అక్కడ గిరి ప్రదక్షిణగావిస్తూ జై దుర్గ నామస్మరణలతో ఉప్పొంగిన ఉత్సాహంతో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలన్ని కలియతిరుగుతూ భక్తులకందుతున్న సౌకర్యాలను ఎక్కడికక్కడ పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**నిత్యాన్నదానానికి రు.1లక్ష విరాళం :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో నిత్యం నిర్వహించే అన్నదాన పథకానికి బాపులపాడు కు చెందిన వడ్డి త్రివేణి కుమార్, కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని శనివారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.


గిరి ప్రదక్షణ చేస్తున్న భవానీలు

**మూడో రోజు 65 వేలమంది భక్తులకు దర్శనం:** ఇక భవానీ దీక్షలు విరమణలు ప్రారంభమయిన శుక్రవారం మూడోరోజు సుమారు 65 వేలమంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఇఓ కెఎస్ రామారావు మీడియాకు శనివారం వెల్లడించారు. 2.85లక్షల లడ్డూ ప్రసాదం భక్తులు కొనుగోలు చేశారన్నారు. 13080మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారన్నారు. 11 వే ల 700మంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాన్ని అందజేశామన్నారు.

## మంగళగిరి వైసిపి టిక్కెట్ నాదే: గంజి చిరంజీవి

**ప్రభాతవార్త ప్రతినిధి, విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా తానే పోటీ చేస్తానని, వైసిపి టిక్కెట్ తనకే ఇస్తారని మంగళగిరి వైసిపి ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి స్పష్టం చేసారు. శనివారం సోషల్‌మీడియాలో వస్తున్న కథనాలపై పలువురు మీడియా ప్రతినిధులు చిరంజీవిని ప్రశ్నించగా ఆయన పై విధంగా స్పందించారు. సోషల్ మీడి యాలో వస్తున్న కథనాలన్ని దుష్ప్రచారాలుగా ఆయన తోసిపుచ్చారు. వీటిని ప్రజలు ఎవరూ నమ్మవద్దని సూచించారు. చేనేతవర్గానికి చెందిన తనకు మంగళగిరి నుండి పోటీచేసే అవకాశం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారని దానిని ఓర్వలేని కొందరు లేనిపోని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరి వైసిపిలో విబేధాలు లేవని అందరూ ఒక్కతాటిపై కలిసికట్టుగా పనిచేస్తున్నామని ఆయన వివరించారు.




రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకుంటున్న విద్యార్థిని సాయి అపర్ణ

## కృషి పట్టుదలకు తార్కాణం సాయి అపర్ణ

**అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో:** జెఎన్టఇయులో టాపర్లకే టాప్ గేట్స్ సవిద్యార్థిని.. కృషి పట్టుదల, దీక్షతో ఏదైనా సాధించ వచ్చునని, అటానమస్ గుత్తి గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల, విద్యార్థిని సాయి అపర్ణ నిరూపించింది. శనివారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతాకాన్ని పొందింది. గుంతకల్లుకు చెందిన ఈమె గేట్స్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఇంజినీరింగ్ విద్య నభ్యసించింది. యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవంలో, 72 ఇంజినీరింగ్, 39 ఫార్మసీ, 23 ఎంబిఎ కళాశాలలు ఉండగా, వారిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు 71 మంది స్వర్ణ పతకాలు సాధించారు. అయితే విద్యార్థిని అపర్ణ 93.26 శాతంతో టాపర్లకే టాపర్‌గా నిలిచారు. శనివారం యూనివర్సిటీ స్నాతకోత్సవంలో, ఈమె రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.

# వీల్‌చైర్‌లో ప్రపంచాన్ని చుట్టేసింది..



ప్రతి ఒక్కరూ ఎన్నో కలలు కంటారు. వాటిని నెరవేర్చుకోవడానికి ప్రణాళికలు కూడా వేసుకుంటారు. తీరా అమలు పరిచే సమయానికి ఏదో ఒక అవాంతరం ఎదురవుతుంటుంది. దీంతో అవి కలలూనే మిగిలిపోతాయి. ఇలాంటి పరిస్థితి చాలామందికి ఎదురవుతుంది. కానీ, కొంతమంది సమస్యలను లెక్కచేయకుండా తమ కలను నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఇందులో ముంబయికి చెందిన పర్విందర్ చాల్లా ముందు వరుసలో ఉంటారు. 22 ఏళ్ల వయసులోనే ఎముకల వ్యాధి కారణంగా వీల్‌చైర్‌కే పరిమితమైన ఆమె. ఇప్పుడు సోలో ట్రావెలర్‌గా ప్రపంచాన్ని చుట్టేస్తున్నారు. ఇప్పటివరకు వీల్‌చైర్‌లోనే 59 దేశాలను చుట్టేశారు. ఈ క్రమంలో ఆమె గురించి మరిన్ని వివరాలను ఆమె మాటల్లోనే తెలుసుకుందాం...

**అమ్మ గుర్తించింది....** మాది పంజాబ్‌లోని లుధియానా ప్రాంతం. నేను ఆరో తరగతి చదువుతున్నప్పుడే మేము ముంబయికి వచ్చేశాం. నా బాల్యమంతా ఆటపాటలతో సాఫీగానే సాగింది. ఓ రోజు నేను భోజనం చేస్తుండగా నా దవడను సరిగా ఆడించలేకపోతున్నట్టు అమ్మ గుర్తించింది. ఆ విషయం నాకు కూడా అర్థం కాలేదు. అప్పుడు నా వయసు 15 ఏళ్లు. అసలు సమస్య ఏంటో తెలుసుకోవాలని హాస్పిటల్‌కు వెళ్లాం. వాళ్లు పలు పరీక్షలు చేసి రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ అనే సమస్య ఉన్నట్టు చెప్పారు. ఎముకలు, కీళ్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్య ఇది. అప్పటినుంచి కొంతకాలం పాటు మందులు వాడాను. ఓ రోజు సోదరి వివాహానికి హాజరయ్యా. కుటుంబ సభ్యులంతా డ్యాన్సు చేస్తూ కోలాహలంగా ఉన్నారు. దాంతో నేను కూడా వారితో కలిసి డ్యాన్స్ చేద్దామని ప్రయత్నించా. కానీ, నా కాలిని కొంచెం కూడా చదపలేకపోయాను. విపరీతమైన నొప్పి వచ్చింది. అప్పటినుంచి సమస్య పెరిగితే కానీ, కొంచెం కూడా తగ్గలేదు. కొంతకాలం తర్వాత నడవడం కూడా కష్టమైంది. ఒకానొక సమయంలో నడుమును కూడా పక్కకు తిప్ప లేకపోయేదాన్ని. బలవంతంగా ప్రయత్నిస్తే విపరీతమైన నొప్పి వేధించేది. ఎన్ని మందులు వాడినా ఫలితం లభించలేదు. దాదాపు రెండేళ్ల పాటు మంచానికే పరిమితమయ్యాను.

**ఆయుర్వేద చికిత్సతో...** ఎప్పుడైతే నేను పక్కకు కూడా తిరగలేకపోయానో అప్పుడే ఇక నేను వీల్‌చైర్‌కు పరిమితమవ్వాల్సిందేనని అర్థమైంది. అలాంటి కఠిన సమయంలో అమ్మ నాలో ధైర్యం నింపింది. భగవంతుడిని ప్రార్థించు తప్పకుండా సహాయం చేస్తాడు అని నాకు భరోసానిచ్చింది. కొంతకాలం తర్వాత తెలిసిన వారి సలహాతో ఆయుర్వేద చికిత్స తీసుకున్నా. దాని వల్ల నొప్పి కొంచెం తగ్గింది. ఆపై వీల్‌చైర్ సహాయంతో బయటకు వెళ్లడం మొదలుపెట్టా. అప్పుడే ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా ఉద్యోగం చేద్దామనుకున్నా. ఆ ప్రయత్నంలో ఓ కాల్ సెంటర్‌లో ఉద్యోగమొచ్చింది. వీల్‌చైర్‌లోనే రోజూ ఆఫీస్‌కెళ్లి వచ్చేదాన్ని. దాంతో నాకు కొంత ఉపశమనం లభించేది.

**ఆ బహుమతిలో పునర్జన్మ....** ఓ రోజు మా స్నేహితులు జమ్మూకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయానికి వెళ్దామని అన్నారు. వీల్‌చైర్‌కే పరిమితమైన నాకు ఇతర ప్రదేశాలకు వెళ్లడం ఎలా సాధ్యమవుతుందని' వెళ్లనన్నా. అయినా వారు బలవంత పెట్టడంతో హెలికాప్టర్‌లో అక్కడికి వెళ్లాం. ఈ మొత్తం ప్రయాణంలో వివిధ సందర్భాల్లో నాకు పలువురు సహాయం చేయడంతో ఆ జర్నీ విజయవంతమైంది. అంతేకాదు.. ఈ ప్రయాణం నాలో ఆత్మవిశ్వాసాన్ని కూడా నింపింది. నేను కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లగలనన్న నమ్మకం కలిగింది. ఆ ధైర్యంతోనే నా సోదరితో కలిసి దుబాయికి వెళ్లా. అక్కడ మరో సోదరి, ఆమె భర్త ఆటోమేటిక్ వీల్‌చైర్‌ని బహుమతిగా ఇచ్చారు. అది నాకు మరింత సౌకర్యవంతంగాఅనిపించింది. ఇతరుల సహాయం లేకుండానే ముందుకు వెనక్కి వెళ్లడానికి అనువుగా ఉండడంతో దాని సహాయంతోనే ఒంటరిగా కేఫేలు, మాల్స్‌కు వెళ్లా. అప్పుడు నాకు పునర్జన్మ ఎత్తిన ఫీలింగ్ కలిగింది. నా సంతోషం ఇందులోనే దాగుందని అనిపించింది. అందుకే ప్రపంచాన్ని చుట్టేయాలనే నిర్ణయం తీసుకున్నా.

**ప్రతికూలతలు ఎదురైనా....** నేను నలభైల్లో ఉన్నప్పుడు నా ప్రపంచయాత్ర ప్రారంభించా. మొదట ఒంటరిగా బాలీకి వెళ్లాను. అక్కడ అనేక ప్రాంతాలను సందర్శించాను. కొన్నిప్రతికూలతలుఎదురైనా నా ప్రయాణం విజయవంతమైంది. ఆ స్ఫూర్తితోనే ప్రపంచంలోని వివిధ దేశాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నా. అయితే మొదట్లో వీల్‌చైర్‌లో వెళ్లడం వల్ల కొన్ని



ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆపై అవి పునరావృతం కాకుండా వెళ్లే ప్రాంతం గురించి ముందే లోతుగా తెలుసుకునేదాన్ని. నాకు కావాల్సిన సౌకర్యాలన్నీ అక్కడ ఉన్నాయని తెలుసుకున్న తర్వాతే జర్నీ ప్రారంభిస్తున్నా. అలా ఇప్పటివరకు 59 దేశాల్లో ఒంటరిగానే ప్రయాణించాను. అయితే చాలామంది 'ఒంటరిగా వెళుతున్నావు. నీకు బోర్ అనిపించదా? అని అడుగుతుంటారు. కానీ, ట్రావెలింగ్ చేయడం వల్ల నాకు సంతోషం, మానసిక ప్రశాంతత దొరుకుతుంది. ఈ రోజుల్లో చిన్న సమస్య వస్తేనే దిగులు పడే వారు చాలామంది ఉన్నారు. అలాంటిది వీల్‌చైర్‌కే పరిమితమైనా..అటు ఉద్యోగం చేస్తూనే, ఇటు ఒంటరిగా దేశాల్ని చుట్టొస్తోన్న పర్విందర్ కథ ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ❑

# 22వ పాశురం



అంగణ్ మా జ్ఞాలత్త రశర్ అభిమాన బంగమాయ్
వన్దు నిన్ పళ్ళిక్కట్టి ట్కీళే
శంగ మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయిదోమ్
కింగిణివాయ్ చ్చెయ్‌త తామరైప్పూప్పోలే
శెంగణ్ శిఱిచ్చిఱిదే యేమ్మేల్ విళియావో తింగళు
మాదిత్తియను మెళున్దాఱ్పోల్
అంగణిరండుంగొ ణ్డెంగళ్ మేల్ నోక్కు తియేల్
ఎంగళ్‌మేల్ శాబమిళిన్దేలో రెమ్బావాయ్॥

ఇరవై రెండవ పాట

సర్వము తామని సర్వేష తామని
అవని అంతయు తమ దన్న అహము చేత
విర్రవీగెడు రాజాధిరాజులంత వచ్చిదూరిరి
సర్వలోకైకనాథ నీపాదపీటకిందఅల్లనల్లన

## తిరుప్పావై

శశిసూర్యులవతరించినయట్లు
మెల్లమెల్లన నీ కనుల కమలాలు విప్పి
చల్లచల్లగ కరుణ వర్షించు కమలనాథ
జలకమాడాలి మనమంత జగన్నాథ
జన్మజన్మాల మా పాపమంతరించ
మేమునోచిన మానోము పంటపండ.

**భావం:** సుందరమైన, విశాలమైన ప్రదేశములను ఏలుతున్న, ఎంతోమంది రాజులు తమకంటే గొప్పవారు లేరని అహంకారమును వీడి, తాము జయించిన సార్వభౌముని సింహాసనము క్రింద సమూహములు చేరినట్లు, మేము కూడా నీ సింహాసనము క్రింద గుంపులు గుంపులుగా చేరినాము. గోపికలు కృష్ణునితో అంటున్నారు. చిరుగంట ముఖ మువలె విడియున్న తామరపూలను పోలిన, వాత్సల్యముతో ఎర్రగా నున్న, నీ కనులను మెల్ల మెల్లగా విచ్చి మాపై ప్రసరింపచేయుము. సూర్యచంద్రులు ఆకాశములో ఒకేసారి కనబడితే ఎంత ఆనందం ఉంటుందో, ఆ అందము గల నీ రెండు నేత్రములు మాపై పడునట్లు చేయి. అప్పుడు ఏవైన శాపములుంటే అవి తొలగి పోతాయని వెలుపలి గోపికలు కృష్ణునితో చెపుతున్నారు! **ఫలం:** అహంకారం నశిస్తుంది.❑

# తాజాదనం ఎక్కువసేపు..



ఎంత మదిదోచే పెర్‌ఫ్యూమ్ అయినా.. కాసేపటికే దాని ప్రభావం తగ్గిపోతుంది. అలా కాకుండా ఎక్కువసేపు పరిమళాలు వెదజల్లుతూ.. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచాలంటే..

**చెవుల వెనుక :** ఇక్కడ చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. సువాసన నిలిచి ఉండాలన్నా, వ్యాపించాలన్నా పరిమళాన్ని అక్కడ స్ప్రే చేయాలి. పార్టీలు, వేడుకలప్పుడు.. ఆత్మీయులతో కాస్త దగ్గరగా మసులుతుంటాం కాబట్టి ఈ విధంగా ప్రయత్నించి చూడండి. అలాగని అతిగా ఉపయోగించొద్దు. చర్మానికి హాని కలగొచ్చు. తలనొప్పి వంటి సమస్యలూ ఎదురవుతాయి.

**మెడ చుట్టూ :...** ఇక్కడ రక్తనాళాలు చర్మ ఉపరితలానికి దగ్గరగా ఉంటాయి. అందుకే మెడ దగ్గర స్ప్రే చేస్తే పరిమళం చక్కగా వ్యాపిస్తుంది. ఎక్కువ సేపు ఆ తాజాదనం నిలిచి ఉంటుంది. కానీ రాళ్లు పొదిగిన ఆభరణాలపై పడితే వాటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది.

**మణి కట్టు :** చర్మం సున్నితంగా ఉంటుందిక్కడ. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనుక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ స్ప్రే చేస్తే సుమాసన చుట్టుపక్కలకు సులభంగా వ్యాపిస్తుంది.❑

# చలి పనిపట్టే నెయ్యి

జలుబు, దగ్గు, జ్వరం.. ఎవరిని పలకరించినా ఈ సమస్యలు కామన్. మరి వీటి నుంచి ఉపశమనం పొందాలంటే? నెయ్యి వాడి చూడండి..



- నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని మెరుగుపరిచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరాన్ని ఉత్తేజపరుస్తాయి. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అందుకే రోజువారీ ఆహారంలో నెయ్యికీ చోటివ్వండి.
- ఈ కాలంలో చర్మం పొడిబారినట్టుగా ఉంటుంది కదా! నెయ్యిని ఆహారంలో చేర్చుకుంటే.. చర్మానికి తగినంత తేమ అంది నిగనిగలాడుతుంది. దీనిలోని ఎ,డి,ఇ,కె విటమిన్‌లు శరీరకొవ్వులలో సులభంగా కరిగి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చలికాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. రోజూ మోతాదుకు మించకుండా నెయ్యిని తీసుకోవడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది.
- శీతాకాలంలో జీర్ణవ్యవస్థ కాస్త మందకొడిగా ఉంటుంది. అదే మొదటిముద్దలో చెంచా నెయ్యిని చేర్చుకుని చూడండి. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు.. ఆహారం నుంచి పోషకాలనుగ్రహించడానికి దోహదపడతాయి. ❑

# పెద్దలు జాగ్రత్త

చలివేళ.. ఇంట్లో పసిపిల్లలు ఉంటే ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటాం? వృద్ధులనీ అంతే సంరక్షించుకోవాలి. లేదంటే.. అనారోగ్యాలు పొంచి ఉంటాయి. కాబట్టి...

అసలే చలి పెరిగిపోతుంది. శీతగాలులకు కీళ్లనొప్పులు, అజీర్తి, జలుబు, దగ్గువంటివి పెద్దవాళ్లని ఇబ్బంది పెడతాయి.



గాలిలోని చెమ్మదనం శ్వాస సంబంధిత సమస్యలను తెచ్చిపెడతాయి. వాటిని దూరంగా ఉంచడానికి వారి గది వెచ్చగా ఉండేలా చూడాలి. పొడిగా, తేలిక, వదులుగా ఉండే వస్త్రాలతోపాటు స్వెటర్ ధరించేలా చూడాలి. తడిలోకి వీలైనంత వరకూ వారిని వెళ్లనివ్వొద్దు.

**ఉత్సాహంగా ...** చల్లదనానికి స్తబ్దుగా ఉండటం సాధారణమే. అలాగని వాళ్లనలా వదిలేయొద్దు. ఉత్సాహంగా ఉండేలా చూడాలి. వాళ్లకి నచ్చిన పాటలు వినిపించడం, పుస్తకాలు తెచ్చివ్వడం వంటివి చేయాలి. చాదస్తమని చాలామంది వారితో మాట కలపడానికి ఇష్టపడరు. కానీ ఆ ఒంటరితనం వారికి కుంగుబాటును తేగలదు. సరదాగా దగ్గర కూర్చొని కబుర్లు చెప్పండి. వాళ్ల అనుభవాలను తెలుసుకోండి. వాళ్లతో కలిసి చిన్నచిన్న వ్యాయామాలు చేస్తే ఇంకా మంచిది. మనసు, శరీరం ఉత్సాహంగా మారతాయి. శరీరానికి రక్తప్రసరణ బాగా జరిగి ఆక్సిజన్ స్థాయులు మెరుగవు తాయి. ఈ కాలంలో వచ్చే ఆందోళన, ఒత్తిడి వంటివీ దూరమవుతాయి.

**ఆహారంగా...** వృద్ధులకు వేడివేడిగా తాజా ఆహారాన్నే అందించాలి. తేలికగా జీర్ణమయ్యేలా సూపులు, రసం, పెరుగు వంటివి పెడితే మేలు. ఇవి శరీర ఉష్ణోగ్రత తగ్గకుండా చూస్తాయి. అలాగే మసాలాలు, కారానికి దూరంగా ఉండాలి. చలి ఎక్కువగా ఉంటే దాహమనిపించదు.కానీ గోరువెచ్చని నీరు కనీసం 2 లీటర్లు అయినా తీసుకునేలా చూడాలి. దీంతో డీహైడ్రేషన్ ప్రమాదం ఉండదు. సీజనల్ పండ్లు.. నారింజ, కమలా వంటివి ఇవ్వాలి. వీటి ద్వారా సి విటమిన్ పుష్కలంగా అంది వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం కొంత సమయం ఎండలో కూర్చోమనండి. డి విటమిన్ అంది ఎముకలు, కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ❑

## చెలి చిట్కా



వాడేసిన బ్యాగులను బూట్లు, జిమ్ బ్యాగుల్లో వేసి పెడితే దుర్గంధాన్ని పీల్చుకుంటాయి. ❑

# వెరైటీ రుచులు

ఎన్నో తియ్యటి జ్ఞాపకాలను మిగిల్చిన ఈ ఏడాది..ఇవాళ్టితో గతం ఖాతాలోకి చేరిపోతుంది. మరెన్నో ఆశల తాయిలాలు చుట్టి కొత్త సంవత్సరాన్ని కానుకగా పంపుతుంది. ఇకనేం.. ఆత్మీయులతో ఆనందాలు పంచుకోవడమే తరువాయి. రొటీన్‌గా చేసే వంటలకు ఈ పసందైన రుచులు చేర్చారనుకోండి.. 'వారెవా' అనాల్సిందే అంతా.

## షాహీ టుకడా

**కావలసిన పదార్థాలు :** బ్రెడ్ స్లైసులు-6, పాలు-4 కప్పులు, పంచదార-అరకప్పు, నెయ్యి-3 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి-పావుచెంచా, కుంకుమ పువ్వు-కొద్దిగా, బాదం, పిస్తా, జీడిపప్పు- అన్నీ కలిపి ఒక కప్పు.

**తయారీ :** బాదం, పిస్తా, జీడిపప్పులను నేతి వేయించి, కచ్చాపచ్చా దంచాలి. పంచదార పాకం తయారుచేసుకుని పక్కనుంచాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలు పోసి మధ్యలో కలియ తిప్పుతూ మరిగించాలి. పాలు చిక్కబడిన తర్వాత, చెంచా పంచదార, యాలకుల పొడి, డ్రైఫ్రూట్స్ పలుకులు, కుంకుమ పువ్వు వేసి, ఇంకో రెండు నిమిషాలుంచి దించేయాలి. ఈ రబ్రీని కూడా పక్కనుంచాలి. బ్రెడ్ స్లైసుల అంచులను తీసేసి, ఒక్కో బ్రెడ్‌ను రెండు ముక్కలుగా కట్ చేయాలి. వీటిని పెనం మీద నేతితో గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చే వరకూ వేయించి, పంచదార పాకంలో



ముంచి తీయాలి. వడ్డించేటప్పుడు ఆ స్లైసుల మీద తగినంత రబ్రీ వేస్తే సరిపోతుంది. ఈ షాహీ టుకడాలు చిన్నా పెద్దా అందరికీ నచ్చేస్తాయి.

## వెజ్ జల్ ఫ్రెజీ

**కావలసిన పదార్థాలు :** బేబీ కార్న్-5, ఉల్లిపాయలు-2, క్యారెట్, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు-3 రంగుల క్యాప్సికంలు-అన్నీ ఒకటి చొప్పున, బీన్స్-8, బఠాణీలు-అర కప్పు, పచ్చిమిర్చి-3, వెన్న-2 టేబుల్ స్పూన్లు, ఉప్పు - తగినంత, జీలకర్ర, మెంతి ఆకు పొడి, కారం, ధనియాల పొడి-చెంచా చొప్పున, టొమాటోలు-4, గరం మసాలా, మిరియాల పొడి-అర చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, టొమాటో సాస్-2 చెంచాలు, లవంగాలు-4, వెల్లుల్లి రెబ్బలు-3, అల్లం-అంగుళం ముక్క, నూనె-2 టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు-చారెడు.



**తయారీ :.** కూరగాయలను కడిగి ముక్కలుగా కోయాలి. కడాయిలో కాస్త నెయ్యి వేసి బీన్స్, క్యారెట్, టొమాటో, బఠాణీలు, బేబీ కార్న్‌లను వేయించాలి. అవి కాస్త వేగాక మూడు రకాల క్యాప్సికంలు, ఉప్పు వేసి వేయించి, తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె వేసి జీలకర్ర, మెంతి ఆకు పొడి, లవంగాలు, అల్లం, పచ్చిమిర్చి తరుగు, ఉల్లిపాయ ముక్కలను గోధుమ రంగు వచ్చే వరకూ వేయించాలి. కారం, ఉప్పు పసుపు, ధనియాల పొడి వేసి కలియ తిప్పి సన్న సెగ మీద ఉంచాలి. కూరగాయలు ఉడికాయనుకున్నాక గరం మసాలా, మిరియాల పొడి, టొమాటో సాస్ వేసి కలియబెట్టి ఇంకో రెండు నిమిషాలుంచాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. అంతే వహ్వా అనిపించే వెజ్ జల్‌ఫ్రెజీ సిద్ధం.

## చీజ్ బాల్స్

**కావలసిన పదార్థాలు :** బంగాళదుంపలు-5, పచ్చిమిర్చి-4, కత్తిమీర తరుగు-కప్పు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, ఛాట్ మసాలా, పిజ్జా మిక్స్-చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, మిరి యాల పొడి- అర చెంచా, మైదాపిండి-2 టేబుల్ స్పూన్లు, బ్రెడ్ పడి-2 కప్పులు, చీజ్-200 గ్రాములు, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బంగాళదుంపలను ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తరుగు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, ఉప్పు, ఛాట్ మసాలా, పిజ్జా మిక్స్, మిరి యాల పొడి, మైదాపిండి, సగం బ్రెడ్ పొడి వేసి కలపాలి. కొంత చీజ్‌ను తురిమి అందులో వేసి, మిగిలిన చీజ్‌ను చిన్ని ముక్కలుగా కట్ చేయాలి. బంగాళదుంప మిశ్రమాన్ని చిన్న ఉండలుగా చేయాలి. ఒక్కోదాన్నీ అంచేయంత రొట్టె చేసి.. మధ్యలో చీజ్ ముక్క ఉంచి, అంచు లను కప్పేయాలి. గుండ్రంగా బాల్‌లా వస్తుంది. వీటిని మిగిలిన బ్రెడ్ పొడిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే ఘుమఘుమలాడే చీజ్ బాల్ రెడీ.



## ఫేమర్

**కావలసిన పదార్థాలు :** మైదాపిండి-2 కప్పులు, నెయ్యి - కప్పు, పంచదార-కప్పు, చల్లటి పాలు -ముప్పావు కప్పు, బాదం, పిస్తా, జీడిపప్పు పలుకులు - ఆరెడు, యాలకుల పొడి-పావు చెంచా, నిమ్మరసం- చెంచా, నూనె- వేయించేందుకు సరిపడా.


**తయారీ :** ముందుగా పంచదారలో పావు కప్పు నీళ్లు పోసి పాకం తయారుచేయాలి. అందులో యాలకుల పొడి వేసి పక్కనుంచాలి. ఒక పాత్రలో నెయ్యి వేసి, ఐసు ముక్కతో పదే పదే కలియబెట్టాలి. దాంతో తెల్లటి పిండిలా తయారవుతుంది. చిన్నగా అరిగిన ఐసును పడేయాలి. అందులో



మైదాపిండి, పాలు, కొన్ని నీళ్లు పోసి ఉండలు కట్టకుండా బాగా కలపాలి. దానికి నిమ్మరసం జతచేసి మళ్లీ మళ్లీ బీట్ చేయాలి. పిండి జారుగా ఉండాలి. వెడల్పయిన సాస్‌ప్యాన్‌లో నూనె కాగనిచ్చి, చారు గరిటెతో కాస్త పిండిని మధ్యలో వేయాలి. అది చుట్టూ అంచులకు వెళ్లిపోతుంది. అలా కొద్దికొద్దిగా పిండిని మళ్లీ మళ్లీ వేయాలి. ప్రతిసారీ పిండి అంచులకు వెళ్తే మధ్యలో ఖాళీ ఉన్న ఫేవర్ తయారవుతుంది. అది బంగారు రంగులోకి మారాక తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.బోలుబోలుగా ఉన్న ఫేవర్ల మీద పంచదార సిరప్‌ను పోసి, డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లాలి. అంతే ఆ అద్భుత రుచిని ఆస్వాదించడమే తరువాయి.❑


## ముగ్గులకు ఆహ్వానం

17చుక్కలు
7 వరుసలు
7 సరి చుక్కలు





కాసర సింధూరెడ్డి
జంగారెడ్డి గూడెం



17 చుక్కలు
1 వరకు
సరి చుక్కలు



ఎం. ధనలక్ష్మి
నెల్లూరు

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com




## పంత్ రీ ఎంట్రీ, కెప్టెన్ రోహిత్..
## టి20 ప్రపంచకప్ 2024 జట్టు ఇదేనా!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికగా జూన్1 నుంచి టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఐసిసి విడుదల చేసింది. మొత్తం అయిదు వేదికల్లో టోర్నీ జరగనుంది. 20 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో మొత్తం ఐదేసి జట్లతో 4 గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ ఎ లో ఉన్నాయి. ఇక ప్రపంచకప్ 2024 తొలి మ్యాచ్ జూన్ 1న అమెరికా, కెనడా మధ్య జరగనుంది. టీమిండియా జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనుంది. ఇక ప్రపంచకప్ కోసం సుమారు ఆరు నెలల సమయం ఉంది. కానీ ప్రపంచకప్‌లో ఆడబోయే జట్టుపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.

ఈ టోర్నీ ద్వారా అయినా పదేళ్లుగా ఐసిసి ట్రోఫీ కోసం కొనసాగుతున్న నిరీక్షణకు తెరదించాలని భారత ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే జట్టులో ఎవరెవర్ని ఎంపిక చేస్తారు అనే విషయాలపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. 2022లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడిన తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ యేడాది జరిగే టీ20 ప్రపంచకప్‌లో అతడు కెప్టెన్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీని సైతం ఈ టోర్నీకి ఎంపిక చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే అతడు వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రానున్నాడు. ఇక యేడాది క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్ పంత్ ఈ టోర్నీ ద్వారా టీమిండియాలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. 2022 డిసెంబర్‌లో రోడ్డుప్రమాదానికి గురైన రిషబ్‌పంత్ అప్పటి నుంచి మైదానంలో అడుగుపెట్టలేదు. ఈ యేడాది మార్చిలో జరగనున్న ఐపిఎల్ 2024 ద్వారా అతడు గ్రౌండ్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో అతడు రాణిస్తే టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం ఖాయమే. ఇదే జరిగితే ప్రస్తుతం రెండో ప్రత్యామ్నాయ వికెట్ కీపర్‌గా ఉన్న జితేశ్ శర్మకు చోటు దక్కడం కష్టమే. రిషబ్‌పంత్ ఉంటే రెండో ప్రాధాన్య వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ జట్టులోకి వస్తాడు. దీంతో సంజూ శాంసన్‌కు కూడా నిరాశే మిగిలే అవకాశం ఉంది. టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టు అంచనా: రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, శుభమన్‌గిల్, యశస్వి జైశ్వాల్, సూర్యకుమార్ యాదవ్, రిషబ్‌పంత్, ఇషాన్ కిషన్, రింకూసింగ్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్‌సింగ్.

## ఐపిఎల్ 2024: వేలం తర్వాత
# పవర్‌ఫుల్‌గా సన్‌రైజర్స్ హైదరాబాద్
### తుది జట్టు అంచనా ఇదే!




**ముంబయి:** ఐపిఎల్ 2024 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుగా వ్యవహరించింది. తమకు కావాల్సిన ఆటగాళ్లపై కోట్లు కుమ్మరించింది. దుబాయ్ వేదికగా గత నెలలో జరిగిన ఈ మినీ వేలంలో రూ.34 కోట్ల ప్రైజ్‌మనీతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ జట్టు బలహీనతలను అధిగమించే ప్రయత్నం చేసింది. హెడ్ కోచ్ డానియల్ వెటోరి, స్పిన్ కోచ్ ముత్తయ్య మురళీధరన్, టీమ్ ఓనర్ కావ్య మారన్‌తో కూడిన సన్‌రైజర్స్ ఆక్షన్ టీమ్ వేలంలో చాకచక్యంగా వ్యవహరించింది. అయితే మరోసారి విదేశీ ఆటగాళ్లపైనే ఆరెంజ్ ఆర్మీ కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేసింది. వరల్డ్‌కప్ విజేత ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను రూ.20.50 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. అతనికే సన్‌రైజర్స్ హైదరాబాద్ పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. అతి త్వరలోనే ఈ ప్రకటన రానుంది. వరల్డ్ కప్ ఫైనల్లో శతక్కొట్టిన ఆసీస్ బిగ్ మ్యాచ్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను రూ.6.80 కోట్లకు తీసుకున్న సన్‌రైజర్స్ మాజీ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్ వానిందు హసరంగాను కోటిన్నరకు కొనుగోలు చేసింది.

దేశవాళీ ప్లేయర్లలో జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, సుబ్రమణ్యన్‌లను తీసుకుంది. మరోసారి తెలుగు ప్లేయర్లకు మొండి చెయ్యి చూపించింది. జట్టు నిండా వరల్డ్ క్లాస్ ప్లేయర్లు ఉన్నా స్వదేశీ ఆటగాళ్లు రాణించడంపైనే సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. విదేశీ ఆటగాళ్లలో నలుగురికి మాత్రమే ఆడే అవకాశం ఉన్నా నేపథ్యంలో దేశవాళీ స్టార్లు చెలరేగితేనే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. గత మూడు సీజన్లలో సన్‌రైజర్స్ తీవ్రంగా నిరాశపరిచింది. ఈ క్రమంలోనే జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసిన ఆరెంజ్ ఆర్మీ కొత్తకోచ్, సరికొత్త టీమ్‌తో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్‌తో ఓపెనర్లుగా మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్ బరిలోకి దిగనున్నారు. డేవిడ్ వార్నర్, జానీ బెయిర్ స్టో తర్వాత ఆ స్థాయిలో సన్‌రైజర్స్ ఓపెనర్లు రాణించలేదు. మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మలు ఒకటి రెండు ఇన్నింగ్స్‌ల్లో పర్వాలేదనిపించినా నిలకడగా రాణించలేకపోయారు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ స్పెషలిస్ట్ టాపార్డర్ బ్యాటర్ అయిన ట్రావిస్ హెడ్‌ను తీసుకుంది.

మిడిలార్డర్‌లో రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్ బరిలోకి దిగనున్నారు. రాహుల్ త్రిపాఠి తన స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిస్తే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్‌సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఎక్స్‌ట్రా ఓవర్‌సీస్ పేసర్‌ను తీసుకోవాలనుకుంటే మార్క్‌రమ్, ట్రావిస్‌హెడ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. ఆరోస్థానంలో బిగ్ హిట్టర్ అయిన అబ్దుల్ సమద్‌లేదా ఉపేంద్రయాదవ్‌లో ఒకరు బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా అతనికి షెహబాజ్ అహ్మద్ నుంచి పోటీ ఉండనుంది. పేసర్లుగా ప్యాట్ కమిన్స్‌తో పాటు ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌బరిలోకి దిగనున్నారు. మార్కో జాన్సెన్‌ను తుది జట్టులోకి తీసుకుంటే నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు**

మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్, అబ్దుల్ సమద్, ఉపేంద్ర యాదవ్, ప్యాట్ కమిన్స్, వాషింగ్టన్ సుందర్, హెహ్‌బాజ్ అహ్మద్, ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌కుమార్.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు**

అబ్దుల్ సమద్, ఎయిడెన్ మార్క్‌రమ్, రాహుల్ త్రిపాఠి, గ్లేన్ ఫిలిప్స్, హెన్రీచ్ క్లాసెస్, మయాంక్ అగర్వాల్, అన్‌మోల్ ప్రీతీసింగ్ ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీస్‌కుమార్ రెడ్డి, షెహ్‌బాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ, మార్కో జాన్సెన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, ఫజలక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వానిందు హసరంగా, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, జాథవెద్ సుబ్రమణ్యన్ లు ఉన్నారు.

## చివరి టెస్టులో డేవిడ్ వార్నర్ భావోద్వేగం
### ఘనంగా వీడ్కోలు పలికిన ఫ్యాన్స్




**సిడ్నీ:** ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ టెస్టు కెరీర్ ఇవాళ్టితో ముగిసింది. సిడ్నీ వేదికగా పాకిస్తాన్‌తో మూడో టెస్టులో విజయంతో డేవిడ్ వార్నర్ తన అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన చివరి ఇన్నింగ్స్‌లో వార్నర్ హాఫ్ సెంచరీతో మెరిసాడు. 57 పరుగులు చేసిన అనంతరం నిష్క్రమించాడు. అయితే అప్పటికే ఆస్ట్రేలియా విజయం ఖరారైపోయింది. ఈ మ్యాచ్ విజయంతో ఆస్ట్రేలియా జట్టు పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేసింది. అంతకుముందు టెస్టు కెరీర్‌లో చివరిసారి బ్యాటింగ్‌కు వెళ్లిన సందర్భంగా ఫ్యాన్స్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ లభించింది. పాకిస్థాన్ ప్లేయర్లు సైతం గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో 130 పరుగుల లక్ష్యంతో ఆస్ట్రేలియా బరిలోకి దిగగా డేవిడ్ వార్నర్ 57 పరుగులు చేశాడు. విజయానికి మరో 11 పరుగుల దూరంలో ఉండగా సాజిద్ బౌలింగ్‌లో వార్నర్ ఎల్బీ డబ్ల్యుగా ఔట్ అయ్యాడు. టెస్టు జెర్సీ ధరించి చివరిసారిగా డగౌట్ వైపు వెళుతున్న ఈ లెఫ్ట్ హ్యాండర్‌కు స్టేడియంలోని ఫ్యాన్స్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెల్మెట్‌ను ముద్దాడుతూ డగౌట్ వైపు వెళ్లాడు వార్నర్. ఈ క్రమంలో ఓ యంగ్ ఫ్యాన్‌కు హెల్మెట్, గ్లౌజ్‌లు బహుమతిగా ఇచ్చాడు. మ్యాచ్ తర్వాత డేవిడ్ వార్నర్ భావోద్వేగానికి గురయ్యాడు. కుటుంబంతో కలిసి మైదానంలో గడిపాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. పాకిస్థాన్ ఆటగాళ్లు సంతకం చేసిన జెర్సీని పాక్ జట్టు కెప్టెన్ షాన్ మసూద్ డేవిడ్ వార్నర్‌కు బహుమతిగా ఇచ్చాడు. వార్నర్ వీడ్కోలు సందర్భంగా సిడ్నీ స్టేడియంలో ఓ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఫ్యాన్స్‌ను మైదానంలోకి అనుమతి ఇచ్చారు. పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియా 3,0తో సొంతం చేసుకుంది.

మూడో మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ 313 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా 299 రన్స్ చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన పాక్ 115 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఆస్ట్రేలియా ముందు 130 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్‌తో రాణించడంతో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. ఇక టెస్టులు, వన్డేలకు వీడ్కోలు పలికిన డేవిడ్ వార్నర్ ఇకపై టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఇతర లీగుల్లో ఆడతానని ఇదివరకే ప్రకటించాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.